
www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



16

ప్రకాశం

శనివారం 12, ఆగస్టు 2017



మంత్రి శిద్దా దంపతులకు శుభాకాంక్షలు చెప్పిన అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు హరికృష్ణ

వెల్లువెత్తిన అభిమానం

- అట్టహాసంగా మంత్రి శిద్దా షష్ఠ్యబ్ది మహోత్సవం
- ఐదు గంటల పాటు శుభాకాంక్షల పర్వం
- ఇటు ప్రముఖులు, అటు సాధారణ ప్రజలతో కిక్కిరిసిన ప్రాంగణం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతిల షష్ఠ్యబ్ది మహోత్సవం శుక్రవారం ఒంగోలులో అట్టహాసంగా జరిగింది. సహచర మంత్రులు, ఆయా రంగాలకు చెందిన ప్రముఖులు, భారీగా తరలివచ్చిన ప్రజానీకం, అభిమానగణం సమక్షంలో.. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన వేదపండితుల మంత్రోచ్ఛారణల మధ్య సాగిన ఈ కార్యక్రమం పండుగను తలపించింది. మంత్రి శిద్దా 61వ జన్మదినం సందర్భంగా రెండ్రోజుల నుంచి వేడుకలు జరుగుతున్న విషయం విదితమే. అందులో భాగంగా శుక్రవారం ఒంగోలులోని ఏ-1 కన్వెన్షన్ హాలులో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రముఖులు, ప్రజలు, టీడీపీ శ్రేణులు పోటీపడి మంత్రి దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. తద్వారా అటు దర్శి

మిగతా 15వ పేజీలో



ఒంగోలులో నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న మంత్రి నారాయణ



చీమకుర్తి హాస్టల్‌లో కూరలను పరిశీలిస్తున్న మంత్రి ఆనంద్‌బాబు

ఒక్క రోజు 10 మంది మంత్రులు

- ఒంగోలులో శిద్దా షష్ఠ్యబ్ది వేడుకలకు హాజరు
- అధికారులతో సమీక్షలు, ఆకస్మిక తనిఖీలు
- జగన్ తీరుపై మండిపాటు

8 లో

జిల్లాలో శుక్రవారం పది మంది మంత్రులు పర్యటించారు. ఒంగోలులో జరిగిన రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు షష్ఠ్యబ్ది వేడుకలకు హాజరు కావడంతోపాటు, వివిధ కార్యక్రమాలలో పాల్గొన్నారు. తమ శాఖలకు సంబంధించిన సమీక్షలు, తనిఖీలు నిర్వహించారు. ఒకే రోజు అదీ కొద్ది గంటల వ్యవధిలో అంత మంది మంత్రుల పర్యటనతో ఆయా శాఖల అధికారులు పరుగులు తీశారు.



తొమ్మిది ఎకరాల తనఖాతో

రూ. 4 కోట్ల రుణం

- బ్యాంకును కోరుతూ డెయిరీ పాలక మండలి తీర్మానం
- కొంత మేర బకాయిల సర్దుబాటుకు మార్గం
- మొత్తం అప్పులు తేల్చాలని డైరెక్టర్ల డిమాండ్
- బిల్లు కట్టలేదని సంస్థకు కరెంటు సరఫరా నిలిపివేత
- ఉన్నత స్థాయి పెద్దల జోక్యంతో పునరుద్ధరణ

15 లో

జిల్లాకు భారీ వర్ష సూచన

- కలెక్టరేట్‌లో కంట్రోలు రూం ఏర్పాటు
- ఫోన్ నెంబర్ 08592 281400

6 లో



అద్దంకిలోని దర్శి రోడ్డులో పక్కపక్కనే ఉన్న వైన్ షాపు, రెస్టారెంట్ (ఇన్‌సెట్‌లో) రెస్టారెంట్‌లో మద్యం సేవిస్తున్న మందుబాబులు

బార్లా రెస్టారెంట్లు

అద్దంకి ప్రాంతంలో మద్యం వ్యాపారులు పంథా మార్చారు. అదనపు ఆర్జన కోసం అడ్డదారులు తొక్కుతున్నారు. ఎక్సైజ్, పోలీసు అధికారులు 'బెల్ట్' తీయడంతో సరికొత్త ఎత్తుగడ వేశారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమ అమ్మకాలకు తెరతీశారు. మద్యం షాపుల పక్కనే రెస్టారెంట్‌లను ఏర్పాటు చేసుకుని అక్కడ సిట్టింగ్‌లకు అవకాశం కల్పిస్తున్నారు. మందు, ముక్క అందుబాటులో ఉండటంతో రెస్టారెంట్లు అనధికార బార్లుగా మారిపోయాయి. గ్లాసులు గలగలలాడుతున్నాయి. మరోవైపు లూజు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. దీన్ని అడ్డుకోవాల్సిన ఎక్సైజ్ అధికారులు మిన్నకుండటం విమర్శలకు తావిస్తోంది.

- అక్కడే మందు, విందు
- వైన్ షాపుల పక్కనే ఏర్పాటు
- అత్యధిక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి
- యథేచ్ఛగా లూజు విక్రయాలు
- పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

15 లో

విజ్ఞాన భాండాగారం గ్రంథాలయం



◆ నేడు జాతీయ దినోత్సవం
◆ వందో ఏడాదిలోకి వేటపాలెం శాఖ



ఒంగోలు శాఖా గ్రంథాలయం


గ్రంథాలయంలో పాఠకులు

ఒంగోలు కల్చరల్: గొప్ప పుస్తకాలలో గొప్ప వ్యక్తులు మనతో మాట్లాడతారు. వారి ఆత్మల ను మనలో ప్రవేశపెట్టి మనం కూడా గొప్పగా ఆలోచించేలా చేస్తారు. 'ఒక మంచి పుస్తకం దగ్గరుంటే మనకు మంచి మిత్రులు లేని లోటు తెలియదు' అంటారు జాతిపిత మహాత్మాగాంధీ. పుస్తకం ఎంత విలువైందో, ఎంత మంచి మిత్రుడో దీనిని బట్టి అర్థమవుతుంది. అటువంటి ఎన్నో మంచి పుస్తకాలను మనకోసం భద్రపరిచి అందించే దేవాలయమే గ్రంథాలయం.

ఈ దేశంలో ఎందరో మేధావులు గ్రంథాలయాలలో కూర్చుని చదివి వారి వారి రంగాలలో రాణించారు. అటువంటి గ్రంథాలయాల ఆవశ్యకతను తెలియజేసేదే జాతీయ గ్రంథాలయ దినోత్సవం. గ్రంథాలయ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర పోషించిన ఎస్.ఆర్. రంగనాథన్ జయంతి రోజైన ఆగస్టు 12 ని ప్రతి సంవత్సరం జాతీయ గ్రంథాలయ దినోత్సవంగా, లైబ్రేరియన్స్ డేగా జరుపుకుంటాం. వారి పోరాట ఫలితంగా దేశంలో వేల గ్రంథాలయాలు వెలిశాయి. ప్రకాశం జిల్లాలోనూ ఒంగోలులో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఉండగా ప్రతి మండల కేంద్రంలోనూ నడుస్తున్నాయి. వీటిలో అనేక వేల విలువైన పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచి వారికి విజ్ఞానాన్ని అందిస్తున్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో చరిత్ర, సాహిత్యం, ఇతిహాసం, పౌరాణికం ఇలా అనేక విభాగాలుగా పుస్తకాలు మనకు లభిస్తాయి. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కోసం జనరల్ నాలెడ్జి మొదలు భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, తెలుగు, ఇంగ్లీషు లాంటి అనేక సబ్జెక్టుల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో కొన్ని గ్రంథాలయ నిధుల నుంచి కొనుగోలు చేసినవి కాగా మరికొన్ని దాతలు ఉదారంగా ఇచ్చినవి.

సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో..

కేవలం పుస్తకములే కాకుండా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు, వివిధ రంగాల వారి కోసం కంప్యూటరు, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు ఉన్నాయి. అతి తక్కువ ఫీజుతో ఇక్కడ ఇంటర్నెట్ సౌకర్యాన్ని వివిధ వర్గాల వారు ప్రతిరోజు వినియోగించుకుంటుంటారు.

సమస్యలు ఎన్నో....

ఇక జిల్లా గ్రంథాలయంలో అనేక సమస్యలు తిష్ఠ వేసుకున్నాయి. గత కొన్ని సంవత్సరాలుగా కొత్త పుస్తకాలను కొనుగోలు చేసిన దాఖలాలు లేవు. దీనికి కారణం గ్రంథాలయ సంస్థకు అందాల్సిన నిధులు అందకపోవటమే. ఇక ఇక్కడకు వచ్చే విద్యార్థుల సౌకర్యం కోసం కొన్ని సంవత్సరాల క్రితం జిరాక్స్ మిషన్‌ను కొనుగోలు చేశారు. అయితే ప్రస్తుతం అది ఏ పరిస్థితిలో ఉన్నదే అంతుబట్టని విషయం. అంతేకాకుండా రోజూ వందలాది మంది వచ్చే గ్రంథాలయంలో సరైన టాయిలెట్లు సైతం లేకపోవటంతో ముఖ్యంగా మహిళలు, విద్యార్థినులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పాలకమండలి లేదు. అదే విధంగా రెండు నెలలుగా కార్యదర్శి లేక ఇన్‌చార్జి పాలనలో ఉంది. ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని పాఠకులు కోరుతున్నారు.

వందో సంవత్సరంలోకి వేటపాలెం గ్రంథా లయం

ఇక రాష్ట్రంలోని పురాతన గ్రంథాలయాలలో ఒకటిగా పేరుతెచ్చుకున్న వేటపాలెం సారస్వత నికేతన్ మరికొద్ది రోజుల్లో వందవ సంవత్సరంలోని అడుగుపెట్టబోతున్నది. 1918వ సంవత్సరం విజయదశమి రోజున కీ.శే వి.వి.శ్రేష్ఠిచే ప్రారంభించబడిన ఈ గ్రంథాలయం అనంతరం పంతులు గారిగా పిలువబడే అడుసుమల్లి శ్రీనివాసరావు హయాంలో దినదిన ప్రవర్ధమానమైంది. రాష్ట్రంలోని ఏ ఇతర గ్రంథాలయంలో దొరకని అనేక విలువైన పుస్తకాలు, అలనాటి దిన, వార, పక్ష, మాస పత్రికలు ఇలా దాదాపు 90 వేల పుస్తకాలు ఇప్పటికీ అక్కడ లభిస్తాయి. అంతేకాకుండా గాంధీ మహాత్ముడు వంటి ప్రముఖ వ్యక్తులెందరో ఈ సారస్వత నికేతన్‌ను దర్శించారు. ఇప్పటికీ గాంధీ మహాత్ముని చేతికర్ర వంటివి మనకు అక్కడ కనిపిస్తాయి. భారత తొలి రాష్ట్రపతి బాబూ రాజేంద్ర ప్రసాద్ సైతం 1935లో ఈ గ్రంథాలయాన్ని సందర్శించారు. ప్రముఖ రచయితలు దాశరథి కృష్ణమాచార్య, కాశీనాథుని నాగేశ్వరరావు, కట్టమంచి రామలింగారెడ్డి, పాతూరి నాగభూషణం వంటి వారెందరో ఈ సరస్వతీ నిలయాన్ని దర్శించారు.

మృతిచెందిన పొగాకు రైతుల కుటుంబాలకు సంక్షేమ నిధి

◆ పొగాకు బోర్డుకు ప్రతిపాదనలు
◆ రీజనల్ లెవల్ కమిటీలో నిర్ణయం

ఒంగోలు వ్యవసాయం: దక్షిణాది తేలక నేలల ఈ సంవత్సరం ప్రమాదవశాత్తు, సహజంగా మృతిచెందిన 18 మంది రైతు కుటుంబాలకు రైతు సంక్షేమ నిధి నుంచి రూ.10.50 లక్షలు ఇచ్చేందుకు రీజనల్ లెవల్ కమిటీ శుక్రవారం సమావేశమై బోర్డుకు ప్రతిపాదనలు పంపించింది. పొగాకు బోర్డు దక్షిణాది తేలక నేలల ప్రాంతీయ రీజనల్ మేనేజర్ రత్నసాగర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. రత్నసాగర్ మాట్లాడుతూ పొగాకు రైతుల్లో ముగ్గురు ప్రమాదవశాత్తు మృతిచెందారని, వారి ఒక్కొక్క కుటుంబానికి లక్ష రూపాయలు, సహజంగా మృతిచెందిన 15 రైతు కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.50 వేల వంతున సంక్షేమ నిధి నుంచి రైతులకు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు ప్రకాశం జిల్లా పొగాకు రైతులకు ఏడున్నర కోట్ల రూపాయలను రైతు సంక్షేమ నిధి కింద చెల్లించినట్లు వివరించారు.

14న ప్రొడక్షన్ కమిటీ సమావేశం

అనంతరం ఆక్షన్ సూపరింటెండెంట్స్, సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్లు, అకౌంట్ మేనేజర్లు తదితరులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విలేకరి ప్రొడక్షన్ పాలసీపై ఇంతవరకు ఎందుకు సమావేశం నిర్వహించలేదని అడిగిన ప్రశ్నకు రీజనల్ మేనేజర్ బదులిస్తూ ఈ నెల 14వ తేదీ ఉదయం 11 గంటలకు దక్షిణాది తేలిక నేలలకు సంబంధించి, అదేరోజు సాయంత్రం 3.00 గంటలకు దక్షిణాది నల్ల నేలలకు సంబంధించి ప్రొడక్షన్ కమిటీ సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు.

ఈ సమావేశానికి టుబాకో బోర్డు మేనేజర్ (ప్రొడక్షన్) ఆర్.సుబ్బారావు, చౌదరి, బోర్డు వైస్ చైర్మన్ బాలిన సీతయ్యలు హాజరుకానున్నట్లు తెలిపారు. రీజనల్ లెవల్ కమిటీ సమావేశంలో రైతు ప్రతినిధులు వీరనారాయణ, శ్రీనివాసకృష్ణ, వాసు, రామచంద్రయ్య, మధుసూదనరెడ్డి, జయచంద్రా రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రీజనల్ మేనేజర్ రత్నసాగర్

కొర్ర పంట రైతులు సాగు చేయాలి

డాట్ శాస్త్రవేత్త రమేష్

ఒంగోలు వ్యవసాయం: శనగ సాగు చేసే రైతులు ముందుగా మార్కెట్లో మంచి డిమాండ్ ఉండి తక్కువ కాలంలో దిగుబడులనిచ్చే కొర్ర పంటను సాగుచేసి లబ్ధిపొందాలని డాట్ శాస్త్రవేత్త జి.రమేష్ రైతులకు పిలుపునిచ్చారు. రైతుకు ఎకరాకు రూ.15 నుంచి 20 వేల వరకు అదనంగా ఆదాయం వస్తుందని తెలిపారు. జిల్లాలో రబీ సీజన్‌లో సుమారు 85 వేల హెక్టార్ల విస్తీర్ణంలో శనగ పంట సాగు చేస్తున్నారని, అయితే ఆ రైతులు ఖరీఫ్ సీజన్‌లో ఆ భూమిని ఎక్కువ మంది వృథాగా ఉంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 65 రోజుల్లోనే కొర్ర పంట దిగుబడి వస్తుందని, వెంటనే శనగ పంట సాగుకు సమయం ఉంటుందని తెలిపారు. కొర్ర పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ వస్తుందని, ఇది షుగర్ వ్యాధిగ్రస్తులకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. శనగ సాగు రైతులు విధిగా ముందుగా ప్రస్తుత వర్షాలకు కొర్ర పంటను పండించి లాభాలను పొందాల్సిందిగా సూచించారు. ఆగస్టు నెలాఖరులోగా విత్తుకోవచ్చునని తెలిపారు. నాగులుప్పలపాడు, మేదరమెట్లలో కొర్ర సాగును భూములను పరిశీలించానని, ఆ పంటలో పచ్చపురుగు సోకిందన్నారు. దీని నివారణకు ఎసిఫేట్ ఎకరానికి 380 గ్రాములు పిచికారి చేసి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

రేపు మంత్రి కామినేని రాక

ఒంగోలు కలెక్టరేట్ : వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆదివారం జిల్లాలో పర్యటించనున్నారు. ఆదివారం ఉదయం 6.45 గంటలకు గుంటూరులో బయలు దేరి ఉదయం 8.30 గంటలకు ఒంగోలు చేరుకుంటారు. 9 గంటలకు డాక్టర్ కె.వి.రమణారావు నివాసానికి వెళతారు. అనంతరం ఇటీవల మృతిచెందిన బీజేపీ సీనియర్ నాయకులు బత్తిన నరసింహారావు కుటుంబసభ్యులను పరామర్శిస్తారు. ఉదయం పది గంటలకు స్థానిక విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో జరిగే లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ గవర్నర్ నామినేని మోహన్‌రావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు ఒంగోలులో బయలుదేరి నెల్లూరు వెళతారు.

జిల్లాలో విద్యుత్ అధికారుల దాడులు

256 కేసుల నమోదు

ఒంగోలు వ్యవసాయం: జిల్లాలో శుక్రవారం వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి 3,472 సర్వీసులను తనిఖీలు చేసినట్లు ఆ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీరు సుబ్బరాజు ఒక ప్రకటనలో తెలిపారు. నేరుగా విద్యుత్ చౌర్యానికి పాల్పడిన 78 మందిపై కేసులు నమోదు చేసి రూ74,200లు అపరాధ రుసుం విధించినట్లు పేర్కొన్నారు. అదనపు లోడు కలిగిన 171 వినియోగదారులపై కేసులు నమోదు చేసి రూ.4,54,525లు డిపాజిట్ చెల్లించాల్సిందిగా నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. మొత్తం మీద 256 మందిపై కేసులు నమోదు చేసి రూ.5,42,725లు చెల్లించాల్సిందిగా నోటీసులు జారీ చేసినట్లు సుబ్బరాజు పేర్కొన్నారు.

ఆటోను ఢీకొన్న కారు - ఏడుగురికి గాయాలు

అద్దంకి: రోడ్డు దాటుతున్న ఆటోను కారు ఢీకొని ఆటోలో ప్రయాణిస్తున్న ఏడుగురికి గాయాయ్యాయి. తీవ్రంగా గాయపడ్డ ఐదుగురిని మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు తరలించారు. వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం అద్దంకి నుండి శింగరకొండ వెళ్లేందుకు పలువురు ఆ టో ఎక్కారు. ఆటో శింగరకొండ సమీపంలోని అభయాంజనేయస్వామి విగ్రహం వద్ద నామ్ రోడ్డు దాటే సమయంలో హైదరాబాద్ నుండి గుడ్లూరు మండలం రాళ్లపల్లి వెళ్తున్న కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న సంజీవ్ నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ బత్తుల నాగాంజనేయులు, శింగరకొండ పాలెంకు చెందిన గానుగల హనుమయ్య, శింగరకొండకు చెందిన ఆర్.వీరాంజనేయులు, అద్దంకికి చెందిన గార్లపాటి గంగా కుమారి, లక్ష్మీ శకుంతల, మద్దాల పద్మావతి, సాంఘి క సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల ఉపాధ్యాయురాల పండి సువర్ణలకు గాయాలు అయ్యాయి. రెండు వాహనాలు దెబ్బతినగా క్షతగా తులు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోయారు. స్థానికులు




108 వాహనంలో ఉన్న క్షతగాత్రులు

వెంటనే క్షతగాత్రులకు సపర్యలు చేశారు. 108 లో అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. క్షతగాత్రులు ఎక్కువమంది అద్దంకి పట్టణానికి చెందిన వారు కావడంతో బంధువులు, కుటుంబ సభ్యులు ప్రభుత్వ వైద్యశాల వద్దకు పెద్ద సంఖ్యలో వచ్చారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే తోటి ఉపాధ్యాయరాలు గాయపడ్డ విషయం తెలుసుకొని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వాసవితో పాటు మిగిలిన ఉపాధ్యాయులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి సువర్ణను పరామర్శించారు. క్షతగాత్రులను మెరుగైన చికిత్స నిమిత్తం పలు వాహనాలలో ఒంగోలులోని పలు వైద్యశాలలకు తరలించారు. ప్రమాదం జరిగిన తరువాత కారు నిలపకుండా నేరుగా అద్దంకి పోలీసు స్టేషన్‌కు తీసుకు వచ్చారు. కారు నడుపుతున్న దగ్గుమాటి వెంకటేశ్వర్లు సీటు బెల్టు ధరించి ఉండటంతో గాయాలు కాలేదు. సంఘటనా స్థలాన్ని ఎస్ఐ సుబ్బరాజు పరిశీలించారు.

క్షణికావేశమే లక్ష్మి హత్యకు కారణం

కంభం: తన భార్య నూనె వ రలక్ష్మిని గొడ్డలితో అతి దారుణంగా నరికి చంపి పోలీసులకు లొంగిపోయిన ఆటో డ్రైవర్ నూనె రమేష్ క్షణివావేణంలో ఈ హత్య చేసిన ట్లు తెలిసింది. గిద్దలూరు ప్రాంతానికి చెందిన నూనె



హత్యకు గురైన లక్ష్మి

లక్ష్మిని కంభం లో ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్న రమేష్‌కు ఇచ్చి వివాహం చేసిన ఈ 12ఏళ్లలో భార్య, భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని తెలిసింది. భర్త వేధింపులు భరించలేక భార్య లక్ష్మి ఇప్పటికే రమేష్‌పై రెండు పర్యాయాలు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారు కేసు నమోదు చేశారు. రమేష్ కూడా భార్య లక్ష్మిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. దాంతో విడిపోయి మృతురాలు లక్ష్మి పుట్టింట్లో ఉండేది. ఇరువర్గాల పెద్దల జోక్యంతో పోలీసులు ఇద్దరికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడంతో ఇటీవలే లక్ష్మి అత్తారింటికి వచ్చింది. గురువారం సాయంత్రం దంపతులు తీవ్రంగా వాదించుకున్నట్లు తెలిసింది. ఈ వాదన పెరిగి రమేష్ సమీపంలో ఉన్న గొడ్డలితో నరికాడు. వరలక్ష్మి మృతదేహన్ని కంభం ప్రభుత్వ వైద్యశాలకు తీసుకువచ్చారు. శుక్రవారం వైద్యశాలకు మృతురాలి తండ్రి మద్దులేటి ఇతర కుటుంబ సభ్యులు యస్ఐ రామానాయక్‌ను కలిశారు. పోస్టుమార్టం తర్వాత మృతదేహన్ని అత్తింటివారికే అప్పగించి కర్మకాండలు చేయించాలని కోరారు.

పోలీసు సంఘం అక్రమాలపై విచారణ

ఒంగోలు క్రైం : జిల్లా పోలీసు సంఘం పేరుతో అనేక అక్రమాలు జరిగాయని ఎస్పీ సత్యఏసుబాబుకు ఫిర్యాదులు అందాయి. ఈ మేరకు ఫిర్యాదులపై విచారణ చేయాలని మహిళ పోలీస్‌స్టేషన్ డిఎస్పీ లక్ష్మీనారాయణను ఎస్పీ ఆదేశించారు. దీంతో శుక్రవారం జిల్లా పోలీసు సంఘం కార్యాలయానికి లక్ష్మీనారాయణ వెళ్ళి విచారణ ప్రారంబించారు. పోలీసు సంఘం కార్యాలయం భవనం నిర్మాణంలో అనేక అవకతవకలు జరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసు సంఘం డైరీల ముద్రణలో అవినీతి చోటుచేకుందని పిర్యాదులు అందాయి. జిల్లాపోలీసు సంఘం అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్‌కార్యదర్శి రామనాధంలపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. అందుకు సంబంధించి సమగ్రమైన నివేదిక ఇవ్వాలని ఎస్పీ ఆదేశించారు.

బిర్యానీలో రోజ్ వాటర్ కలుపుతున్నట్లు ఆధారాలు

- రెస్టారెంట్ నిర్వాహకులపై 6ఏ కేసు
- శాంపిల్స్ తీసుకున్న అధికారులు

చీరాల : ఆహార భద్రత సహాయ నియంత్రణ అధికారి మాలకొండారెడ్డి, ఆహార భద్రతా అధికారి వీర్రాజు మరో ఇద్దరు బృందం శుక్రవారం చీరాలలలో పులు రెస్టారెంట్లు, స్వీట్ దుకాణాల పై అకస్మికంగా దాడు లు నిర్వహించారు. ముందుగా రైల్వే స్టేషన్ ఎదురు ఉన్న లహరి బార్ అండ్ రెస్టారెంట్ వంటగదిలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల అనం తరం ఆహార భద్రత జిల్లా సహాయ నియంత్రణ అధికారి మాలకొండారెడ్డి మాట్లాడుతూ ప్రధానంగా రెస్టారెంట్‌లో అపరిశుభ్రత ఉందన్నారు. బిర్యానీలో రోజ్ వాటర్ కలుపుతున్నట్లు గుర్తించామన్నారు. ఇది ఆరోగ్యానికి హానికరమన్నారు. కారంపొడిలో కూడా కల్తీ కలిపినట్లు అనుమానం వ్యక్తం చేశారు. ఆ రెండింటికి సంబంధించి శాంపిల్స్ సేకరించామన్నారు. ఖాళీ డబ్బాలు కూడా ఈగలకు ఆవాసంగా ఉన్నాయన్నారు. దీనికి



రెస్టారెంట్‌లో తనిఖీ చేస్తున్న అధికారులు

సంబంధించి ఆహార భద్రతా ప్రమాణాల చట్టం కింద 6ఎ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తరువాత కొన్ని స్వీట్ దుకాణాలను తనిఖీ చేశారు. లహరి రెస్టారెంట్ వద్ద అధికారుల బృందాన్ని లయన్ కాకరపర్తి వెంకటేశ్వర్లు, గుంటి ఆదినారాయణ తదితరులు కలసి తరచూ చీరాలలో తనిఖీలు నిర్వహించాలని అధికారుల బృందాన్ని కోరారు.

అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన క్లూస్‌టీం

చీరాలఅర్బన్ : చీరాల సురేష్‌మహల్‌లో జరిగిన భారీ అగ్నిప్రవమాదంకు సంబంధించి ఒంగోలు నుండి వచ్చిన క్లూస్‌టీం వారు ప్రమాదస్థలాన్ని శుక్రవారం పరిశీలించి ఆధారాలు సేకరించారు. అగ్నిప్రమా



ప్రమాదం జరిగిన తీరుపై సమీక్షిస్తున్న డీఎస్పీ

దం జరిగిన తీరుపై క్లూస్‌టీం సభ్యులతో డీఎస్పీ ప్రేమ్‌కాజల్ సమీక్షించారు. సురేష్‌మహల్ భవనం లోపల కాలిపోయిన ప్రాంతాలను, అగ్నికి ఆహుతైన వస్తువులను పరిశీలించి క్లూస్‌టీం వారు ఆధారాలు సేకరించారు. ప్రమాదస్థలాన్ని పరిశీలించిన వారిలో డీఎస్పీ ప్రేమ్‌కాజల్‌తో పాటు వన్ టౌన్ సీఐ సూర్యనారాయణ, క్లూస్‌టీం ఎస్ఐ బ్రహ్మయ్య, క్లూస్‌టీం సభ్యులు, పోలీసు సిబ్బంది ఉన్నారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

అద్దంకి: అద్దంకి పట్టణంలోని దామావారిపాలెం సమీపంలో చెరువు కట్ట వద్ద పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడులు చేశారు. ఈ దాడులలో నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.3,260 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సుబ్బరాజు తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని కాంపౌండర్‌కు గాయాలు

అద్దంకి: అద్దంకి పట్టణంలోని గుండ్లకమ్మ బ్రిడ్జి సమీపంలో మోటారు సైకిల్‌ను ట్రాక్టర్ ఢీకొట్టడంతో వ్యక్తికి తీవ్రగాయాలు అయ్యాయి. స్థానికుల కథనం మేరకు అద్దంకి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాల రోడ్డులో ఓ ప్రైవేటు హాస్పటల్‌లో కాంపౌండర్‌గా పనిచేస్తున్న ప్రసన్న శు క్రవారం ఉదయం ముండ్లమూరు మండలం వేంపాడు నుండి అద్దంకి వస్తుండగా గుండ్లకమ్మ బ్రిడ్జి సమీపంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఇసుక కోసం గుండ్లకమ్మ నది వైపు మలుపు తిరుగుతూ మోటారు సైకిల్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ప్రసన్నకు తీవ్ర గాయాలు కావడంతో 108 లో తాను పనిచేస్తున్న ప్రైవేటు వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నర్సరావుపేటలోని ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

ద్విచక్రవాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

చీరాలటౌన్ : రహదారిపై నిలబడి ఉన్న వ్యక్తిని ద్విచక్రవాహనం ఢీకొనడంతో అతనికి గాయాలైన సంఘటన చీరాల నల్లగాంధీబొమ్మసెంటర్‌లో శుక్రవారం సాయంత్రం జరిగింది. అందిన వివరాల మేరకు రామకృష్ణాపురానికి చెందిన వెంకటరావు అనే వ్యక్తి పనిమీద నల్లగాంధీబొమ్మర సెంటర్‌కి వచ్చి రహదారి పక్కన నిలబడి ఉన్నాడు. ఈ లోపు ఒకవ్యక్తి ద్విచక్రవాహనంతో ఢీకొనడంతో వెంకట్రావు కిందపడి గాయపడ్డాడు. చికిత్స నిమ్తితం అతన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు.

రెండు మోటార్ సైకిళ్ళు ఢీ - ఇద్దరికి తీవ్రగాయాలు

సంతమాగులూరు: మండలంలోని మిన్నెకల్లు రోడ్డులో రెండు మోటారు సైకిళ్ళు ఢీకొన్న సంఘటన జరిగింది.ఈ ప్రమాదంలో మిన్నెకల్లు గ్రామానికి చెందిన పూలవ్యాపారి ఇజ్రాయేలుకు, పరమే శ్వరరావుకు, పుట్టావారిపాలెం గ్రామానికి చెందిన మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ప్ర యివేటు వాహనంలో నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

మోటారు సైకిల్ అదుపుతప్పి ముగ్గురికి తీవ్రగాయాలు

సంతమాగులూరు: కర్నూలు - గుంటూరు ప్రధాన రహదారిపై మండలంలోని సంతమాగులూరు మండల కార్యాలయం ఎదరు మోటార్ సైకిల్ అదుపు తప్పి ముగ్గురుకు తీవ్ర గాయాలయిన సంఘటన జరిగింది. గుంటూరు జిల్లా రొంపిచర్ల మండలం అన్నారపాడు గ్రామానికి చెందిన దేశిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఆళ్ళ శివమ్మ, మారెళ్ళ సుజాత మోటారు సైకిల్‌పై వెళ్తుండగా సంతమాగులూరు మండల కార్యాలయం ఎదుట కోతిని తప్పించబోయి అదుపు తప్పిన ప్రమాదంలో ముగుంగరుకి తీవ్రంగా గాయాలయ్యాయి.గాయపడిన వారిని సంతమాగులూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రదమ చికిత్స చేసి అనంతరం మెరుగైన వైద్యం కోసం నర్సరావుపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.



తీవ్రంగా గాయపడిన మహిళలు

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి

సింగరాయకొండ రూరల్: మండలంలోని పాకల పంచాయతీ పరిధిలో చెల్లెమ్మగారిపాలెం వద్ద రైతు ఎల్లంగారి మస్తానయ్య శనివారం గేదెలను మేపడానికి పొలానికి తీసుకెళ్లాడు. వర్షం కురవడంతో పొలంలో ఉన్న ఓ విద్యుత్ స్తంభానికి ఎర్త్ రావడంతో షాక్‌కు గురై తన గేదె అక్కడికక్కడే మరణించిందని బాధిత రైతు వాపోయాడు.

నేడు కంభంలో 5గంటలు విద్యుత్ బంద్

కంభం: కంభం పట్టణంలో విద్యుత్ స్తంభాలు, వైర్లు మార్పిడి సందర్భగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ మాదా శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కంభం, కందులాపురం ప్రజలు ఈ అంతరాయానికి సహకరించవలసినదిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

నెమలిగుండంలో
భక్తులకు భద్రత కరువు
పట్టించుకోని దేవాదాయ శాఖాధికారులు

రాచర్ల: మండలంలోని పుల్లలచెరువు గ్రామ సమీపాన నల్లమల అటవీ ప్రాంతంలో వెలసిన నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయానికి ప్రతి శనివారం అనేక మంది భక్తులు వస్తూ మొక్కులు తీర్చుకుంటారు. భక్తులు ముందుగా గుండంలో స్నానం చేసి ఆ తరువాత స్వామికి ప్రత్యేక పూజలు చేస్తారు. ప్రధానంగా నెమలిగుండం అత్యంత లోతుగా ఉండడం, వర్షాకాలంలో నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో ఈ గుండంలోకి భారీ ఎత్తున నీరు ఎగిసి పడుతుంది. దీనితో అటు భక్తులు, ఇటు ప్రజలు ప్రకృతి ప్రేమికులు అన్ని రోజులలో ఈగుండానికి వెళుతూ అక్కడ ఈత కొట్టడానికి ఉత్సాహం చూపుతుంటారు.

ఈ నేపథ్యంలో అనేక మంది యువకులు గత నాలుగైదు సంవత్సరాల నుంచి మృత్యువాత పడుతుండగా వారి కుటుంబాలలో శోకం నిండుతున్నది. నల్లమల అటవీ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు నెమలిగుండానికి ఎప్పుడు నీరు వస్తుందో, రాదో తెలియని పరిస్థితి ఉంది. తాజాగా బుధవారం ఊహించని విధంగా గుండంలోకి భారీ స్థాయిలో నీరు రావడంతో ఒక పెళ్లి బృందం వాగుకు అవతలే నిలబడి పోయింది. అధికారుల అప్రమత్తంతో తాళ్ళ సహాయంతో ఒడ్డుకు చేర్చి ఊపిరి పీల్చుకున్నారు.

దేవాదాయ శాఖ నిర్లక్ష్యం

ఈ ఆలయానికి ప్రతి శనివారం లక్ష రూపాయల పైనే హుండీ ఆదాయం ద్వారా ప్రతినెలా 4లక్షల రూపాయలు వస్తుండగా ఏప్రిల్‌లో జరిగే బ్రహ్మోత్సవాలకు దాదాపు 10 నుంచి 12 లక్షల రూపాయల ఆదాయం వస్తున్నది. ఈ లెక్కన చూస్తే సంవత్సరానికి 60లక్షల రూపాయల ఆదాయం ఈ ఆలయానికి వస్తుంది. అంతేకాకుండా భక్తులు ముక్కుపుడకలు, బంగారం, వెండి రూపంలో వేస్తుంటారు. ఇంత ఆదాయం వస్తున్నా భక్తులకు రక్షణ లేకపోవడంపై దేవాదాయశాఖ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనపడుతున్నది. గుండంలో పడి భక్తులు మృతిచెందుతున్నా భారీ వర్షాలకు గుండ్లకమ్మ బ్రిడ్జి వద్ద నీరు ప్రవహిస్తున్నా కనీసం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, గుండం వద్ద ప్రత్యేకంగా నిఘా పెట్టకపోవడంతో మృతుల సంఖ్య పెరుగుతుందే గాని ఏమాత్రం తగ్గడం లేదు. వచ్చిన భక్తుల సైతం కూడా సత్రాలలో భోజనాలు, నీరు అందుతుందేగాని ఆలయం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు భక్తులకు అందడం లేదు.


ఇటీవల గుండ్లకమ్మ వాగు రావడంతో తాళ్ల సహాయంతో వస్తున్న పెళ్లి బృందం

వాటర్ ట్యాంకర్ ఏర్పాటు


వాటర్ ట్యాంకర్‌ను ప్రారంభిస్తున్న మాజీ సర్పంచ్ విజయభాస్కర్‌రెడ్డి

గిద్దలూరు: హుండాయ్ కార్ల కంపెనీ గిద్దలూరులో నెలకొన్న నీటి సమస్య పరిష్కారం కోసం వాటర్ ట్యాంకర్‌ను ఏర్పాటుచేసింది. నల్లబండ బజారులో హుండాయ్ కంపెనీ ఏర్పాటుచేసిన ఉచిత మంచినీటి సరఫరా ట్యాంకర్‌ను మాజీ సర్పంచ్ దప్పిలి విజయభాస్కర్‌రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని పది ప్రాంతాలకు రోజుమార్చి రోజు ఈ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న విలేజ్ రెవిన్యూ ఆర్గనైజేషన్ డైరెక్టర్ నరసింహారెడ్డి తెలిపారు.

ఐసీడీఎస్ అధికారిని నియమించాలి

గిద్దలూరు: ఐసీడీఎస్ అధికారి పోస్టు గత మూడు నెలలుగా ఖాళీగా ఉండడంతో బిల్లులు, వేతనాలు పొందలేక కార్యకర్తలు ఇబ్బందులకు గరవుతున్నారని సీఐటీయూ నాయకులు టి.ఆవులయ్య తెలిపారు. వెంటనే అధికారి నియమించి కార్యకర్తలు ఇబ్బందులను తొలగించాలని ఆయన కోరారు.

రక్తదానం

గిద్దలూరు: పట్టణంలోని మంగమ్మ అనే యువతి రక్తహీనతతో బాధపడుతుండగా ఎం.నవీన్‌కుమార్‌రెడ్డి అనే దాత ద్వారా శుక్రవారం రక్తదానం చేయించి ఆదుకున్నట్లు యువాకేర్ సేవాసంస్థ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్‌వుద్దీన్ తెలిపారు.

శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

కంభం: జమియాతే ఉలమా ఆధ్వర్యంలో ఒంగోలులో ఈనెల 13న జరిగే ముస్లింల శాంతియాత్రను జయప్రదం చేయాలని ముఫ్తీ సయ్యద్ యాసిన్ కోరారు. దేశవ్యాప్తంగా జరుపుతున్న ముస్లిం సోదరుల ర్యాలీకి మద్దతుగా ఒంగోలులో ఎస్పీ ఆఫీసు నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు శాంతియాత్ర చేస్తున్నట్లు తెలిపారు,

బాల్య వివాహాలతో అనారోగ్య సమస్యలు

కొమరోలు: బాలికలకు చిన్నతనంలో బాల్యవివాహాలు చేయడం వలన ఆనారోగ్య సమస్యలు తలెత్తుతాయని ఎంపీపీ కామూరి అమూల్య అన్నారు. కొమరోలులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 6 నుంచి 10వ తరగతి చదువుతున్న బాలికలకు శ్రీసాయినాథ్ సేవాసమితి ఆధ్వర్యంలో బాల్యవివాహాల పై జరిగిన అవగాహన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాలతో పుట్టబోయే బిడ్డకు, తల్లికి ప్రమాదకరమన్నారు. బాల్యవివాహాలు చేసుకోకుండా విద్యను అభ్యసించినట్లయితే జీవితంలో ఉన్నత స్థానం అధిరోహిస్తారని తెలిపారు. ఎంపీడీవో నరసయ్య మాట్లాడుతూ బాలికలు జీవితంలో లక్ష్యాన్ని ఎంచుకుని చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి తల్లిదండ్రులకు భరోసాను కల్పించాలన్నారు. బాలికలకు బాల్యవివాహం నిర్వహించినట్లయితే 1098 టోల్‌ఫ్రీ నెంబరుకు కాల్ చేయాలన్నారు. చిన్న వయస్సులోనే కుటుంబ బాధ్యతలు తలెత్తుకుంటే మానసికంగా, శారీరకంగా సమస్యలు వస్తాయన్నారు.

సమావేశంలో కొమరోలు ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిణి డాక్టర్ ఆశలత, మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు రంగారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ కామూరి అమూల్య

పండుగకు సిద్ధమవుతున్న గణపతి విగ్రహాలు
తుదిమెరుగులు దిద్దుతున్న కళాకారులు

కొమరోలు: వినాయక చవితి పండుగ సమీపిస్తుండడంతో గణపతి విగ్రహాల తయారీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈనెల 25న వినాయక చవితి పండుగ సమీపిస్తుండడంతో విగ్రహాలు తయారు చేసే కళాకారులు రాత్రింబవళ్ళు శ్రమిస్తూ చిన్న ప్రతిమల నుంచి భారీ ప్రతిమల వరకు తయారుచేస్తున్నారు. కొమరోలులోని చెక్‌పోస్టు ఆవరణలో రాజస్థాన్ నుండి వలస వచ్చిన కళాకారుల కుటుంబ సభ్యులు గత 8 సంవత్సరాలుగా వినాయక విగ్రహాలను తయారు చేస్తున్నారు.

విగ్రహాలు తయారు చేస్తున్న కళాకారులు సంవత్సరంలో 9 నెలలపాటు కష్టపడి వినాయక విగ్రహాలకు తమ హస్తకళలతో, ఎంతో నైపుణ్యంతో ఆకర్షణీయంగా రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ వినాయక చవితికి 90 భారీ విగ్రహాలను తయారు చేసినట్లు కళాకారులు తెలిపారు.

వినాయక చవితి ముగిసిన తర్వాత మూడు నెలలపాటు కళాకారులు తమ ప్రాంతాలకు వెళ్లి విశ్రాంతి తీసుకుంటారు. ఆతర్వాత మరలా ఇక్కడికి వచ్చి వినాయక చవితి కోసం విగ్రహాల తయారీలో నిమగ్నమవుతుంటారు. విగ్రహాల తయారీకి అవసరమైన ముడిసరుకు చెన్నై, హైదరాబాద్, రాజస్థాన్ నుంచి తెచ్చుకుంటున్నట్లు కళాకారులు తెలిపారు.


మండపాలకు తరలివెళ్ళడానికి సిద్ధమైన వినాయక విగ్రహాలు


వినాయకుని విగ్రహాలకు రంగులు అద్దుతున్న యువకుడు



పశుపోషకుల అవస్థలు
వేధిస్తున్న గ్రాసం కొరత

కంభం: పశుపోషకులను గ్రాసం కష్టాలు వెంటాడుతున్నాయి. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో సుమారు 5లక్షలకు పైగా పశువులు ఉన్నాయి. వరిపంట సాగు విస్తీర్ణం తక్కువగా ఉండడం, తెగుళ్ళవల్ల పంట మధ్యలో ఎండిపోవడంతో పశుగ్రాసం కొరతకు ప్రధానకారణం. పశుగ్రాసం కొరత తీవ్రంగా ఉండడంతో పశుపోషకులు గడ్డిని ఎక్కువ మొత్తంలో కోనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో చిన్న, సన్నకారు రైతులు పశుగ్రాసం కొనేందుకు ముందుకు రావడం లేదు. కర్నూలు జిల్లాలోని నంద్యాల, గుంటూరు, విజయవాడ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల పరిసర ప్రాంతాల నుంకొందరు వ్యాపారులు పశుగ్రాసాన్ని తీసుకువచ్చి కంభం, గిద్దలూరు, రాచర్ల కొమరోలులో విక్రయిస్తున్నారు.

కంభం మండలంలోని మారుమూల గ్రామాలైన నర్సిరెడ్డిపల్లి, యర్రబాలెం, లింగాపురం గ్రామాలకు పశుగ్రాసం సరఫరా చేయాలంటే ట్రాక్టర్‌కు రూ.10వేల నుంచి రూ. 15 వేల వరకు డిమాండ్ చేస్తున్నారని రైతులు తెలిపారు. నాలుగు గేదెలు ఉన్న రైతులకు ఒక నెలకు ట్రాక్టర్ గడ్డి సరిపోదని రైతులు అంటున్నారు. మూడు సంవత్సరాలుగా వర్షాలు లేకపోవడంతో పశువులకు గ్రాసం కొరత తీవ్రంగా ఉంది. పశుగ్రాసం కొరత తీర్చేందుకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో పశువుల మనుగడ ప్రశ్నార్థకగా మారే ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సినిమాలు
గిద్దలూరు

కృష్ణ	- నేనే రాజు నేనే మంత్రి
శ్రీనివాస	- ఫిదా
వెంకటేశ్వర	- లై
నటరాజ్	- జయ జానకి నాయక

ఆర్‌సీఎస్ చర్యలకు నిరసనగా ధర్నా



ధర్నాలో మాట్లాడుతున్న పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు

ఒంగోలు విద్య: డీసీఎంఎస్ సినిమా వ్యాపారం, ఇతర అవకతవకలపై విచారణ జరుగుతున్న విచారణాధికారి పురుషబాబు, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్‌సీఎస్) మురళి చర్యల ను నిరసిస్తూ ఏపీ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు శుక్రవారం పీడీసీసీ బ్యాంకు కేంద్ర కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. కొందరు ఉద్యోగులు నిరాహార దీక్ష కూడా చేశారు. ధర్నాకు బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. డీసీఎంఎస్‌కు వచ్చిన నష్టాలకు ఆసంస్థ చైర్మన్ బీరం వెంకటేశ్వరరెడ్డి వ్యక్తిగతంగా బాధ్యత వహించి నష్టపోయిన నిధులను సంస్థకు జమ చేశారు. విచారణ అదికారి పురుషబాబు విచారణను పక్కదారి పట్టించి నిధులు దుర్వినియోగానికి ఏమాత్రం సంబంధలేని బ్యాంకు ఉద్యోగులకు సమన్లు జారీ చేసి విచారణకు హాజరు కావాలని భయభ్రాంతులకు గురిచేయడం పైశాచిక చర్య అని అన్నారు. బ్యాంకు డీజీఎం ఎ.వేణుగోపాల్‌రావును రెండవసారి విచారణకు పిలిపించి ఆరోగ్యం బాగాలేదని చెబుతున్నా రాత్రి 10గంటలవరకు వి చారణ పేరుతో ఆయనను వేధింపులకు గురి చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విచారణాధికారి పురుషబాబు గుంటూరు జిల్లాలోని ఒక సొసైటీకి చెందిన 400 ఎకరాల భూమిని ఎస్సీ ఎస్టీలు సాగుచేసుకుంటుండగా వాటిని ఆన్యాక్రాంతం చేయడంతో ఆయనపై డిల్లీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ వద్ద కేసు నమోదై ఉందన్నారు. ఒక సొసైటీ విచారణాధికారిగా ఉండి సిబ్బందిని వేధింపులకు గురిచేయడంతో ఆ సంఘ సీఈవో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. ఒంగోలు డివిజన్‌కు చెందిన కొటికలపూడి సొసైటీలో రూ.30 లక్షల ఈపీ సొమ్ము వసూలు చేయకుండా ఆర్ధికంగా నష్టపరిచారని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన విచారణాధికారి పురుషబాబుపై విచారణనిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్‌బాబు డిమాండ్ చేశారు. ఆర్‌సీఎస్ ఎ.మురళి రైతు వ్యతిరేకవిధానాలతో పీడీసీసీ బ్యాంకుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.ఏసుపాదం, బ్యాంకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘ అధ్యక్షుడు ఎం.కోటేశ్వరరావు, ఏజీఎం కె.వీరనారాయణ తదితరులు మాట్లాడారు. సహకార సంఘ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకటరెడ్డి, చంద్రారెడ్డి, అంజయ్య, బ్యాంకు ఉద్యోగుల సంఘం కార్యదర్శి బి.శ్రీనివాసరావులు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బంది ప్రదర్శనగా జిల్లా కలెక్టర్‌కార్యాలయంకు కలెక్టర్ వినయ్‌చంద్‌కు విచారణాధికారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎస్ ఎ.మురళి పైశాచిక చర్యలు, శాడిస్టు విధానాలకు నిరసగా ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు.

నీటి కుంటలకు జలకళ

ఎర్రగొండపాలెం రూరల్: భూగర్భజలాలు పెరిగేందుకు ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు సత్ఫలితాలిస్తున్నాయి. ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో గత నాలుగు రోజులుగా పెద్దగా వర్షం కురవకపోయినప్పటికి కొన్ని గ్రామాలలో కురిసిన వర్షాలకు నీటి కుంటలు, చెక్ డ్యాంలు కళకళలాడుతున్నాయి. ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లోని కొన్ని గ్రామాలలో ఒక మోస్తరు వర్షం కురిసింది. శుక్రవారం పెద్దారవీడు మండలంలో కూడా వర్షం పడింది. త్రిపురాంతకం మండలంలో ఈ నెల 8న 8.8 మి.మీ., 9న 11.6మి.మీ., 10న 2.4మి.మీ., వర్షం కురిసింది. అయితే, రామసముద్రం, మిట్టపాలెం గ్రామాలలో ఒక మోస్తరు వర్షం కురవటంతో ఆ గ్రామాలలో ఉపాధి హామి నిధులతో తవ్విన నీటి కంటలలో నీరు చేరి కళకళలాడుతున్నాయి. చెక్ డ్యాంలలో కూడా నీరు నిలిచి ఉపాధి హామి పథకం యొక్క ఫలితాన్ని కనబరుస్తున్నాయి.



చెక్ డ్యాంపై ప్రవహిస్తున్న నీరు



మిట్టపాలెంలో కళకళలాడుతున్న నీటికుంట



రామసముద్రం చెక్ డ్యాంలో నిలిచిన నీరు



పచ్చని పైరు మధ్య నిండుకుంట

డెడ్ స్టోరేజీ నీరే దిక్కు

- ఊరిస్తున్న మేఘం
- తీరని ప్రజల దాహం

మార్కాపురం: మార్కాపురం పట్టణ ప్రజల దాహం తీరే మార్గం కనిపించటం లేదు. రోజురోజుకు దూపాడు వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకు లోని నీరు అడుగంటిపోతుండటంతో చివరకు డెడ్ స్టోరేజ్ నీటిపైనే ఆధారపడాల్సిన పరిస్థితి కనిపిస్తుంది. ఈలోగా వర్షాలు కురుస్తాయనే ఆశతో ఎదురు చూస్తున్నప్పటికి గత నాలుగు రోజులుగా మేఘాలు ఊరించటం తప్ప మార్కాపురంలో ఆశించినమేర వర్షాలు పడలేదు. ప్రస్తుతం ప్రజల దాహం తీరాలంటే వర్షమైనా కురవాలి లేదా సాగర్ నీటిని విడుదల చేయాలి. ఈ రెండింటిలో ఏది జరిగినా ప్రజలకు నీటి సమస్య తీరుతుంది.



నీరు సరఫరా చేస్తున్న ట్యాంకర్లు

8వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండగా, మార్కాపురంలో 8న 34.6 మిల్లీమీటర్లు, 9న 19.6 మిల్లీమీటర్లు, 10న 5.2 మిల్లీమీటర్లు నమోదయింది. ఈ వర్షం భూగర్భజలాల పెరుగుదలకు ఏ మాత్రం దోహదపడలేదు. కాగా ఎస్ఎస్ ట్యాంకులో మరో రెండు రోజుల పాటు మాత్రమే నీటి వినియోగానికి సరిపడ నీరు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తరువాత డెడ్ స్టోరేజికి నీటి మట్టం పడిపోతుంది. డె డ్ స్టోరేజ్ నీటిని మరో పది రో జుల పాటు వాడుకునే అవకాశా లు ఉన్నప్పటికీ శుభ్రమైన నీరు రావని భావిస్తున్నారు. ఇప్పుడు ట్యాంకు ద్వారా పట్టణానికి చేరుతున్న నీటిని ట్యాంకర్లతో ప్రజలకు సరఫరా చేస్తున్నారు. కొళాయి ల ద్వారా నీటి సరఫరాను పూర్తిగా నిలిపివేసి పట్టణంలో 600 ట్రిప్పు ల నీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నారు.



ట్యాంకరు కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

ఈ క్రమంలో ప్రజలు ట్యాంకర్ల కోసం ఎదురు చూస్తూ ఇళ్ళ ముందు డ్రమ్ములను ఏర్పాటు చేసుకుంటున్నారు. అంతస్తుల్లో ఉండేవారి పరిస్థితి ఇంకా ఇబ్బంది కరంగా కనిపిస్తున్నది. ఇళ్ళ ముందు ఉన్న డ్రమ్ముల్లో నీటిని పై అంతస్తులకు తీసుకెళ్ళటానికి నానా అవస్థలు పడుతున్నారు. నీటి సమస్య పరిష్కారానికి కొత్తగా బో ర్లు తవ్వేందుకు కూడా పాలకవర్గం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అవి ఫలించటం లేదు. ఇటీవల మార్కాపురం చెరువులో బోరు తవ్వేందుకు ప్రయత్నిం చి 600 అడుగుల్లో కూడా నీటి జాడ కనిపించకపోవటంతో నిలిపివేశారు. మొత్తానికి పట్టణంలో నీటి సమస్య జటిలం కాకుండా ఉండేందుకు వర్షం కురవాలి లేదా సాగర్ నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

రేపు ఒంగోలులో

లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రమాణస్వీకారం

పాల్గొననున్న స్పీకర్ కోడెల, మంత్రులు శిద్దా, కామినేని



మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ గవర్నర్ నామినేని మోహన్‌రావు

ఒంగోలు కలెక్టరేట్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 316హెచ్ గవర్నర్‌గా నామినేని మోహన్‌రావు ప్రమాణస్వీకారం ఆదివారం ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో జరుగుతుందని పలువురు వక్తలు తెలిపారు. ఈ ప్రమాణస్వీకారోత్సవ కార్యక్రమానికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్, మంత్రులు శిద్దా రాఘవరావు, కామినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. స్థానిక రంగా భవన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ప్రమాణస్వీకారం చేయనున్న నామినేని మోహన్‌రావు మాట్లాడుతూ డిస్ట్రిక్ 316 హెచ్ గవర్నర్‌గా ప్రకాశంతో పాటు గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనంతపురం జిల్లా లయన్ క్లబ్ ప్రతినిధుల సమక్షంలో ఈ ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుందని తెలిపారు. వందేళ్ళ క్రితం ఆవిర్భవించిన లయన్స్ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాల్లో పలు సేవా కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు. 14.25 లక్షల మంది సభ్యులు ఉన్న ఈ సంస్థ ద్వారా రాజకీయాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో లయన్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాణస్వీకారం రోజునే ఆరు జిల్లాలతో క్యాబినెట్ జరుగుతుందని, ఆ సమావేశంలో విధి విధానాలను రూపొదించుకొని సేవా కార్యక్రమాలను విస్తృత పర్చడం జరుగుతుందని తెలిపారు. రెండు వ్యాధులతో ప్రపంచవ్యాప్తంగా పిల్లలు చనిపోతుండటంతో ఆ వ్యాధిని నిరోధించేందుకు లయన్స్ క్లబ్ భాగస్వామ్యంతో ఎంఆర్ టీకాలను ప్రారంభించినట్టు చెప్పారు.

ఫాస్ట్ ఆర్గనైజర్, లయన్ నిడమానూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృత పర్చనున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సీనియర్ లయన్స్ క్లబ్ సభ్యుడు ఆళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మోహన్‌రావు పర్యవేక్షణలో 105 క్లబ్‌లు పనిచేయనున్నాయని తెలిపారు.

విలేఖరుల సమావేశంలో లయన్ పీఆర్వో మాంటిస్సోరి ప్రకాష్, ఉమెన్ సిటిజన్స్ వింగ్ అధ్యక్షురాలు రచన, జీఎస్టీ కోఆర్డినేటర్ విజయకుమార్ రెడ్డి, ఈదా సుధాకర్ రెడ్డి, ఆలపాటి విష్ణువర్ధన్‌రావు, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఒంగోలు చేరిన నమోవెంకటేశ రథయాత్ర

ఒంగోలు కల్చరల్: శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వర్యంలో జులై 21వ తేదీన హైదరాబాదులో ప్రారంభమైన ఓం నమో వేంకటేశాయ రథయాత్ర శుక్రవారం రాత్రి ఒంగోలు చేరింది. శ్రీ వేంకటేశ్వరుడు, గరుత్మతుండు తదితర ఉత్సవ విగ్రహాలను అతి సుందరంగా అలంకరించిన రథయాత్ర ఒంగోలు ప్రకాశం భవన్ వద్ద నుండి కేశవస్వామి పేట, గాంధీరోడ్, బాపూజీ కాంప్లెక్సు, ట్రంకురోడ్డుల మీదుగా సంతపేటలోని సాయిబాబా మందిరానికి చేరుకుంది.

రథయాత్ర సాగిన ప్రదేశాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి నీరాజనాలర్పించారు. ఓం నమోవేంకటేశాయ అనే నామాన్ని భక్తులద్వారా 7 కోట్లు వ్రాయించి ఈ నెల 14వ తేదీన తిరుపతిలో స్వామి వారి పాదాలకు సమర్పించటం జరుగుతుందని శ్రీ వేంకటేశ్వర మహామంత్ర పీఠం ఆర్గనైజర్ పుల్లగూడ సాయిరెడ్డి తెలిపారు.

రథయాత్ర శనివారం ఉదయం సంతపేట సాయిబాబా మందిరం వద్ద బయలుదేరి చీమకుర్తి చేరుకుంటుందని పుల్లగూడ సాయిరెడ్డి తెలిపారు.



పగులగొడ్డిన అడవిపాలెం ఆర్అండ్‌బీ రోడ్డు



ధ్వంసమైన మిన్నెకల్లు-తంగేడుమల్లి రోడ్డు

తారురోడ్లు ధ్వంసం

● అడ్డంగా పగులకొడుతున్న వైనం ● గుంతలమయంగా రోడ్లు
● ఇక్కట్లు పడుతున్న వాహనచోదకులు



పగులగొడ్డిన సంతమాగులూరు-బల్లికురవ రోడ్డు

సంతమాగులూరు: పదికాలాల పాటు మన్నికగా ఉండాల్సిన రోడ్లు నాణ్యతా లోపాల కారణంగా నాలుగైదు సంవత్సరాలకే దెబ్బ తినిపోతున్నాయి. దీంతో లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన తారురోడ్లు కొద్దికాలానికే దెబ్బతిని ప్రయాణానికి నరకప్రాయంగా తయారవుతున్నాయి.ఈ రోడ్లను కొందరు పొలాలకు నీరు పెట్టేందుకు పైపులు వేసుకొనేందుకు అడ్డంగా పగులగొడుతుండగా, మరికొన్ని రోడ్లు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మించకపోవటంతో ధ్వంసమవుతున్నాయి. మండలంలోని వెల్లలచెరువు నుంచి అడవిపాలెం రొడ్డు,సంతమాగులూరు నుంచి గురిజేపల్లి రోడ్డు,సంతమాగులూరు నుంచి బల్లికురవ రోడ్డు,కొమ్మాలపాడు నుంచి పరిటాలవారిపాలెం రోడ్డు ,కొమ్మాలపాడు నుంచి బల్లికురవ రోడ్డు, ఇలా మండలంలోని ఆర్అండ్‌బీ రహదారులు పలుచోట్ల అడ్డంగా పగుల గోట్టడంతో ప్రయాణానికి నరకప్రాయంగా మారాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మొక్కల సంరక్షణకు దాతల సహకారం అభినందనీయం



ట్రీగార్డులను ఏర్పాటు చేస్తున్న చైర్‌పర్సన్ దయామణి, దాతలు, అధికారులు

అద్దంకి: మొక్కల సంరక్షణకు దాతలు సహకరించడం అభినందనీయమని నగర పంచాయతీ చైర్‌పర్సన్ పరిమి దయామణి అన్నారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం అద్దంకిలోని 19వ వార్డులోని పాత దామావారిపాలెంలో కౌన్సిలర్ షేక్ మహబూబ్‌బాషా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మొక్కల సంరక్షణకు భాస్కర్ సప్లయర్స్ అధినేత గార్లపాటి శ్రీనివాసరావు ట్రీ గార్డ్సను సమకూర్చారు. సుమారు ఏడాదికి పైగా వయస్సు ఉన్న మొక్కలను నాటడంతో ఏపుగా పెరిగేందుకు దోహదపడనుంది. గత ఏడాది 19వ వార్డులో ఏర్పాటు చేసిన మొక్కలు సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిన కౌన్సిలర్ బాషా, పలువురు యువకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ నా టరాయణరావు, కౌన్సిలర్‌లు మహబూబ్ బాషా, వల్లెం నాగేశ్వరరావు, పంతంగి ఆంజనేయులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ బషీర్, టీపీఎస్.సాంబశివరావు, రహీమ్ సుబ్బారావు, ఖాజావలి, నజీర్, చిట్యాల శ్రీనివాసరావు, సోమేపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

మేదరమెట్ల: తమ్మవరంలో వెలుగు ఆధ్వర్యంలో 400 కు పైగా మొక్కలు నాటారు. శు క్రవారం తమ్మవరం నుంచి మేదరమెట్లకు వచ్చే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. వీటిలో నీడను, పండ్లను ఇచ్చే మొక్కలను నాటారు. సర్పంచ్ రామిరెడ్డి అంకమ్మ, వెలుగు సీసీ సురేష్, వె లుగు సిబ్బంది పాల్గొన్నారు.

18న దేవాంగపురిలో జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం



ప్రతిష్ఠతకు సిద్ధమవుతున్న ధ్వజస్తంభం





గోపురానికి, ఆలయానికి రంగులు వేస్తున్న దృశ్యం

చీరాలఅర్బన్ : జాండ్రపేట శివాలయంగా పిలువబడే మండల పరిధిలోని దేవాంగపురి శ్రీగంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో నూతన జీవధ్వజస్తంభ ప్రతిష్ఠ ఈ నెల 18వ తేదీ జరగనుంది. నాలుగు శతాబ్దాలకు పైగా విశిష్ట చరిత్ర కలిగిన శివాలయంలో నాలుగున్నర సంవత్సరాలక్రితం ఆకస్మికంగా ధ్వజస్తంభం కూలిపోయింది. అప్పటి నుంచి అనివార్య కారణాల వలన నూతన జీవధ్వజస్తంభం ప్రతిష్ఠ జరగలేక పోయింది. దీంతో తాత్కాలికంగా చిన్న ధ్వజస్తంభాన్ని ఏర్పాటు చేసి యధావిధిగా పూజలు కొనసాగిస్తున్నారు. ఎట్టకేలకు నాలుగున్నరేళ్ల తరువాత గ్రామసేనాధిపతులు, గ్రామప్రజలు సహకారంతో ధ్వజస్తంభ ప్రతిష్ఠకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఆలయానికి, గోపురానికి రంగులు వేసి తీర్చిదిద్దుతున్నారు. గోవాడ బాలకోటేశ్వరస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మజీ స్వర్ణవెంకటశ్రీనివాసశర్మ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు కారంచేటి సత్యమూర్తి, వేద పండితుల బృందం ఈ నెల 16 నుంచి ప్రతిష్ఠామహోత్సవ ప్రత్యేకపూజలు ప్రారంభించనున్నారు. 16, 17 తేదీలలో ప్రత్యేకపూజలు, హోమాలు నిర్వహించి ఈ నెల 18వ తేదీ శ్రావణ బహుళ ఏకాదశి శుక్రవారం ఉదయం 11.38గంటలకు నూతన జీవధ్వజ ప్రతిష్ఠ జరగనుంది. శ్రీ గంగా భ్రమరాంబ సహిత నాగలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో జరుగనున్న నూతన జీవధ్వజ ప్రతిష్ఠను కనులారా తిలకించేందుకు జాండ్రపేట, పరిసర ప్రాంతాల ప్రజలు ఎంతో భక్తి శ్రద్ధలతో ఎదురు చూస్తున్నారు.

ఘనంగా చిరంజీవి జన్మదిన వారోత్సవాలు



నోట్‌పుస్తకాలనుఅందజేస్తున్న అభిమానులు

అద్దంకిటౌన్ : ప్రముఖ సినీనటుడు చిరంజీవి ఈనెల 22వ తేదీన పుట్టినరోజును పురస్కరించుకుని అద్దంకిలో ఆయన అభిమానుల సంఘం నాయకులు సురభీ జకరయ్య ఆధ్వర్యంలో జన్మదిన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక శింగరకొండరోడ్డులోని బధిరుల ఆశ్రమ పాఠశాలలోని విద్యార్థులకు చిరంజీవి అభిమానుల సంఘం నాయకులు పలకలు, నోట్‌పుస్తకాలు, పెన్నులు, బలపాలు అందజేశారు. అనంతరం విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ పైడి యుగంధర్, ఎన్.ఏడుకొండలు, బి.ప్రసాదరావు, ఎ.వెంకట్రావు, జి.సతీష్, ఎన్.సుధాకర్, ఎస్.సుధీర్, యాకోబు, నిర్వాహకురాలు పూనూరి ఆరోగ్యం, సురేంద్ర, రమేష్ పాల్గొన్నారు.

ప్రాథమిక దశ నుంచే పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి



వేషధారణ పోటీలో అలరిస్తున్న చిన్నారులు

అద్దంకిటౌన్ : వివిధ సంస్కృతిక, ఇతర పోటీలలో విద్యార్థి దశ నుంచే పాల్గొంటూ ప్రతి ఒక్కరూ పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని ప్రిన్సిపాల్ ఎంఎల్.కృష్ణ తెలిపారు. శుక్రవారం అద్దంకి ఎస్‌బిఐకాలనీ రోడ్డులోని రవీంద్రభారతి స్కూల్‌లో విద్యార్థులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని విద్యార్థుల వేషధారణలను అందరినీ ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

13మంది ఉపాధ్యాయులకు గ్రామస్థుల సత్కారం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు

పంగులూరు: బూదవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి 13 మంది ఉపాధ్యాయులు 8 సంవత్సరాల పాటు పనిచేసి వేరే పాఠశాలకు బదిలీపై వెళ్లారు. సుదీర్ఘకాలం తమ గ్రామంలోని పాఠశాలలో ఉత్తమ విద్యా బోధన చేసిన ఉపాధ్యాయుల సేవలను గ్రామస్థులు కొనియాడారు. హెచ్ఎం ఐ.అనిత అధ్యక్షతన శుక్రవారం సాయంత్రం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొమ్మారెడ్డి అంజిరెడ్డి, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు ఈమని బలరామిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ చేజెర్ల హనుమంతరావు, వజ్రాల సుబ్బారెడ్డి, అలవల రాఘవరెడ్డిలు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వజ్రాల శ్రీనివాస రెడ్డి, దావే బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన కార్మికులనే పనులకు అనుమతి ఇవ్వాలి



శ్రీనివాస గ్రానైట్ క్వారీని తనిఖీ చేస్తున్న నీరజ్ కుమార్

బల్లికురవ: శిక్షణ పొందిన కార్మికులనే క్వారీ పనులకు అనుమతించాలని నెల్లూరు రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ మైన్స్ అండ్ సేఫ్టీ అధికారి నీరజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని శ్రీ శ్రీనివాస గ్రానైట్ క్వారీని డీడీఎంఎస్ భద్రతా వారోత్సవాల్లో భాగంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీలకు సంబంధించిన రికార్డులో ఎప్పటికప్పుడు సక్రమంగా ఉంచడంతో పాటు కార్మికులకు భద్రతా పరంగా చర్యలు చేపట్టాలన్నారు. ఒక్క ప్రమాదం కూడా జరగకుండా క్వారీ యజమానులు తగు జా గ్రత్తలు తీసుకోవాలని, ఏవైనా ప్రమాదాలు జరిగితే అందుకు బాధ్యత వారే వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. క్వారీల్లో నిబంధనలు తప్పని సరిగా పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో క్వారీ యజమాని డీవీ. నాగరాజ, మేనేజర్లు కాంతరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌సరఫరా నిలిపివేత

ఇంకొల్లు : విద్యుత్‌లైన్ల మరమ్మతుల నేపథ్యంలో ఇంకొల్లులో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

విక్రయానికి సిద్ధంగా గణేషుడి విగ్రహాలు

చీరాలఅర్బన్ : వినాకయచవితి ఉత్సవాలను పురస్కరించుకని భక్తిశ్రద్ధలతో తమ ప్రాంతాలలో పందిర్లు ఏర్పాటు చేసి విఘ్నేశ్వరుని ప్రతిమలను ఉంచి వేడుకలు నిర్వహించేందుకు ప్రజలు ముమ్మరంగా సన్నాహాలు చేస్తున్నారు. తమ శక్తి కొలదీ విగ్రహాల ప్రతిమలను కొనుగోలు చేసందుకు సిద్ధం కావడంతో విఘ్నేశ్వరుని విగ్రహాల విక్రయాలు జోరందుకున్నాయి. ప్రధానంగా జాండ్రపేట దర్గా సమీపంలో, రామకృష్ణాపురం సిపాయిపేట ఎదురు, ఈపూరుపాలెం థియేటర్ సమీపంలో విఘ్నేశ్వరుని విగ్రహాలను తయారుచేసి విక్రయిస్తున్నారు. ఈ ఏడాది జీఎస్టీ ప్రభావంతో ధరలు పెరగడంపై కొనుగాలుదారులు ఆందోళన వ్యక్తమవుతోంది.

ఆర్‌సీఎస్ చర్యలకు నిరసనగా ధర్నా


ధర్నాలో మాట్లాడుతున్న పీడీసీసీ బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బాబు

ఒంగోలు విద్య: డీసీఎంఎస్ సిని మా వ్యాపారం, ఇతర అవకతవకలపై విచారణ జరుగుతున్న విచారణాధికారి పురుషబాబు, రాష్ట్ర సహకార సంఘాల రిజిస్ట్రార్ (ఆర్‌సీఎస్) మురళి చర్యల ను నిరసిస్తూ ఏపీ కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆ ధ్వర్యంలో బ్యాంకు ఉద్యోగులు శుక్రవా రం పీడీసీసీ బ్యాంకు కేంద్ర కార్యాల యం ఆవరణలో ధర్నా నిర్వహించారు. కొం దరు ఉద్యోగులు నిరాహార దీక్ష కూడా చేశారు. ధర్నాకు బ్యాంకు చైర్మన్ ఈదర మోహన్‌బా బు హాజరై సంఘీభావం తెలిపి మాట్లాడారు. డీసీఎంఎస్‌కు వచ్చిన నష్టాలకు ఆసంస్థ చైర్మ న్ బీరం వెంకటేశ్వర్‌రెడ్డి వ్యక్తిగతంగా బాధ్య త వహించి నష్టపోయిన నిధులను సంస్థకు జమ చేశారు. విచారణ అధికారి పురుషబాబు విచారణను పక్కదారి పట్టించి నిధులు దుర్వి నియోగానికి ఏమాత్రం సంబంధంలేని బ్యాంకు ఉద్యోగులకు సమన్లు జారీ చేసి విచారణకు హాజరు కావాలని భయభ్రాంతులకు గురిచే యడం పైశాచిక చర్య అని అన్నారు. బ్యాంకు డీజీఎం ఎ.వేణుగోపాల్‌రావును రెండవసారి విచారణకు పిలిపించి ఆరోగ్యం బాగాలేదని చెబుతున్నా రాత్రి 10గంటలవరకు వి చారణ పేరుతో ఆయనను వేధింపులకు గురి చేయ డాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. విచార ణాధికారి పురుషబాబు గుంటూరు జిల్లాలోని ఒక సొసైటీకి చెందిన 400 ఎకరాల భూమిని ఎస్సీ ఎస్టీలు సాగుచేసుకుంటుండగా వాటిని ఆన్యాక్రాంతం చేయడంతో ఆయనపై ఢిల్లీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ వద్ద కేసు నమోదై ఉంద న్నారు. ఒక సొసైటీ విచారణాధికారిగా ఉండి సిబ్బందిని వేధింపులకు గురిచేయడంతో ఆ సంఘ సీఈవో ఆత్మహత్యకు పాల్పడ్డాడని తె లిపారు. ఒంగోలు డివిజన్‌కు చెందిన కొటికల పూడి సొసైటీలో రూ.30 లక్షల ఈపీ సొమ్ము వసూలు చేయకుండా ఆర్థికంగా నష్టపరిచా రని పేర్కొన్నారు. అక్రమాలకు పాల్పడిన వి చారణాధికారి పురుషబాబుపై విచారణనిర్వ హించి కఠిన చర్యలు తీసుకోవాలని మోహన్ బాబు డిమాండ్ చేశారు. ఆర్‌సీఎస్ ఎ.మురళి రైతు వ్యతిరేకవిధానాలతో పీడీసీసీ బ్యాంకుపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వి మర్శించారు. ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.ఏసుపాదం, బ్యాంకు ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సం ఘ అధ్యక్షుడు ఎం.కోటేశ్వరరావు, ఏజీఎం కె.వీ రనారాయణ తదితరులు మాట్లాడారు. సహ కార సంఘ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షు డు వెంకటరెడ్డి, చంద్రారెడ్డి, అంజయ్య, బ్యాం కు ఉద్యోగుల సంఘం కార్యదర్శి బి.శ్రీనివాస రావులు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బంది ప్రద ర్శనగా జిల్లా కలెక్టర్‌కార్యాలయంకు కలెక్టర్ వి నయ్‌చంద్‌కు విచారణాధికారిపై చర్యలు తీసుకోవాలని వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్‌సీఎస్ ఎ.మురళి పైశాచిక చర్యలు, శాడిస్టు విధానాలకు నిరసగా ఆ యన దిష్టిబొమ్మను దహనం చేశారు.

నీటి కుంటలకు జలకళ

ఎర్రగొండపాలెం రూరల్: భూగర్భజలాలు పెరిగేందుకు ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులు సత్ఫలితాలిస్తున్నాయి. ఎర్రగొండపాలెం నియోజకవర్గం పరిధిలో గత నాలుగు రోజులుగా పెద్దగా వర్షం కురవకపోయినప్ప టికి కొన్ని గ్రామాలలో కురిసిన వర్షాలకు నీటి కుంటలు, చెక్ డ్యాంలు కళకళలాడుతున్నాయి. ఎర్రగొండపాలెం, త్రిపురాంతకం మండలాల్లోని కొన్ని గ్రామాలలో ఒక మోస్తరు వర్షం కురిసింది. శుక్రవారం పెద్దారవీడు మండలంలో కూడా వర్షం పడింది. త్రిపు రాంతకం మండలంలో ఈ నెల 8న 8.8 మి.మీ., 9న 11.6మి.మీ., 10న 2.4మి.మీ., వర్షం కురిసింది. అయితే, రామసముద్రం, మిట్ట పాలెం గ్రామాలలో ఒక మోస్తరు వర్షం కురవటంతో ఆ గ్రామా లలో ఉపాధి హామి నిధులతో తవ్విన నీటి కుంటలలో నీరు చేరి కళ కళలాడుతున్నాయి. చెక్ డ్యాంలలో కూడా నీరు నిలిచి ఉపాధి హామి పథకం యొక్క ఫలితాన్ని కనబరుస్తున్నాయి.


చెక్ డ్యాంపై ప్రవహిస్తున్న నీరు


మిట్టపాలెంలో కళకళలాడుతున్న నీటికుంట


రామసముద్రం చెక్ డ్యాంలో నిలిచిన నీరు


పచ్చని పైరు మధ్య నిండుకుంట

డెడ్ స్టోరేజీ నీరే దిక్కు

- ఊరిస్తున్న మేఘం
- తీరని ప్రజల దాహం

మార్కాపురం: మార్కాపురం పట్టణ ప్ర జల దాహం తీరే మార్గం కనిపించటం లేదు. రోజురోజుకు దూపాడు వద్ద ఉన్న ఎస్ఎస్ ట్యాంకు లోని నీరు అడుగంటిపోతుండటంతో చివరకు డెడ్ స్టోరేజ్ నీటిపైనే ఆధారపడా ల్సిన పరిస్థితి కనిపిస్తుంది. ఈలోగా వర్షాలు కురుస్తాయనే ఆశతో ఎదురు చూస్తున్నప్పటి కి గత నాలుగు రోజులుగా మేఘాలు ఊరిం చటం తప్ప మార్కాపురంలో ఆశించినమేర వర్షాలు పడలేదు. ప్రస్తుతం ప్రజల దాహం తీరాలంటే వర్షమైనా కురవాలి లేదా సాగర్


ట్యాంకరు కోసం ఎదురు చూస్తున్న ప్రజలు

నీటిని విడుదల చేయాలి. ఈ రెండింటిలో ఏది జరిగినా ప్రజ లకు నీటి సమస్య తీరుతుంది. 8వ తేదీ నుంచి జిల్లా వ్యాప్తం గా వర్షాలు కురుస్తుండగా, మా ర్కాపురంలో 8న 34.6 మిల్లీమీ టర్లు, 9న 19.6 మిల్లీమీటర్లు, 10 న 5.2 మిల్లీమీటర్లు నమోదయిం ది. ఈ వర్షం భూగర్భజలాల పె రుగుదలకు ఏ మాత్రం దోహదపడలేదు. కాగా ఎస్ఎస్ ట్యాంకులో మరో రెండు రోజుల పాటు మాత్రమే నీటి వినియోగానికి సరిపడ నీరు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఆ తరువాత డెడ్ స్టోరేజి నీటి మట్టం పడిపో తుంది. డెడ్ స్టోరేజ్ నీటిని మరో పది రో జుల పాటు వాడుకునే అవకాశా లు ఉన్నప్పటికీ శుభ్ర మైన నీరు రావని భావిస్తున్నారు. ఇప్పుడు ట్యాంకు ద్వారా పట్టణా నికి చేరుతున్న నీటిని ట్యాంకర్లతో ప్రజలకు సరఫరా చేస్తున్నారు. కొళాయి ల ద్వారా నీటి సరఫ రాను పూర్తిగా నిలిపివేసి పట్ట ణంలో 600 ట్రిప్పు ల నీటిని ప్రజ లకు సరఫరా చేస్తున్నారు.


నీరు సరఫరా చేస్తున్న ట్యాంకర్లు

ఈ క్రమంలో ప్రజలు ట్యాంకర్ల కోసం ఎదురు చూస్తూ ఇళ్ళ ముందు డ్రమ్ములను ఏర్పాటు చేసుకుంటున్నారు. అంతస్తుల్లో ఉండేవారి పరిస్థితి ఇంకా ఇబ్బంది కరంగా కనిపిస్తున్నది. ఇళ్ళ ముందు ఉన్న డ్రమ్ముల్లో నీటిని పై అంతస్తులకు తీసుకెళ్లటానికి నానా అవస్థలు పడుతున్నారు. నీటి సమస్య పరి ష్కారానికి కొత్తగా బో ర్లు తవ్వేందుకు కూడా పాలకవర్గం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ అ వి ఫలించటం లేదు. ఇటీవల మార్కాపురం చెరువులో బోరు తవ్వేందుకు ప్రయత్నించి 600 అడుగుల్లో కూడా నీటి జాడ కనిపించక పోవటంతో నిలిపివేశారు. మొత్తానికి పట్ట ణంలో నీటి సమస్య జటిలం కాకుండా ఉండేందుకు వర్షం కురవాలి లేదా సాగర్ నీరు విడుదల చేయాల్సిన అవసరం ఉంది.

ఒంగోలు చేరిన నమోవెంకటేశ రథయాత్ర

ఒంగోలు కల్చరల్: శ్రీ వెంకటేశ్వర మహామంత్ర పీఠం ఆధ్వ ర్యంలో జులై 21వ తేదీన హైదరాబాదులో ప్రారంభమైన ఓం నమో వేంకటేశాయ రథయాత్ర శుక్రవారం రాత్రి ఒంగోలు చేరింది. శ్రీ వేంకటేశ్వరుడు, గరుత్మంతుడు తదితర ఉత్సవ విగ్రహాలను అతి సుం దరంగా అలంకరించిన రథయాత్ర ఒంగోలు ప్రకాశం భవన్ వద్ద నుం డి కేశవస్వామి పేట, గాంధీరోడ్, బాపూజీ కాంప్లెక్స్, ట్రంకురోడ్డుల మీదుగా సంతపేటలోని సాయిబాబా మందిరానికి చేరుకుంది. రథయాత్ర సాగిన ప్రదేశాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి నీరాజనాలర్పించారు. ఓం నమోవేంకటేశాయ అనే నా మాన్ని భక్తులద్వారా 7 కోట్లు వ్రాయించి ఈ నెల 14వ తేదీన తిరుప తిలో స్వామి వారి పాదాలకు సమర్పించటం జరుగుతుందని శ్రీ వేంక టేశ్వర మహామంత్ర పీఠం ఆర్గనైజర్ పుల్లగూడ సాయిరెడ్డి తెలిపారు. రథయాత్ర శనివారం ఉదయం సంతపేట సాయిబాబా మందిరం వద్ద బయలుదేరి చీమకుర్తి చేరుకుంటుందని పుల్లగూడ సాయిరెడ్డి తెలిపారు.

రేపు ఒంగోలులో

లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రమాణస్వీకారం

పాల్గొననున్న స్పీకర్ కోడెల, మంత్రులు శిద్దా, కామినేని


మాట్లాడుతున్న లయన్స్ క్లబ్ గవర్నర్ నామినేని మోహన్‌రావు

ఒంగోలు కలెక్టరేట్: లయ న్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ 316హెచ్ గవర్నర్‌గా నామినేని మోహన్‌రావు ప్రమాణస్వీకా రం ఆదివారం ఒంగోలులోని విష్ణుప్రియ కన్వెన్షన్ హాలులో జరుగుతుందని పలువురు వక్త లు తెలిపారు. ఈ ప్రమాణస్వీ కారోత్సవ కార్యక్రమానికి స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద్, మం త్రులు శిద్దా రాఘవరావు, కా మినేని శ్రీనివాస్, ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీని వాసులురెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జ నార్దన్‌తో పాటు పలువురు ప్రముఖులు పా ల్గొంటారని తెలిపారు. స్థానిక రంగా భవన్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేఖరుల స మావేశంలో ప్రమాణస్వీకారం చేయనున్న నామినేని మోహన్‌రావు మాట్లాడుతూ డిస్ట్రిక్ 316 హెచ్ గవర్నర్‌గా ప్రకాశంతో పాటు గుంటూరు, నెల్లూరు, కడప, కర్నూలు, అనం తపురం జిల్లా లయన్ క్లబ్ ప్రతినిధుల సమ క్షంలో ఈ ప్రమాణస్వీకారోత్సవం జరుగుతుం దని తెలిపారు. వందేళ్ళ క్రితం ఆవిర్భవించిన లయన్స్ క్లబ్ ప్రపంచ వ్యాప్తంగా 210 దేశా ల్లో పలు సేవా కార్యక్రమాలను అమలు చే స్తున్నట్లు చెప్పారు. 14.25 లక్షల మంది స భ్యులు ఉన్న ఈ సంస్థ ద్వారా రాజకీయాల కు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో లయ న్స్ క్లబ్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించుకొని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ప్రమాణస్వీ కారం రోజునే ఆరు జిల్లాలతో క్యాబినెట్ జరు గుతుందని, ఆ సమావేశంలో విధి విధానాల ను రూపొందించుకొని సేవా కార్యక్రమాలను విస్తృత పర్చడం జరుగుతుందని తెలిపారు. రెండు వ్యాధులతో ప్రపంచవ్యాప్తంగా పిల్ల లు చనిపోతుండటంతో ఆ వ్యాధిని నిరోధిం చేందుకు లయన్స్ క్లబ్ భాగస్వామ్యంతో ఎం ఆర్ టీకాలను ప్రారంభించినట్లు చెప్పారు. పాస్ట్ ఆర్గనైజర్, లయన్ నిడమానూరి నా గేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో క్లబ్ ద్వారా సేవా కార్యక్రమాలను విస్తృత ప ర్చనున్నట్లు చెప్పారు. మధ్యాహ్న భోజన ప థకం అమలుకు ప్రత్యేక చర్యలు తీసుకో వడం జరిగిందన్నారు. సీనియర్ లయన్స్ క్ల బ్ సభ్యుడు ఆళ్ళ వెంకటేశ్వరరావు మాట్లాడు తూ మోహన్‌రావు పర్యవేక్షణలో 105 క్లబ్‌లు పనిచేయనున్నాయని తెలిపారు. విలేఖరుల సమావేశంలో లయన్ పీఆర్వో మాంటిస్సోరి ప్రకాష్, ఉమెన్ సిటిజన్స్ విం గ్ అధ్యక్షురాలు రచన, జీఎస్టీ కోఆర్డినేటర్ వి జయకుమార్ రెడ్డి, ఈదా సుధాకర్ రెడ్డి, ఆల పాటి విష్ణువర్ధన్‌రావు, హరిప్రసాద్ తదిత రులు పాల్గొన్నారు.

క్విస్ అకడమిక్ డైరెక్టర్ లక్ష్మీతులసికి డాక్టరేట్



లక్ష్మీతులసిని అభినందిస్తున్న క్విస్ విద్యా సంస్థల అధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు

ఒంగోలు విద్య: క్విస్ సాంకేతిక విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్, క్విస్‌సెట్ అకడమిక్ డీన్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న రావులపల్లి లక్ష్మీతులసికి కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగంలో హైదరాబాద్ జేఎన్‌టీయూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. పరిశోధనపై ఉన్న మక్కువతో హైదరాబాద్ జేఎన్‌టీయూ అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ మేడా శ్రీనివాసరావు మార్గదర్శకత్వంలో కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగంలో 'న్యూడైరెక్షన్ ఇన్ డొమైన్ ఆంటాలజీ బేస్డ్ ఇంటిలిజెన్స్ సెమాంటిక్ సర్చ్' అనే అంశంపై పరిశోధన చేసి సమర్పించిన పరిశోధనా గ్రంథాన్ని యూనివర్శిటీకి సమర్పించారు. ఈ పరిశోధనకు గాను యూనివర్శిటీ ఆమెకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.

లక్ష్మీతలసి డాక్టరేట్ ప్రధానం చేసిన సందర్భంగా శుక్రవారం కళాశాలలో అభినందన సభ నిర్వహించారు. క్విస్ విద్యాసంస్థల అధ్యక్షుడు నిడమానూరి నాగేశ్వరరావు, కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండ్ నిడమానూరి సూర్య కళ్యాణ చక్రవర్తిలు డాక్టర్‌రేట్ సాధించిన లక్ష్మీతులసిని అభినందించారు.

వర్షాకాలంలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలి

సంతమాగులూరు: వాతావరణం ప్రతికూలంగా ఉన్నప్పుడు, వర్షాకాలంలో కార్మికులు అప్రమత్తంగా ఉండాలని మైనింగ్ సేఫ్టీ, నెల్లూరు రీజియన్ డిప్యూటీ డైరెక్టరు నీరజ్‌కుమార్ అన్నారు. భద్రతా వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గురిజేపల్లి క్వారీలను ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్మికులచేత భద్రతా ప్రమాణాలు తప్పకుండా పాటిస్తామని ప్రమాణం చేయించారు. కార్మికులకు యాజమాన్యం కల్పిస్తున్న భద్రతా పరికరాలను పరిశీలించారు.

ఈ సందర్భంగా నీరజ్‌కుమార్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రమాదాలు ఎక్కువగా జరుగుతుంటాయని అన్నారు. దీంతో వర్షాకాలంలో భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏదైనా ఒక సంస్థ పురోగతి సాధించాలంటే అందులో పనిచేసే కార్మికులపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. కార్మికులు పనిచేసే సమయంలో వారి భద్రతతో పాటు తోటి కార్మికుల భద్రతను కూడా గమనించి పనిచేయాలని సూచించారు. క్వారీలలో పని చేసే ప్రతి కార్మికుడికి భద్రతా ప్రమాణాలు తెలియాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రతా వారోత్సవాల తనిఖీ బృంద సభ్యులు డీవీఎస్‌ఎస్ పవన్‌కుమార్, జి.రాజాబాబు, జి.రాధాక్రిష్ణమూర్తి, వీరశివ గ్రానైట్ మేనేజరు వెంకటేశ్వర్లు, సౌదామిని గ్రానైట్ శింగంశెట్టి కోటేశ్వరరావు, ఆర్.సుధాకరరావు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాకు భారీ వర్షం

ఒంగోలు కలెక్టరేట్: కోస్తాంధ్ర ప్రదేశ్‌లో శనివారం నుంచి ఈనెల 15వతేదీ వరకు భారీ వర్షం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఆ మేరకు శుక్రవారం జిల్లా అధికారులకు సమాచారం పంపింది. ఆది, సోమవారాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని, జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. అందుకు అనుగుణంగా జిల్లా అధికారులు అప్రమత్తమయ్యారు. ఈవిషయంపై కోస్తా తీర ప్రాంతాల అధికారులతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల అధికారులను అప్రమత్తం చేశారు. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ వినయ్‌చంద్ ఆదేశాలు జారీ చేశారు.

మరో వైపు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోలు రూంను కూడా ఏర్పాటుచేశారు. టోల్ ఫ్రీ నెంబరు 1077, ఫోన్ నెంబరు 08592-281400 నెంబర్లను ఏర్పాటుచేసినట్లు డీఆర్వో ఎన్. ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

జిల్లాలో 2.3మి.మీ. వర్షపాతం నమోదు

జిల్లాలో శుక్రవారం ఉదయానికి గడిచిన 24 గంటల్లో 2.3 మి.మీ., వర్షపాతం నమోదైంది. కొమరోలులో 33.8, టంగుటూరు 23.6, కొండపి 20.0, జరుగుమల్లి 16.6, బల్లికురవ 11.8మి.మీ. వర్షపాతం నమోదు కాగా మరో ఏడు మండలాల్లో చిరు జిల్లులు పడ్డాయి.

- వాతావరణ శాఖ నుంచి జిల్లా అధికారులకు హెచ్చరిక
- కలెక్టరేట్‌లో కంట్రోలురూం ఏర్పాటు, ఫోన్ నెంబరు 08592- 281400

110 మంది భాషా పండితులకు ఉద్యోగోన్నతులు

నేడు విధుల్లో చేరిక

ఒంగోలు విద్య: జిల్లాలో 110 మంది గ్రేడ్-2 తెలుగు, హిందీ, ఉర్దూ, సంస్కృతం భాషా పండితులకు స్కూలు అసిస్టెంటులుగా పదోన్నతి కల్పిస్తూ డీఈవో బి.విజయభాస్కర్ ఉత్తర్వులు జారీ చేశారు. పదోన్నతులు పొందిన వారందరూ శనివారమే విధుల్లో చేరాలని ఆయన కోరారు.

జిల్లాలో పదోన్నతుల కోసం ఎదురుచూస్తున్న భాషా పండితుల కలలు ఎట్టకేలకు నెరవేరాయి. ఉన్నత పాఠశాలల్లోని గ్రేడ్-2 భాషా పండితుల పోస్టులను స్కూలు అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేశారు. అప్‌గ్రేడ్ అయిన పోస్టుల్లో 70శాతం పదోన్నతలు ద్వారా, మిగిలిన 30శాతం డైరెక్టు రిక్రూట్‌మెంటు ద్వారా భర్తీ చేయాల్సి ఉంది. 70శాతం పోస్టులను భర్తీ చేసేందుకు శుక్రవారం సాయంత్రం స్థానిక పాత జడ్పీ సమావేశం హాలులో పదోన్నతలు కౌన్సెలింగ్ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ ఈదర హరిబాబు, డీఈవో బి.వి జయభాస్కర్‌లు కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఛైర్మన్ హరిబాబు మాట్లాడుతూ ఆయా భాషా సబ్జెక్టులు బోధిస్తున్న ఉపాధ్యాయులు తాము బోధిస్తున్న భాషలోనే ఆప్షన్ ఫారాలపై సంతకాలు చేయాలని సూచించారు. భాషల పట్ల విద్యార్థుల్లో అసక్తి పెంచాలని, భాషలను పరిరక్షించాలని కోరారు. ఉపాధ్యాయులు పదోన్నతుల స్థానాలను జాగ్రత్తగా కోరుకోవాలని, ఒకసారి కోరుకున్న తరువాత మళ్ళీ మార్చేదిలేదని హరిబాబు తెలిపారు.

డీఈవో విజయభాస్కర్ మాట్లాడుతూ పదోన్నతులు పొందిన ఉపాధ్యాయులందరికి వెంటనే నియామకపు ఉత్తర్వులు జారీ చేస్తామని తెలిపారు. శనివారం నాడే కోరుకున్న కొత్త పాఠశాలల్లో బాధ్యతలు స్వీకరించాలని తెలిపారు. మొత్తం 110 మంది భాషా పండితులకు పదోన్నతులు కల్పించారు. జిల్లా పరిషత్ యాజమాన్యంలో తెలుగులో 66 మందికి, హిందీలో 30 మందికి, ఉర్దూలో ఇద్దరికి, సంస్కృతంలో ఒకరికి, ప్రభుత్వ యాజమాన్యంలో తెలుగులో 8 మందికి, హిందీలో ఒకరికి, ఉర్దూలో ఇద్దరికి స్కూలు అసిస్టెంట్లుగా పదోన్నతులు కల్పించారు. రాత్రి 9గంటలకు కౌన్సెలింగ్ పక్రియ ముగిసింది.

ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి జిల్లావాసి మృతి

గుర్మాజిపేట: వరంగల్ జిల్లా వరరంగల్- విజయవాడ రైల్వే మార్గంలోని చింతల్‌పల్లి-ఎల్గూరు రైల్వే స్టేషన్‌ల మధ్య శుక్రవారం ప్రమాదశాత్తు రైలు నుం చి పడి గోపావరం సుబ్రమణ్యం (37) దుర్మరణం చెందినట్లు వరంగల్ జీఆర్‌పీ సీ.ఐ జూపల్లి వెంకటరత్నం రాత్రి తెలిపారు. చింతల్‌పల్లి-ఎల్గూ రు రైల్వేస్టేషన్‌ల మధ్య పట్టాలపై మృతదేహం ఉందనే రైల్వే వర్గాల సమాచారం మేరకు ఎస్సై ఎస్.శ్రీనివాస్ సంఘటనా స్థలాన్ని సందర్శించి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురికి తరలించారని చెప్పారు. మృతుని వద్ద మంచిర్యాల నుంచి విజయవాడకు గురువారం సాయంత్రం 5.21 గంటలకు తీసిన టికెట్, ఆధార్‌కార్డు, ఫోన్ బుక్ లభించాయని ఆయన తెలిపారు.

ఆధార్ కార్డులో గోపావరం సుబ్రమణ్యం (37), ప్రకాశం జిల్లా, ఎదామాకల్లు గ్రామం అని ఉందని, ఫోన్ బుక్‌లోని నెంబర్‌ల ద్వారా మృతుని కుటుంబసభ్యులకు విషయం చెప్పగా, మృతుడు సుబ్రమణ్యంగా గుర్తించారని ఆయన చెప్పారు. సుబ్రమణ్యం గురువారం రాత్రి మంచిర్యాల నుంచి విజయవాడకు రైళ్లో ప్రయాణిస్తు ప్రమాదవశాత్తు రైలు నుంచి పడి మృతి చెందినట్లుగా తెలుస్తుందని, ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. శనివారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగిస్తామని సీఐ తెలిపారు.

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/ డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
- మేనేజర్

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 8



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. చిట్‌ఫండ్‌లు, పొదుపు పథకాలు లాభిస్తాయి. చిన్నారుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): దూరంలో ఉన్న ప్రియతములు ఇల్లు చేరుతారు. వేడుకలు, బృందకార్యక్రమాలకు ఏర్పాట్లు చేస్తారు. రాజకీయ, సినీరంగాల వారు కీలక పదువులు అందుకుంటారు. కీలక పత్రాలు అందుకుంటారు.



మిథునరాశి: (మే21-జూన్21): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో పెద్దల సహకారం లభిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రముఖుల్ని కలుసుకుంటారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. లక్ష్యం నెరవేరుతుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): కొత్త వ్యూహాలు అమలు చేసి సత్ఫలితాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రవాణా రంగాల వారికి అనుకూలం. నూతన ప్రాజెక్టులను విజయవంతంగా చేపడతారు. మనసు ఉల్లాసంగా ఉంటుంది.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సంస్మరణలు, ఆధ్యాత్మిక సమావేశాల్లో పాల్గొంటారు. పూర్వ మిత్రులకు సంబంధించిన చర్చలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. యోగ, ధ్యానాలపై దృష్టి పెడతారు.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. ప్రేమలు ఫలిస్తాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఆస్పత్రులు, ఫార్మా, రెస్టారెంట్లు, రిక్రియేషన్ రంగాల వారు పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి ప్రోత్సాహకరం. విందు వినోదాల్లో ఉల్లాసంగా పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతములకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. బంధుమిత్రులతో సమావేశాలు, వేడుకల్లో పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): గృహావసరాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల సహకారం లభిస్తుంది. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకర సమయం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బంధుమిత్రుల కలయిక ఆనందం కలిస్తుంది. జనసంబంధాలు విస్తరిస్తాయి. స్టేషనరీ, ప్రింటింగ్, కమ్యూనికేషన్ల రంగాల వారికి శుభప్రదం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అనుకూలం. సహోద్యోగుల ఆర్థిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, చిట్‌ఫండ్‌లలో పనిచేసే వారికి ప్రోత్సాహకరం

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బెల్టుషాపులు నిర్వహిస్తే సహించేది లేదు

● **ఎక్సైజ్ శాఖా మంత్రి జవహర్**

ఒంగోలు క్రైం : రాష్ట్రంలో బెల్టుషాపులు నిర్వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని ఎక్సైజ్ శాఖ మంత్రి కె.ఎస్.జవహర్ హెచ్చరించారు. శుక్రవారం ఒంగోలు విచ్చేసిన మంత్రి జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో బెల్టుషాపులు లేకుండా చూడాలని ఆదేశించారు. ప్రజలనుంచి వచ్చే ఫిర్యాదులకు సత్వరమే స్పందించి పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పి కంటే అదనం గా మద్యం విక్రయిస్తే సంబంధిత యజమానులపై కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ఎన్నిమద్యం షాపులు, బార్లు ఏర్పాటు చేశారు. ఇంకా ఎన్ని ఏర్పాటు చేయాల్సి ఉంది. అధి కారులను అడిగి తెలుసుకున్నారు. గత నెలలో మద్యం విక్రయాలు ఏవిధంగా ఉన్నాయి. అని కూడా సమీక్షించారు. నాటు సారాను అరికట్టాలని, అందుకు పోలీసు, రెవెన్యూ అధికారుల సహకా రంతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఎక్సయిజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ జి. జ్యోసఫ్ జిల్లాలో ఎక్సైజ్ శాఖ పరిస్థితిపై మంత్రికి వివరించారు. ఇంకా 27 మద్యషాపులు 12 బార్లు ఏర్పాటు చేయాల్సి ఉందని, మద్యం దుకాణాల ఏర్పాటుకు ప్రజల నుంచి వస్తున్న ఆందోళన కారణంగా ఇంకా వాటిని ఏర్పాటు చేయలేక పోయామన్నారు. బార్లు ఏర్పాట్లో సుప్రీంకోర్టు ఆదేశాలుకు అనుగుణంగా జాతీయ రహదారికి 500 మీటర్లు దూరంగా ఏర్పాటు చేయాల్సి ఉంది. అందుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని తెలి పారు. మద్యం ఎంఆర్‌పికే అమ్మతున్నారని బెల్టుషాపులు సమూలంగా తొలగించామని తెలి పారు. పిర్యాదుల విభాగానికి అందిన 33 కంప్లైంట్స్‌ను వెంటనే పరిష్కరిం చామని మంత్రి చెప్పారు. ఈ సమావేశంలో ఎక్సయిజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మధుసూధనరెడ్డి, సూపరింటెండెంట్‌లు టి.శ్రీ నివాసరావు, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



మంత్రి జవహర్‌ను కలిసిన ఎక్సయిజ్ అధికారులు

కలెక్టరేట్ భవన సముదాయ నిర్మాణానికి ప్రక్రియ వేగవంతం చేయండి

● **ఆర్అండ్‌బీ శాఖా మంత్రి ఆయన్నపాత్రుడు ఆదేశం**

ఒంగోలుకర్నూల్ రోడ్డు: ఇంటిగ్రేటెడ్ న్యూ కలెక్టరేట్ కాంప్లెక్సు (కలెక్టరేట్ సముదాయం) నిర్మాణానికి ప్రక్రియను వేగవంతం చేయాలని ఆర్అండ్‌బీ శాఖ మంత్రి ఆయన్న పాత్రుడు శాఖాధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయన తనశాఖా ధికారులతో స్థానిక ఆర్అండ్‌బీ అతిథిగృహంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని నియోజకవర్గాల వారీగా జరుగుతున్న పనులు మంజూరు జరిగిన నిధులు గురించి వివరాలు, రాష్ట్ర రహదారులు బ్రిడ్జిలు నిర్మాణాలను గురించి నిధులు మంజూరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ జిల్లా నూతన కలెక్టరట్ భవన సముదాయానికి రూ.105 కోట్లనిధులు మంజూరు జరిగాయి. వాటికి కావాల్సిన పరిపాలనా ఆమోదం కూడా లభిం చిన దృష్ట్యా నిర్మా ణానికి కావాల్సిన మిగిలిన ప్రక్రియ వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలో వర్షాలు పడిన పుడుగాని, మరి ఏ ఇతర కారణాలవల్ల రవాణాకు అసౌకర్యం కలగకుండా కావాల్సిన రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. వంతెనల నిర్మాణం అవసరం అనుకున్న చోట వాటికి కావాల్సిన ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపిస్తే వెంటనే మంజూరుకు చర్యలు చేపడతా మన్నారు.

రోడ్ల నిర్మాణాలలో ఎక్కడా కూడా నాణ్యత విషయంలో రాజీ పడకుండా చేయాల న్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు కేంద్రం నుంచి, రాష్ట్రం నుంచి నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. వాటిలో ప్రధానంగా రోడ్ల నిర్మాణం కోసం ఎక్కు వగా కేటాయిసు న్నారని చెప్పారు. సమావేశంలో ఎస్ఈ కె.న రసింహులు, కనిగిరి, మార్కాపురం ఈఈలు మురళీకృష్ణ, మహేశ్వరరెడ్డి, అన్ని సబ్ డివిజన్ డీఈఈలు, ఏఈఈలు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

ఉద్యోగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఉద్యోగుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టకుందని కొందరు అదికారంకోసం ఉద్యోగులను ప్రలోభాలకు గురి చేసే వ్యాఖ్యలను ఉపయోగిస్తున్నారని అర్అండ్‌బి శాఖ మంత్రి అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లాకు వచ్చిన ఆయన్నను నెల్లూరు, ప్రకాశం జిల్లాల ఆర్అండ్‌బీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దూబగుంట రమేష్‌బాబు ఇతర నాయ కులు కలిసి పూలమాలతో సత్కరించారు. జిల్లాలో ఎస్.ఇ. కార్యాలయం ఏర్పాటు చేసి 15 సంవత్సరాలు పైనే కావస్తున్నప్పటికి ఉద్యోగులు పూర్తి పర్సన్ ఎస్.ఇ.కిఇవ్వలేదని పేర్కొన్నారు. నెల్లూరు ఎస్.ఇ.కే పర్సన్ ఉండటం జరిగిందన్నారు. ఉద్యోగులు బదిలీల సమయంలో సీనియర్ అసిస్టెంట్ పైక్యాడర్, అలాగే టెక్నికల్ సైడ్ నుంచి జూని యర్ టెక్నికల్ అధికారి నుంచి ఆపై స్థాయి అదికారులు కూడా నెల్లూరు ఎస్.ఇ. కార్యాలయం నుంచి ఉత్తర్వులు పొందాల్సి ఉందన్నారు. పదోన్నతుల విషయంలో చాలా జాప్యం జరుగు తున్నదని పేర్కొన్నారు. మిగతా శాఖల అధికారులు పదోన్నతులు పొందారని మా పదోన్నతులు రాక ఇలా ఉండిపోవాల్సి వస్తున్నదని వివరించారు. చర్యలు తీసుకోవాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో సంఘ నాయకులు పాతా ళపు శ్రీను, దాస్, ఫణీంద్ర, సాయికుమార్, శ్రీరా ములు,రియాజ్, ప్రసాదు తదితరులు ఉన్నారు.

సత్యనారాయణపురంలో చోరీ

ఒంగోలు క్రైం : దొంగలు ఇంటితలుపు తాళంపగుల కొట్టి చోరీకి పాల్ప డ్డారు. ఈ సంఘటన నగరంలోని సత్యనారాయణపురం నాల్గవ లైనులో శుక్ర వారం వెలుగు చూసింది. బుడిగి వెంకటేశ్వర్లు ఇంట్లో దొంగలు ఇంటితాళం ప గలకొట్టి లోపలకు చొరపబడి బీరువాను తెరిచి నాలుగు సవర్ల బంగారు ఆభ రణాలు ఆపహరించుకెళ్ళారు. వెంకటేశ్వర్లు తన కుటుంబ సభ్యులు ఈ నెల 7వ తేదీన చెన్నై వెళ్లారు. శుక్రవారం ఉదయం పనిమనిషి లక్ష్మివచ్చి చూడగా తాళం పగలకొట్టి ఉంది. దీంతో ఫోన్‌ద్వారా సమాచారం ఇవ్వగా హుటా హుటిన చెన్నై నుంచి వెంకటేశ్వర్లు ఒంగోలు చేరుకొని పోలీసులకు ఫిర్యాదు చేశారు. తాలూకా ఇన్‌స్పెక్టర్ గంగావెంకటేశ్వర్లు సంఘ టనాస్థలాన్ని పరిశీలిం చి కేసు నమోదు చేశారు.

విష జ్వరంతో యువకుడి మృతి

అద్దంకి: విషజ్వరంతో యువకుడు శుక్రవారం మృతి చెందాడు. బంధువులు కథనం మేరకు అద్దంకి పట్టణంలోని విశ్వభారతి కాలేజ్ రోడ్డులో కాలువ కట్టపై నివాసముండే ఆవుల డానియేలు(28) పది రోజులుగా జ్వరంతో బాధపడుతూ ఆర్ఎంపిల వద్ద వైద్యం చేయించుకుంటూ హుషారు ఉన్నప్పుడు ఆ టో డ్రైవర్‌గా వెళ్తూ ఉన్నాడు.శుక్ర వారం కూడా ఆటోకు వెళ్లి వచ్చి మధ్యాహ్నం ఇంటికి వచ్చిన తరువాత హటాత్తుగా మృతి చెందాడు. విషజ్వరం సోకి అనారోగ్యానికి గురైనట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

డబ్బు కోసం వ్యక్తిపై దాడి

చీరాలటౌన్ : డబ్బులు ఇవ్వడానికి నిరాకరించిన వ్యక్తిపై దాడి జరిగిన సంఘటన చీరాల రామ్‌నగర్‌వద్ద శుక్రవారం జరిగింది. అవుట్‌పోస్ట్ పోలీసుల వివరాల ప్రకారం రేవంత్ అనే వ్యక్తిని లోకనాథం డబ్బులు అడిగాడు. ఇవ్వడానికి నిరాకరించటంతో రేవంత్‌పై లోకనాథం కర్రతో దాడి చేసి గాయపరిచాడు. చికిత్స నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలలో చేరిన బాధితుడి నుండి పోలీసులు వివరాలు నమోదు చేసుకున్నారు.


శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న హరికృష్ణ, అయ్యన్నపాత్రుడు, బలరాం, ఆమంచి, గిరిబాబు


మంత్రి నారాయణ...


మంత్రి దేవినేని ఉమ..


మంత్రి జవహర్..


కలెక్టర్ వినయ్‌చంద్...


శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యేలు అశోక్‌రెడ్డి, రవికుమార్, స్వామితోపాటు దామచర్ల సత్య

ఘనంగా మంత్రి శిద్దా షష్టి పూర్తి వేడుక

- రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఇతర నేతల రాక

- ఏ1 కన్వెన్షన్ హాలులో కిక్కిరిసిన అభిమానం

ఒంగోలు కార్పొరేషన్ : రాష్ట్ర పర్యావరణ, అటవీ, సాంకేతిక శాస్త్ర మంత్రి శిద్దా రాఘవరావు షష్టిపూర్తి మహోత్సవం శుక్రవారం ఒంగోలులో వైభవంగా జరిగింది. స్థానిక ఏ1 కన్వెన్షన్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి పలువురు రాష్ట్రమంత్రులు, ఎమ్మెల్యేలు, రాజకీయ నేతలు, ప్రభుత్వ అధికారులు, శిద్దా అభిమానులు, బంధువులు భారీగా తరలి వచ్చారు. వేదపండితుల మంత్రోచ్చరణలు మధ్య వేదికపై ఆశీనులైన శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతిల ను పూలమాలలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం10-30 గంటలకే వేదిక వద్దకు చేరుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన అభిమానులతో ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. రాష్ట్ర మంత్రులు జవహర్, పి. నారాయణ, అయ్యన్నపాత్రుడు, పత్తిపాటి పుల్లారావు, గంటా శ్రీనివాసరావు, కొల్లు రవీంద్ర, దేవినేని ఉమా, సంజయ్‌కృష్ణ రంగారావు, నక్కా ఆనంద్‌బాబు, మహిళా కమిషన్ చైర్మన్ నన్నపనేని రాజకుమారి, ఎమ్మెల్యే లు దామచర్ల జనార్దన్, పోతుల రామారావు, గొట్టిపాటి రవికుమార్, ముత్తుమల అశోక్‌రెడ్డి, పాలపర్తి డేవిడ్‌రాజు, డాక్టర్ డీబీవీవీ స్వామి, పీతల సుజాత, యరపతినేని శ్రీనివాసరావు, సతీష్, ఎమ్మెల్సీలు కరణం బలరామకృష్ణమూర్తి, మాగుంట శ్రీనివాసులరెడ్డి, పోతుల సునీత, బీదా మస్తాన్‌రావు, నేతలు జెఆర్. పుష్పరాజ్, నందమూరి హరి కృష్ణ, దేవినేని అవినాష్, మాజీ మంత్రి టీజీ వెంకటేష్ కుమారుడు భరత్, స్థానిక కేబుల్ అధిపతులు సాహుల్, మంత్రి శ్రీనివాసరావు, తోటకూర వెంకట్రావు, తోటకూర శ్రీకాంత్, లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ దారపునేని చంద్రశేఖర్, ఆంధ్రజ్యోతి బ్రాంచి మేనేజర్ ఐవీ సుబ్బారావు లు శుభాకాంక్షలు తెలిపారు. కన్వెన్షన్ హాలు కిక్కిరిసిపోవడంతో పోలీసులు సమన్వయం చేసి, విచ్చేసిన వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం వరకు శుభాకాంక్షలు చెప్పేందుకు వస్తూనే ఉన్నారు. శిద్దా సుధీర్ వేదిక ముందుకు విచ్చేసిన వారిని పలకరించడంతోపాటు దర్శి నియోజకవర్గ పార్టీ శ్రేణులను, తెలుగు తమ్ముళ్లను పలకరించి మంత్రి శిద్దా వద్దకు తోడ్కొ ని వెళ్లారు.


మంత్రి శిద్దాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న మంత్రి సుజయకృష్ణ, ఎమ్మెల్యే పోతుల రామారావు

ఆత్మీయ విందు అదరహో

ఆత్మీయుల కోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందు అదరహో అనిపించింది. ప్రత్యేకంగా భోజనశాలలు ఏర్పాటు చేశారు. సుమారు 100కు పైగా వంటకాలతో నోరూరించే రుచులతో ఆత్మీయ విందును అందించారు. పలువురు రాజకీయ ప్రముఖులు విచ్చేయనుండడంతో గుంటూరు రోడ్‌లో భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇతర వాహనాలు ఆ మార్గంలోకి వెళ్లకుండా చర్యలు చేపట్టారు. ఇదిలా ఉండగా ఏ1 కన్వెన్షన్ హాలులో ప్రత్యేకంగా ప్రైవేటు బౌన్సర్లనూ నియమించారు.


మంత్రి అచ్చెమనాయుడు...


మంత్రి కొల్లు రవీంద్ర


మంత్రి ఆనందబాబుతోపాటు బీఎన్ విజయ్‌కుమార్



శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యేలు డేవిడ్‌రాజు, పీతల సుజాత, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి


ఎమ్మెల్సీ మాగుంట, తాతా ప్రసాద్



ఆంధ్రజ్యోతి-ఏబీఎన్ జిల్లా మేనేజర్ ఐవీ సుబ్బారావు, లిడ్‌క్యాప్ చైర్మన్ గూడూరి ఎరిక్షన్‌బాబు, దారపనేని చంద్రశేఖర్, గురజాల ఎమ్మెల్యే ఆంజనేయులు

పదిమంది మంత్రుల రాకతో యంత్రాంగం ఉక్కిరిబిక్కిరి

- అధికారులతో సమీక్షలు, ఆకస్మిక తనిఖీలు

- శిద్దా షష్టిపూర్తి వేడుకలకు హాజరు

- ముఖ్యంగా పోలీసులకు తీవ్ర ఒత్తిడి

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : జిల్లాలో శుక్రవారం ఒక్కరోజే ఏకంగా పదిమంది మంత్రులు హడావుడి చేశారు. అధికారులతో సమీక్షలు, ప్రారంభోత్సవాలతోపాటు శిద్దా షష్టిపూర్తి వేడుకల్లో పాల్గొని బిజీబిజీగా గడిపారు. ఒకేరోజు అదీ కొద్ది గంటల వ్యవధిలో అంత మంది ప్రముఖుల పర్యటనతో ఆయా శాఖల అధికారులు ఉక్కిరిబిక్కిరయ్యారు. ప్రత్యేకించి పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకోలేనంత ఒత్తిడికిలోనయ్యారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గురువారం రాత్రికే ఒంగోలు చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఆయన కలెక్టరేట్‌లో జిల్లా అధికారులు, ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గృహనిర్మాణం, ఉపాధి పథకం, జలవనరులు, తాగునీరు, ప్రాజెక్టులు, స్త్రీ, శిశుసంక్షేమ తదితర శాఖల అధికారులతో ఆయా అంశాలపై సమీక్షించారు. సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు నంద్యాల నుంచి వస్తూ ఉదయం 11 గంటల ప్రాంతంలో చీమకుర్తిలోని సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు కార్యాలయానికి వచ్చారు. అక్కడ కాసేపు టీడీపీ నేతలతో సమావేశమై అనంతరం చీమకుర్తిలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకొని ఆ తరువాత ఒంగోలులో శిద్దా వేడుకలకు హాజరయ్యారు. రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శుక్రవారం మధ్యాహ్నం మార్టూరులో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుతో కలిసి జిల్లా పరిషత్ హైస్కూలులో డిజిటల్ తరగతులను ప్రారంభించారు. అలాగే మత్స్యకారులకు మోపెడ్‌లను అందజేసి అనంతరం ఒంగోలు వచ్చారు. మంత్రి అయ్యన్నపాత్రుడు శుక్రవారం ఉదయానికి ఒంగోలు చేరుకొని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో ఆ శాఖకు సంబంధించిన అధికారులతో కొద్దిసేపు సమీక్షించారు. ఎక్సైజ్ శాఖ మంత్రి జవహర్ శుక్రవారం మధ్యాహ్నం ఒంగోలు చేరుకొని సంబంధిత శాఖ అధికారులతో కాసేపు సమీక్షించి అనంతరం శిద్దా వేడుకలకు హాజరయ్యారు. గనుల శాఖ మంత్రి సుజయకృష్ణరంగారావు ఉదయం శిద్దా నివాసానికి వచ్చి వెళ్లగా, పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు, జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, రవాణాశాఖ మంత్రి కె.అచ్చమనాయుడు తదితరులు మధ్యాహ్న సమయంలో నేరుగా నగరంలోని ఏ-1 కన్వెన్షన్ హాలుకు వచ్చి శిద్దాకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి శుక్రవారం మధ్యాహ్నం ఒంగోలు చేరుకొని శిద్దాకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే స్థానిక రామ్‌నగర్‌లో స్త్రీ, శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలసదన్‌ను సందర్శించి అక్కడి పిల్లలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. మరో వైపు పలువురు రాష్ట్ర స్థాయి ప్రముఖులు, వివిధ స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పెద్ద సంఖ్యలో మంత్రి శిద్దా రాఘవరావు షష్ఠిపూర్తి వేడుకలకు హాజరయ్యారు.


మత్స్యకారులకు మోపెడ్‌లు అందచేస్తున్న మంత్రి గంటా, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, అధికారులు

శిద్దా షష్ఠి పూర్తి వేడుకలకు వేలాది మంది రావడంతో వేడుకలు జరిగిన ప్రాంగణం వద్ద బందోబస్తుతో పాటు మంత్రులు, ఇతర ప్రముఖులకు ప్రొటోకాల్, ఇతర రక్షణ వ్యవహారాలతో పోలీసుశాఖ అధికారులు తీవ్ర ఒత్తిడి నడుమే చాకచక్యంగా వ్యవహరించారు. జిల్లాలో ముఖ్యమైన పోలీసుశాఖ అధికారులు, సిబ్బంది నగరంలోనే ఉండి పర్యవేక్షించారు. ఇదిలా ఉండగా పలువురు మంత్రులు ఆయా ప్రాంతాల్లో మీడియాతో మాట్లాడుతూ వైసీపీ అధినేత జగన్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. జగన్ ప్రతిపక్ష నేతగా ఉండే అర్హత లేదని మున్సిపల్ శాఖ మంత్రి పి.నారాయణ ఒంగోలు మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు. నంద్యాలలో జగన్ పర్యటించికుండా ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు చీమకుర్తిలో మీడియాతో మాట్లాడుతూ కోరారు.

ప్రాజెక్టు పనుల్లో కాంట్రాక్టర్లతో అధికారులు కుమ్మక్కు

-ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల రుణాల మంజూరులో కొన్ని నియోజకవర్గాలకే ప్రాధాన్యత

-ఆసుపత్రుల్లో వైద్యుల కొరత

-ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ స్థాయి సమావేశంలో గళమెత్తిన ఎమ్మెల్యేలు



మాట్లాడుతున్న మంత్రి నారాయణ, పక్కన కలెక్టర్ వినయ్‌చంద్, జేసీ నాగలక్ష్మి, డీఆర్వో



హాజరైన ఎమ్మెల్యేలు డేవిడ్‌రాజు, జనార్దన్, అశోక్‌రెడ్డి, రామారావు తదితరులు

ఒంగోలు నగరం : 'అధికారులు ఇష్టారీతిగా వ్యవహరిస్తున్నారు. ప్రాజెక్టుల పనుల్లో కాంట్రాక్టర్లతో కుమ్మక్కవుతున్నారు. కార్పొరేషన్ల నుంచి రుణాల మంజూరులో ఎర్రగొండపాలెం, కొండపి, సంతనూతలపాడు నియోజకవర్గాలకు అన్యాయం జరుగుతోంది. అన్ని విషయాల్లో పశ్చిమ ప్రాంతానికి మొండిచేయి చూపుతున్నారు' అంటూ పలువురు శాసన సభ్యులు గళమెత్తారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల స్థాయి సమీక్ష సమావేశం స్థానిక ప్రకాశం భవన్‌లోని సీపీవో సమావేశం హాలులో శుక్రవారం జరిగింది. సమావేశంలో మంత్రి నారాయణ పలు అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు. పక్కా గృహ నిర్మాణాలు, ప్రాజెక్టులు, గ్రామీణనీటి సరఫరా, పంచాయతీరాజ్, ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్లు, స్త్రీ శిశు సంక్షేమశాఖ, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య విధాన పరిషత్‌పై సమీక్షించారు. కొండపి ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అలవిమాలిన జాప్యం జరుగుతోందన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు, కాంట్రాక్టర్ కుమ్మక్కై పనులను సాగనివ్వటం లేదని ఆరోపించారు. గతంలో పనులు సక్రమంగా చేయలేదని తొలగించిన కాంట్రాక్టర్‌కే తిరిగి పనులు అప్పగించంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చెప్పినా వినిపించుకోని స్థితిలో అధికారులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే డేవిడ్‌రాజు మాట్లాడుతూ ముటుకుల రక్షిత నీటి పథకం కింద 44 గ్రామాలకు తాగునీరు అందించాలని లక్ష్యం కాగా కేవలం 10 గ్రామాలకు మాత్రమే నీరు సరఫరా జరుగుతోందన్నారు. వెలిగొండ కాలువ పనులూ నత్తనడకన సాగుతున్నాయని చెప్పారు. నీరు-చెట్టు పథకం కింద నిర్మించే చెక్‌డ్యాంలకు అటవీశాఖ నుంచి అనుమతులు ఇప్పించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో కూడా చెక్‌డ్యాంల నిర్మాణాలకు అనుమతులు ఇప్పించాలని విన్నవించారు. పశ్చిమ ప్రాంతంలోని నియోజకవర్గాల్లో ఆర్‌డబ్ల్యూఎస్ అధికారుల కొరత ఉందన్నారు. మార్కాపురం ఏరియా వైద్యశాలలో మత్తు డాక్టర్ లేకపోవటంతో ప్రసవాలు చేయటం లేదన్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరులో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లేరని, ఆరు మండలాలకు గాను ముగ్గురు ఏఈలు మాత్రమే ఉన్నారని చెప్పారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ జిల్లాలో తాగునీటికి ఇబ్బంది లేకుండా సాగర్ నీరు 5 టీఎంసీలు విడుదలయ్యేలా చూడాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల నుంచి రుణాలు మంజూరులో తమకు తీవ్ర అన్యాయం జరుగుతోందంటూ ఎర్రగొండపాలెం, కొండపి, మార్కాపురం, గిద్దలూరు ఎమ్మెల్యేలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పాటయ్యే వైద్యశాలను మార్కాపురంలో ఏర్పాటు చేయాలని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే డేవిడ్‌రాజు, మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కోరారు. సమావేశంలో ఎమ్మెల్యే పోతుల రామారావు కూడా పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఒక్క ఒంగోలులోనే ఇళ్ల నిర్మాణాలకు ఆటంకం

మంత్రి నారాయణ

మంత్రి నారాయణ మాట్లాడుతూ జిల్లాలో పక్కా గృహాలు, ఇరిగేషన్ ప్రాజెక్టులు, అంగన్‌వాడీ కేంద్రాలు, సీసీ రోడ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలాల సేకరణ త్వరితగతిన చేపట్టాలన్నారు. ఒంగోలులో జీప్లస్ విధానంలో పేదలకు పక్కా గృహాలను నిర్మించి ఇచ్చేందుకు స్థల సేకరణ వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పట్టణ ప్రాంతాల్లో నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, ఒక్క ఒంగోలులోనే ప్రారంభం కాలేదని చెప్పారు. రాష్ట్రంలో షీర్ వాల్ సాంకేతిక పరిజ్ఞానంతో పక్కా గృహాలను నాణ్యంగా నిర్మిస్తున్నామన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులపై ముఖ్యమంత్రితో చర్చిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కొత్త బోర్లకు ప్రస్తుతం అనుమతి లేనందున ఉన్న బోర్ల నుంచే తాగునీరు తరలించాలని చెప్పారు.

బాలసదన్‌ను సందర్శించిన నన్నపనేని



చిన్నారులను ఎత్తుకున్న నన్నపనేని రాజకుమారి

బాల్యవివాహాల నిరోధానికి అవగాహనే ముఖ్యం

కొమరోలు బాలికలను ప్రశంసించిన రాజకుమారి

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక రామ్‌నగర్‌లోని బాలసదన్‌ను రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ నన్నపనేని రాజకుమారి శుక్రవారం ఉదయం తనిఖీ చేశారు. బాలసదన్‌లోని పిల్లల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అందుకు అనుగుణంగా తీసుకోవాల్సిన పలు చర్యలను వివరించారు. ఈ సందర్భంగా అక్కడున్న చిన్నపిల్లలను ఎత్తుకొని ముద్దుచేశారు. నిర్వాహకులతో మాట్లాడారు. బాల్య వివాహాలను నిలుపుదల చేసి బాలసదన్‌లో ఆశ్రయం పొందుతున్న ముగ్గురు బాలికలను పరామర్శించారు.

అవగాహన లేని కారణంగానే బాల్య వివాహాలు

బాలసదన్‌ను తనిఖీ చేసిన అనంతరం ఛైర్మన్ రాజకుమారి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. గ్రామ స్థాయి నుంచే బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సులు నిర్వహించి తల్లిదండ్రులను చైతన్యవంతులను చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతుంటే నిలుపుదల చేయాల్సిన బాధ్యత కూడా ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. కొమరోలులో ఒక బాలికకు వివాహం జరుగుతుండటంతో తోటి విద్యార్థినులు చైతన్యవంతులై ఆ వివాహాన్ని నిలుపుదల చేసినందుకు ప్రశంసలు కురిపించారు. జిల్లాకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు వచ్చినప్పుడు కొమరోలులో బాల్య వివాహాన్ని నిలుపుదల చేసిన విద్యార్థినులను అభినందించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. పీసీపల్లి మండలంలో ఐదేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేసిన నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని పోలీసులను ఆదేశించారు. 2008లో విజయవాడలో సంచలనం సృష్టించి ఆయేష కేసును పునర్విచారణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంద న్నారు. అవసరమైతే సీబీఐ విచారణ కు కూడా చేయించాలని సీఎంను కోరనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో స్త్రీశిశు సంక్షేమశాఖ ఆర్జేడీ శ్రీనివాస్, ఐసీడీఎస్ ఇన్‌చార్జి పీడీ లక్ష్మీదుర్గ, డీసీసీపీ సుప్రజ, బాలసదన్ సూపర్‌టెండెంట్ సుభద్ర, మహిళాభ్యుదయ సమితి అధ్యక్షురాలు టి. అరుణ, మహిళా కమిషన్ సభ్యురాలు తమ్మిశెట్టి రమాదేవి, నాళం నరసమ్మ పాల్గొన్నారు.

చీమకుర్తి గురుకులలో మంత్రి తనిఖీలు

- వసతుల కల్పనపై ఆరా

- భోజనం, సౌకర్యాలు బాగున్నాయన్న విద్యార్థినులు

- ప్రహరీ నిర్మించాలని వినతి

చీమకుర్తి : పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలను మంత్రి నక్కా ఆనందబాబు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నంద్యాల నుంచి ఒంగోలు వస్తూ మధ్యలో చీమకుర్తిలో కొంచెంసేపు స్థానిక టీడీపీ నేతలతో మాట్లాడారు. ఈ సందర్భంగా పాఠశాలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు ఎంత మంది ఉన్నారన్న విషయాన్ని ప్రిన్సిప ల్ క్రిష్ణారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థినులతో ముచ్చటించారు. కళాశాల ఎలా ఉందని ప్రశ్నించగా వారు బాగుంది సమాధానం ఇచ్చారు. భోజనం, అల్పాహారం ఏమి పెడుతున్నారు.. రోజూ గుడ్డు ఇస్తున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఇంకేమైనా అవసరాలు ఉన్నాయా అని విద్యార్థినులను మంత్రి ప్రశ్నించారు. మంచాలు సరిపోయినన్ని లేవని, ప్రహరీ ఎత్తు పెంచాలని విద్యార్థినులు కోరారు. అనంతరం భోజనశాలకు వెళ్లారు. భోజనాన్ని పరిశీలించారు. కోడిగుడ్లు సైజును చూసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ప్రజల్లో అశాంతి, అలజడులు సృష్టిస్తున్న జగన్

స్థానిక ఎంఎస్ఆర్ ప్రాంగణంలో మంత్రి ఆనందబాబు విలేఖర్లతో మాట్లాడారు. ప్రజల్లో అశాంతి, అలజడులు సృష్టిస్తున్న వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని నంద్యాలలోకి రాకుండా ఈసీ చూడాలని ఆయన కోరారు. నంద్యాల ఉపఎన్నికలో టీడీపీ విజయదుందుభి మోగిస్తుందని చెప్పారు. లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిన జగన్ శాడిజం, ఉన్మాదిలాగా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే విజయకుమార్, మంత్రి ఆనందబాబులను సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ డైరెక్టర్ మన్నం శ్రీధర్‌బాబు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ కొత్రపు రాఘవరావు, టీడీపీ జిల్లా కార్యదర్శులు మన్నం ప్రసాదు, అవిసినేని వెంగన్న, పట్టణ పార్టీ అధ్యక్షుడు రావిపాటి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గోగినేని చంద్రశేఖర్‌రావు, తహసీల్దార్ అశోక్ వర్దన్, ఎంఈవో కిషోర్‌బాబు, నాయకులు సూరంపల్లి హనుమంతరావు, రాధాకృష్ణమూర్తి, అంత్యాల ఏసోబు, రత్నం, కొండలు పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి ఆనందబాబు, పక్కన మన్నం శ్రీధర్



1976 మే 25 ఏ వారం అవుతుంది?

మెంటల్ ఎబిలిటి

1. 200 కిమీ పొడవైన రహదారిపై రెండు కార్లు చెరోవైపు నుంచి ప్రయాణిస్తున్నాయి. మొదటి కారు 40 కిమీ ప్రయాణించిన తరవాత కుడివైపునకు తిరిగి 20 కిమీ ప్రయాణించింది. మరల ఎడమవైపునకు తిరిగి 35 కిమీ ప్రయాణించింది. తదుపరి ఎడమవైపునకు తిరిగి మెయిన్ రోడ్డుకు చేరుకొంది. రెండో కారు చిన్న లోపంతో కేవలం 55 కిమీ మాత్రమే ప్రయాణించింది. అయితే ప్రస్తుతం ఆ రెండు కార్ల మధ్య దూరం ఎంత?
ఎ) 60 కిమీ బి) 80 కిమీ సి) 75 కిమీ డి) 70 కిమీ

2. 6842109357 సంఖ్యలో మొదటి అంకెను రెండో స్థానంలోకి, రెండో అంకెను మొదటి స్థానంలోకి, మూడో అంకెను నాలుగో స్థానంలోకి, నాలుగో అంకెను మూడో స్థానంలోకి ఇలా అన్ని అంకెలు మారగా ఏర్పడిన కొత్త సంఖ్యలో ఎడమ నుంచి అయిదో అంకెకు గల మూడో కుడి అంకె?
ఎ) 9 బి) 5 సి) 3 డి) 4

3. కింది సంఖ్యలను ముందుగా వ్యతిరేక దిశలో రాసి తరవాత ఆ సంఖ్యలను అవరోహణ క్రమంలో రాస్తే మధ్య సంఖ్య మధ్య అంకె?
853, 942, 687, 439, 924, 168, 316
ఎ) 8 బి) 2 సి) 1 డి) 4

4. 80 మంది విద్యార్థులు ఉన్న ఒక వరసలో కిరణ్ ఎడమ నుంచి 32వ స్థానంలోను, తరుణ్ కుడి నుంచి 28వ స్థానంలోను ఉన్నారు. అయితే ప్రస్తుతం వారిద్దరి మధ్య గల విద్యార్థుల సంఖ్య?
ఎ) 20 బి) 40 సి) 28 డి) 26

5. ఒక వరసలో అచ్యుత్ ఎడమ నుంచి పదో స్థానంలోను, కుడి నుంచి ఆరో స్థానంలోను ఉన్నాడు. ఆ వరసలో మొత్తం సభ్యుల సంఖ్య 34 ఉండాలంటే ఎంతమంది వ్యక్తులు అవసరం?
ఎ) 12 బి) 19 సి) 21 డి) 18

6. వివేక్‌కు అతని సోదరి పుట్టిన రోజు ఆగస్టు 20, 25 మధ్య అని గుర్తు. అతని తండ్రికి తమ కుమార్తె పుట్టిన రోజు సెప్టెంబరు 23, 28 మధ్య అని గుర్తు అయితే వివేక్ సోదరి పుట్టిన రోజు ఎప్పుడు?
ఎ) ఆగస్టు 24 బి) సెప్టెంబరు 24 సి) చెప్పలేం డి) ఏదీకాదు

7. పాట్నాకు ఒక రైలు ప్రతి 80 నిలకు ఉంది. విచారణాధికారి తనను కలిసిన ప్రయాణికుడితో రైలు వెళ్లిపోయి 15నిలు అయింది. తరవాతి రైలు గం.10.15నిలకు అని చెప్పాడు. అయితే ఈ సమాచారాన్ని విచారణాధికారి ప్రయాణికుడితో ఏ సమయంలో చెప్పాడు?
ఎ) గం. 9.10 ని. బి) గం. 10.20 ని. సి) గం. 9.30 ని. డి) ఏదీకాదు


8. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల సరి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 8 6 5 9 2 3 6 8 4 2 7 9 2 8 3 9
ఎ) రెండు బి) మూడు సి) నాలుగు డి) ఏమీ లేవు

9. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి

8	5	961
7	8	522
9	3	?

ఎ) 843 బి) 441 సి) 924 డి) 462

10. ప్రశ్నార్థకం గుర్తు గల స్థానంలో వచ్చే సంఖ్యను తెలపండి





Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

ఎ) 65 బి) 92 సి) 48 డి) 64

11. ఒక అంకె 3 కన్నా పెద్దది 7 కన్నా చిన్నది. అదే అంకె 5 కన్నా పెద్దది, 9 కన్నా చిన్నది. అయితే ఆ అంకె?
ఎ) 8 బి) 4 సి) 6 డి) 9

12. 1976 మే 25 ఏ వారం అవుతుంది?
ఎ) గురువారం బి) మంగళవారం సి) బుధవారం డి) సోమవారం

13. కింది సిరీస్‌లో ముందు సరిసంఖ్య, తరవాత బేసి సంఖ్య గల బేసి సంఖ్యలు ఎన్ని ఉన్నాయి?
8 4 3 9 2 5 6 8 5 2 7 3 4 6 8 7 9 2 1 4 8 9 3
ఎ) నాలుగు బి) మూడు సి) రెండు డి) ఏమీలేవు

14. ఇంటర్వ్యూ నిర్వహించడానికి మేనేజింగ్ డైరెక్టర్ గం. 11.00 కంటే 15 ని.లు ముందుగా వచ్చారు. ఈయన చైర్మన్ కంటే 25ని.లు ముందు వచ్చారు. చైర్మన్ ఇంటర్వ్యూ సమయం కంటే 20 నిలు ముందు వచ్చారు. అయితే ఇంటర్వ్యూని ఎప్పుడు నిర్వహించాలనుకొన్నారు?
ఎ) గం. 11.00 ని. బి) గం. 11.30 ని. సి) గం. 11.15 ని. డి) ఏదీకాదు

15. కింది పదాలను నిఘంటువు ప్రకారం అమర్చిన తరవాత మధ్యలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Mobile 2. Master 3. Manner 4. Market 5. Minister
ఎ) Master బి) Minister సి) Market డి) Mobile

16. అపసవ్యదిశ వర్ణమాల ప్రకారం కుడి నుంచి 12 వ అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరం?
ఎ) P బి) R సి) Q డి) J

17. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను సవ్య దిశలో రాసి రెండో సగం అక్షరాలను అపసవ్య దిశలో రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల ఆరో కుడి అక్షరం?
ఎ) Z బి) Y సి) X డి) W

18. సవ్యదిశ వర్ణమాలలో కుడి ఆరో అక్షరం నుంచి పది అక్షరాలను అపసవ్యదిశలో రాసి మిగిలిన అక్షరాలను యథాతథంగా రాశారు. దీని ప్రకారం ఎడమ నుంచి పదో అక్షరానికి గల నాలుగో కుడి అక్షరం?
ఎ) U బి) R సి) T డి) S

19. 1956 ఆగస్టు 2న ఏవారమవుతుంది?
ఎ) శుక్రవారం బి) శనివారం సి) గురువారం డి) బుధవారం

20. ఈ రోజు ఆగస్టు 19 గురువారం. ఇది లీపు సంవత్సరమయితే మూడేళ్ల క్రితం ఇదే తేదీకి ఏ వారం వస్తుంది?
ఎ) ఆదివారం బి) శనివారం సి) సోమవారం డి) బుధవారం

21. 2001 జనవరి 1 శుక్రవారం అయితే తదుపరి వచ్చే ఏ సంవత్సరంలో జనవరి 1 శుక్రవారమవుతుంది?
ఎ) 2001 బి) 2007 సి) 2008 డి) ఏదీకాదు

22. ఈ రోజు నవంబరు 14 గురువారం. ఇది లీపు సంవత్సరం. అయితే అయిదేళ్ల తరవాత ఇదే తేదీకి ఏ వారమొస్తుంది?
ఎ) బుధవారం బి) మంగళవారం సి) గురువారం డి) ఏదీకాదు

23. గడియారంలో సమయం గం.1.30ని. అయితే నిముషాల ముల్లు, గంటల ముల్లు మధ్య కోణం?
ఎ) 180° బి) 120° సి) 135° డి) 140°

24. విక్రం 50 మీ ఉత్తరానికి నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 40 మీ నడిచాడు. మరల కుడివైపునకు తిరిగి 35 మీ నడచిన తరవాత కుడివైపునకు తిరిగి 25 మీ నడిచాడు. చివరగా ఎడమవైపునకు తిరిగి 15 మీ నడిచాడు. అయితే ప్రస్తుతం విక్రం బయలుదేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 15 మీ తూర్పు బి) 15 మీ పడమర సి) 15 మీ ఉత్తరం డి) 15మీ దక్షిణం

25. గడియారంలో సమయం గం.12.00 అయింది. గంటల ముల్లు తూర్పును చూపిస్తోందనుకొంటే గం3.30నిల సమయంలో నిముషాల ముల్లు ఏ దిక్కును సూచిస్తోంది?
ఎ) తూర్పు బి) ఉత్తరం సి) దక్షిణం డి) పడమర

26 - 30

A, B లు భార్యాభర్తలు. X, Y లు సోదరులు. A కుమార్తె K. Y తల్లి B. M తండ్రి Y. Z కుమార్తె M. F భార్య K. T కుమారుడు A. K కుమారుడు N. పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి?

26. T కి B ఏమవుతారు?
ఎ) కోడలు బి) అత్తగారు సి) మామగారు డి) ఏదీకాదు

27. M కి K ఏమవుతారు?
ఎ) మేనల్లుడు బి) మేనత్త సి) మేనమామ డి) మేనకోడలు

28. Z కి A ఏమవుతారు?
ఎ) అత్తగారు బి) కోడలు సి) అల్లుడు డి) మామగారు

29. X కి N ఏమవుతారు?
ఎ) మేనకోడలు బి) మేనమామ సి) మేనల్లుడు డి) మేనత్త

30. B కి F ఏమవుతారు?
ఎ) అల్లుడు బి) కోడలు సి) మేనల్లుడు డి) మేనకోడలు

31 - 35

1. ఒక కళాశాలలో A, B, C, D, E, F, G, H, I, J అనే పది పరీక్షలను వారం రోజుల్లో నిర్వహించదలిచారు. ఆదివారం సెలవు. ప్రతి రోజు ఒకటి/ రెండు పరీక్షలు జరుగుతాయి.
2. B పరీక్షతోపాటు మరో పరీక్ష ఉంటుంది. కాని గురువారం కాదు.
3. A తో పరీక్షలన్నీ మంగళవారం మొదలౌతాయి
4. చివరి రోజు, శుక్రవారంనాడు ఒక పరీక్ష మాత్రమే ఉంటుంది. శుక్రవారం నాడు J పరీక్ష నిర్వహిస్తారు.
5. H పరీక్ష, D తరవాత ఉంటుంది. D పరీక్ష, F తరవాత ఉంటుంది.
6. చివరి రోజున E పరీక్ష ఉంటుంది. J పరీక్ష తరవాతి రోజు G, సెలవు రోజుకి ముందు రోజు I పరీక్ష ఉంటాయి. ఈ సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

31. సెలవు రోజుకి ముందు నిర్వహించే పరీక్షలు?
ఎ) D, B బి) G, I సి) H, C డి) ఏదీకాదు

32. H పరీక్ష రోజున ఉన్న మరో పరీక్ష?
ఎ) B బి) F సి) C డి) ఏదీకాదు

33. బుధవారం రోజున ఉన్న పరీక్ష?
ఎ) C, H బి) B, D సి) G, I డి) ఏదీకాదు

34. C పరీక్ష తరవాతి రోజు ఉండే పరీక్ష?
ఎ) E బి) F సి) J డి) ఏదీకాదు

35. మొదటి రోజు జరిగే పరీక్షలు?
ఎ) A, F బి) C, H సి) G, I డి) D, B

36. వినయ్ పడమరకు 80 మీ నడచిన తరవాత ఎడమవైపునకు తిరిగి 30 మీ నడిచాడు. మరల ఎడమకు తిరిగి 20 మీ నడిచాడు. చివరగా ఉత్తరానికి 110 మీ నడిచాడు. అయితే ఇప్పుడు వినయ్ బయలు దేరిన స్థానం నుంచి ఎంత దూరంలో ఏ దిశలో ఉన్నాడు?
ఎ) 100 మీ నైరుతి బి) 100 మీ వాయవ్యం సి) 100 మీ ఈశాన్యం డి) 100 మీ ఆగ్నేయం

37 - 38

కింది పదాలకు అర్థవంతమైన రీతిలో సరైన క్రమాన్ని meaningful sequence of order తెలపండి

37. 1. Walls 2. Windows 3. Foundation 4. Roof 5. Room 6. Floor
ఎ) 3, 2, 5, 4, 1, 6 బి) 3, 1, 2, 4, 6, 5 సి) 3, 1, 2, 6, 4, 5 డి) 3, 1, 2, 4, 5, 6

38. 1. Rain 2. Rainbow 3. Child 4. Sun 5. Happy
ఎ) 1, 4, 2, 3, 5 బి) 1, 2, 3, 4, 5 సి) 1, 2, 4, 5, 3 డి) 1, 3, 4, 2, 3

సమాధానాలు

1) డి	7) ఎ	13) ఎ	19) సి	26) ఎ	33) బి
2) ఎ	8) సి	14) బి	20) ఎ	27) బి	34) సి
3) సి	9) బి	15) ఎ	21) బి	28) డి	35) ఎ
4) ఎ	10) ఎ	16) సి	22) ఎ	29) సి	36) బి
5) బి	11) సి	17) బి	23) సి	30) ఎ	37) బి
6) సి	12) బి	18) డి	24) ఎ	31) బి	38) ఎ
			25) డి	32) సి	

ఉద్యోగాలు

టిఎస్‌సిఎబి

తెలంగాణ స్టేట్ కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ లిమిటెడ్ (టీఎస్‌సిఏబి)- ఆర్‌బిఐ/ నాబార్డ్ సహకారంతో కింది అయిదు డిసిసిబి బ్యాంకుల్లో చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.

డిసిసిబి బ్యాంకులు: హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ఖమ్మం, వరంగల్.

వయసు: 55 ఏళ్ల మించరాదు

అర్హత: పీజీ/ సీఏ/ డిగ్రీ + సిఏఐఐబి/ డిబిఎఫ్/ డిప్లొమా(కో ఆపరేటివ్ బిజినెస్ మేనేజ్‌మెంట్)/ పీజీడిసిఆర్‌ఎస్ పూర్తిచేసి ఉండాలి. బ్యాంకింగ్ రంగంలో కనీసం ఎనిమిదేళ్ల మిడిల్/ సీనియర్ మేనేజ్‌మెంట్ కేడర్‌లో పనిచేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.500

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తుఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు డౌన్‌లోడింగ్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 7

చిరునామా: Managing Director, TSCAB, Head Office, Troop Bazar, Hyderabad- 500001

వెబ్‌సైట్: www.tscab.org

స్కాలర్‌షిప్

టైమ్-క్యాట్ మాక్ టెస్ట్

మేనేజ్‌మెంట్ ఎంట్రెన్స్ టెస్ట్‌లకు శిక్షణ ఇచ్చే ప్రముఖ సంస్థ 'టైమ్' క్యాట్ ఔత్సాహికుల కోసం దేశ వ్యాప్తంగా ఆగస్టు 13న ఆల్ ఇండియా ఫ్రీ మాక్ టెస్ట్‌ను నిర్వహించనుంది. ఇన్విజిలేటెడ్, నాన్ ఇన్విజిలేటెడ్ పద్ధతుల్లో ఈ మాక్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్ట్‌లో చక్కని ప్రతిభ చూపిన వారికి 2017/18 క్యాట్ క్లాస్ రూమ్ ప్రోగ్రామ్, టెస్ట్ సిరీస్‌లపై ఫీజులో రాయితీ ఇస్తారు. అయితే ఈ అవకాశం ఇన్విజిలేటెడ్ మోడ్‌ను ఎంపిక చేసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుంది. రియల్ టైమ్ ఎగ్జామ్ ఎక్స్‌పీరియెన్స్ కల్పించేలా ఈ మాక్ టెస్ట్‌ను రూపొందించినట్లు టైమ్ క్యాట్ కోర్స్ డైరెక్టర్ రామనాథ్ కనకదండి తెలిపారు.

రిజిస్ట్రేషన్ లింక్: http://www.time4education.com/local/articlecms/page.php?id=1030

వెబ్‌సైట్: www.time4education.com

మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?

మానవ శరీరం

1. మానవ శరీరంలోని అతిపెద్ద గ్రంథి ఏది?
ఎ) అవటు గ్రంథి బి) క్లోమ గ్రంథి
సి) కాలేయం డి) పీయూష గ్రంథి
2. మానవ దేహంలోని అతి పెద్ద అవయవం ఏది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) అవటు గ్రంథి డి) గుండె
3. మానవ శరీరంలోని అంతర్గత అవయవాల్లో పెద్దది?
ఎ) కాలేయం బి) చర్మం
సి) గుండె డి) పీయూష గ్రంథి
4. మానవ దేహంలో యూరియా సంశ్లేషణ జరిగే ప్రదేశం?
ఎ) మూత్రపిండాలు బి) ప్లీహం
సి) క్లోమం డి) కాలేయం
5. మానవ శరీరంలో పొడవైన ఎముక ఏది?
ఎ) స్టెపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
6. మానవ శరీరంలోని చిన్న ఎముక ఏది?
ఎ) స్టపిస్ బి) ఫిమర్ సి) టిబియ డి) టార్సస్
7. వయోజన మానవునిలో ఉండే మొత్తం ఎముకలెన్ని?
ఎ) 180 బి) 306 సి) 156 డి) 206
8. మానవునిలో ఉండే పక్కటెముకల సంఖ్య?
ఎ) 33 బి) 26 సి) 12 జతలు డి) 14
9. వయోజన మానవుని వెన్నువముకలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 33 బి) 26 సి) 22 డి) 14
10. మానవుని కపాలంలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 22 బి) 14 సి) 8 డి) 18
11. మానవుని పుర్రెలో ఎన్ని ఎముకలుంటాయి?
ఎ) 14 బి) 8 సి) 22 డి) 26
12. మానవుని ముఖ భాగంలో ఉండే ఎముకలు ఎన్ని?
ఎ) 14 బి) 22 సి) 8 డి) 30
13. మానవ శరీరంలోని థర్మోస్టాట్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైమస్ బి) కాలేయం
సి) హైపోథాలమస్ డి) ప్లీహం
14. మానవ శరీరంలో రక్తనిధి అని దేన్ని పిలుస్తారు?
ఎ) కాలేయం బి) ప్లీహం సి) గుండె డి) ఎముక
15. ఎర్రరక్త కణాల శ్మశానవాటిక అని దేన్ని అంటారు?
ఎ) ఎముక బి) గుండె సి) కాలేయం డి) ప్లీహం
16. మెదడులోని ఏ భాగాన్ని ఆల్కహాల్ ప్రభావితం చేస్తుంది?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
17. జ్ఞాపకశక్తిని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) మస్తిష్కం బి) అనుమస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) హైపోథాలమస్
18. కోపాన్ని నియంత్రించే మెదడులోని భాగం?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథాలమస్
సి) అనుమస్తిష్కం డి) మస్తిష్కం
19. మెదడులోని ఏ భాగాన్ని అనుమస్తిష్కం అని అంటారు?
ఎ) ముందు భాగం బి) మధ్య భాగం
సి) వెనుక భాగం డి) హైపోథాలమస్
19. పోరాట, పలాయన హార్మోన్ అని దేన్ని పిలుస్తారు?
ఎ) థైరాక్సిన్ బి) ఎపినెఫ్రిన్
సి) పారాథైరాక్సిన్ డి) ఇన్సులిన్
21. మాస్టర్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) క్లోమ గ్రంథి డి) అధివృక్క గ్రంథి



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

పోటీ పరీక్షల ప్రత్యేకం - బయాలజీ

22. ఆడమ్స్ ఆపిల్ గ్రంథి అని దేన్ని పిలుస్తారు?
ఎ) అవటు గ్రంథి(థైరాయిడ్) బి) పీయూష గ్రంథి
సి) అధివృక్క గ్రంథి డి) క్లోమం
23. కింది వాటిలో మిశ్రమ గ్రంథి ఏది?
ఎ) క్లోమం బి) కాలేయం సి) థైమస్ డి) పైవన్నీ
24. మూత్రపిండాలపై ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) క్లోమం
సి) అధివృక్క గ్రంథి డి) అవటు గ్రంథి
25. ఇన్సులిన్ హార్మోన్‌ను స్రవించే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) ప్లీహం డి) పీయూష గ్రంథి
26. మరుగుజ్జుల్లో తక్కువగా ఉండే హార్మోన్ ఏది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పెరుగుదల హార్మోన్ డి) పైవన్నీ
27. 'క్రెటినిజం' వ్యాధి ఉన్న పిల్లల్లో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) థైరాక్సిన్ బి) ఇన్సులిన్
సి) వాసోప్రెసిన్ డి) ఎపినెఫ్రిన్
28. ప్రసవ సమయంలో ఉత్పత్తి అయ్యే హార్మోన్ ఏది?
ఎ) ఆక్సిటోసిన్ బి) ప్రొజెస్టిరాన్
సి) ప్రోలాక్టిన్ డి) ఈస్ట్రోజన్
29. రక్తంలో ఉండే పాస్ఫేట్ల స్థాయిని నియంత్రించే గ్రంథి?
ఎ) అవటు గ్రంథి బి) పార్శ్వ అవటు గ్రంథి
సి) పీయూష గ్రంథి డి) క్లోమ గ్రంథి
30. ఉరఃకుహరంలో ఉండే గ్రంథి?
ఎ) థైమస్ బి) పీయూష గ్రంథి
సి) అవటు గ్రంథి డి) ఏదీకాదు
31. పేస్ మేకర్ ఏ అవయవానికి సంబంధించింది?
ఎ) గుండె బి) మూత్రపిండం
సి) కాలేయం డి) మెదడు
32. లింఫోసైట్ కణాలను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) క్లోమం బి) కాలేయం
సి) థైమస్ డి) జఠర గ్రంథి
33. లాలాజల గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) టైలిన్
34. జఠర గ్రంథులు స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) పెప్సిన్ సి) లైపేజ్ డి) అమైలేజ్
35. ఎంజైములు, హార్మోన్‌లను ఉత్పత్తి చేసే గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) కాలేయం
సి) క్లోమం డి) జఠర గ్రంథి
36. క్లోమ గ్రంథి స్రవించే ఎంజైమ్ ఏది?
ఎ) ట్రిప్సిన్ బి) లైపేజ్ సి) అమైలేజ్ డి) పైవన్నీ
37. డయాబెటిస్ ఇన్ సిపిడస్ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ తక్కువగా ఉంటుంది?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) వాసోప్రెసిన్ డి) గ్లూకగాన్
38. టిటనీ వ్యాధి ఉన్నవారిలో ఏ హార్మోన్ లోపిస్తుంది?
ఎ) పారాథైరాక్సిన్ బి) థైరాక్సిన్
సి) ప్రోలాక్టిన్ డి) ఇన్సులిన్
39. మెదడులోని ఏ భాగాన్ని చిన్న మెదడు అని అంటారు?
ఎ) మస్తిష్కం
బి) అనుమస్తిష్కం
సి) హైపోథాలమస్
డి) ద్వారగోర్థం



40. వ్యాధికారక బ్యాక్టీరియాను చంపే రక్తకణాలు?
ఎ) రక్త ఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) తెల్లరక్త కణాలు డి) పైవన్నీ
41. వయోజన మానవుని శ్వాసక్రియ రేటు?
ఎ) 32 బి) 18 సి) 72 డి) 10
42. మెదడు : మెనింజెస్ :: ఊపిరితిత్తులు : ....
ఎ) వాయుగోణులు బి) క్షయ
సి) ప్లూరా డి) వృక్కాలు
43. హిమోసైటోమీటర్‌ను దేని కోసం ఉపయోగిస్తారు?
ఎ) రక్త పీడనం కొలిచేందుకు
బి) రక్తకణాలను లెక్కించేందుకు
సి) రక్తాన్ని శుద్ధి చేయడం కోసం
డి) గుండె పనితీరు తెలుసుకోవడం కోసం
44. ఎర్రరక్త కణం సగటు జీవితకాలం ఎన్ని రోజులు?
ఎ) 180 బి) 90 సి) 120 డి) 13
45. మానవునిలో ఉండే జ్ఞానదంతాలు ఎన్ని?
ఎ) 4 బి) 2 సి) 8 డి) 6
46. కింది ఏ జంతువులో రథనికలు క్షీణించి ఉంటాయి?
ఎ) పులి బి) గేదె సి) కుక్క డి) ఏదీకాదు
47. మానవ శరీరంలోని అతిచిన్న కణం?
ఎ) అండం బి) నాడీకణం
సి) ఎర్రరక్తకణం డి) శుక్రకణం
48. ఏ అవయవం పనిచేయనప్పుడు డయాలసిస్ చేస్తారు?
ఎ) గుండె బి) ఊపిరితిత్తులు
సి) మూత్రపిండాలు డి) కాలేయం
49. పైత్య రసాన్ని స్రవించే గ్రంథి ఏది?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) థైమస్ డి) ప్లీహం



50. కింది వాటిలో జ్ఞానేంద్రియం కానిది?
ఎ) చర్మం బి) కన్ను సి) నాలుక డి) ఉండుకం
51. ఫారన్ హీట్ డిగ్రీల్లో మానవుని సాధారణ ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 37 బి) 72 సి) 98.4 డి) 104
52. ఎలర్జీ ఉన్న వ్యక్తి రక్తంలో ఏ కణాలు పెరుగుతాయి?
ఎ) రక్తఫలకికలు బి) ఎర్రరక్త కణాలు
సి) ఇసినోఫిల్స్ డి) లింఫోసైట్లు
53. ఆరోగ్యవంతుడైన మానవుని నాడీ పీడనం ఎంత?
ఎ) 72 బి) 120 సి) 40 డి) 18
54. బ్లడ్ బ్యాంకుల్లో రక్తాన్ని నిల్వ చేసేందుకు రక్తంలో కలిపే పదార్థం?
ఎ) సోడియం క్లోరైడ్ బి) సోడియం సిట్రేట్
సి) అమ్మోనియం క్లోరైడ్ డి) పైవన్నీ
55. మానవ గర్భావధి కాలం?
ఎ) 360 రోజులు బి) 270 రోజులు
సి) 180 రోజులు డి) 240 రోజులు

సమాధానాలు

1) సి	9) బి	17) ఎ	27) ఎ	37) సి	47) డి
2) బి	10) సి	18) ఎ	28) ఎ	38) ఎ	48) సి
3) ఎ	11) సి	19) సి	29) బి	39) బి	49) ఎ
4) డి	12) ఎ	20) బి	30) ఎ	40) సి	50)డి
5) బి	13) సి	21) ఎ	31) ఎ	41) బి	51) సి
6) ఎ	14) బి	22) ఎ	32) సి	42) సి	52) సి
7) డి	15) డి	23) ఎ	33) డి	43) బి	53) సి
8) సి	16) డి	24) సి	34) బి	44) సి	54) బి
		25) ఎ	35) సి	45) ఎ	55) బి
		26) సి	36) డి	46) బి	

JOBS ఉద్యోగాలు

పిజెటిఎస్ఎయు

హైదరాబాద్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చరల్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్(ఎస్సీ& ఎస్టీ బ్యాక్‌లాగ్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 18
విభాగాలవారీ ఖాళీలు: అగ్రికల్చర్ 10, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ 5, హోం సైన్స్ 3
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.pjtsau.ac.in

ఐటిబిపి

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి)- **సబ్ ఇన్‌స్పెక్టర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21 (మహిళలకు 3, పురుషులకు 18)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 22
వెబ్‌సైట్: www.recruitment.iitbpolice.nic.in
www.itbpolice.nic.in

విఎస్ఎస్‌సి

ఇస్రో ఆధ్వర్యంలోని విక్రం సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)- **టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.
మొత్తం ఖాళీలు: 158
విభాగాలవారీ ఖాళీలు: ఆటొమొబైల్ 8, కెమికల్ 25, సివిల్ 8, కంప్యూటర్ సైన్స్ 15, ఎలక్ట్రికల్ 10, ఎలక్ట్రానిక్స్ 40, ఇన్‌స్ట్రుమెంట్ టెక్నాలజీ 6, మెకానికల్ 46
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
అర్హత: 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మూడేళ్ల డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. అయితే 2015 ఏప్రిల్ తరవాత డిప్లొమా పూర్తిచేసినవారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు. శాండ్‌విచ్ డిప్లొమాస్/ ప్రైవేట్ డిప్లొమాస్/ షార్ట్ టర్మ్ కోర్సులు/ సర్టిఫికెట్ కోర్సులను పరిగణనలోకి తీసుకోరు.
వయసు: ఇంటర్వ్యూ నాటికి 30 ఏళ్లు మించరాదు
స్టయిపెండ్: నెలకు రూ.3542
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా **ఇంటర్వ్యూ:** ఆగస్టు 19
వేదిక: Govt.polytechnic College, kalamassery, Ernakulam District, Kerala
ఆసక్తిగల అభ్యర్థులు ముందుగా www.mhrdnats.gov.in/ www.sdcentre.org వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.vssc.gov.in/VSSC V4/images/

కొచ్చిన్ షిప్‌యార్డ్

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్- **గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
గ్రాడ్యుయేట్ అప్రెంటిస్ **ఖాళీలు:** 72
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 12, మెకానికల్ 27, ఎలక్ట్రానిక్స్ 6, సివిల్ 12, కంప్యూటర్ సైన్స్/ కంప్యూటర్ అప్లికేషన్స్/ ఐటి 8, సేఫ్టీ 3, మెరైన్ 2, నేవల్ ఆర్కిటెక్చర్ & షిప్ బిల్డింగ్ 2
అర్హత: సంబంధిత విభాగంలో బిఇ/ బిటెక్ పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.8,000
టెక్నీషియన్ అప్రెంటిస్ **ఖాళీలు:** 100
విభాగాలవారీ ఖాళీలు: ఎలక్ట్రికల్ 22, మెకానికల్ 28, ఎలక్ట్రానిక్స్ 8, ఇన్‌స్ట్రుమెంటేషన్ 7, సివిల్ 9, కంప్యూటర్ 6, కమర్షియల్ ప్రాక్టీస్ 20
అర్హత: సంబంధిత విభాగంలో డిప్లొమా పూర్తిచేసి ఉండాలి.
ట్రైనింగ్ వ్యవధి: ఏడాది
స్టయిపెండ్: నెలకు రూ.7,000
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.cochinshipyard.com/ career/ Notification

ప్రతి అర్జీకీ పరిష్కారం

పుల్లలచెరువు : సమస్యలపై ప్రజలు ఇచ్చే ప్రతి అర్జీకి పరిష్కారం చూపిస్తామని తహసీల్దార్ ఎం.రవికుమార్ శుక్రవారం తెలిపారు. ప్రధానంగా భూముల ఆన్‌లైన్, రేషన్‌కార్డు, గ్యాస్, పింఛన్లు, జాబ్‌కార్డులు, ఉపాధి పనుల సమస్యలపై ఆన్‌లైను మీకోసం, కలెక్టరేట్‌లో ఇచ్చిన అర్జీలను పరిష్కరిస్తామన్నారు. ఆన్‌లైన్ ద్వారా 42 అర్జీలు, కలెక్టరేట్‌లో 36 అర్జీలు వచ్చాయని తెలిపారు. వీటిలో మూడు అర్జీలు తిరస్కరించామని, మిగతావి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలో రూ.25 చెల్లించి పాసుబుక్ పొందవచ్చని తహసీల్దార్ తెలిపారు.

సప్లై చానల్‌కు అడ్డుకట్ట

- చెరువుకు చేరని నీరు
- రూ.7 లక్షల నిధుల దుర్వినియోగం
- పట్టించుకోని అధికారులు


తాటి వరన్న చెరువు సప్లై చానల్‌కు వేసిన అడ్డుకట్ట

పుల్లలచెరువు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కోట్లాది రూపాయలు ఖర్చు చేసి నీరు ప్రగతి పథకం ద్వారా చెరువులకు నీరు చేర్చి భూగర్భ జలాలు పెంచేందుకు కృషి చేస్తుంటే మరో వైపు చెరువుకు నీరు చేరుతున్న సప్లై చానల్‌కు అడ్డుకట్ట వేసినా అధికారులకు మాత్రం కనిపించని సంఘటన పుల్లలచెరువులో జరిగింది. మండల కేంద్రమైన పుల్లలచెరువు తాటివీరన్న చెరువుకు నీరు చేరేందుకు గతంలో రూ.4 లక్షలు, గత సంవత్సరం రూ.3 లక్షలతో సప్లై చానల్ పనులు చేయించారు. పుల్లలచెరువుకు చెందిన కొందరు పొలానికి వెళ్ళేందుకు దారి లేదని సప్లై చానల్‌ను పూడ్చి వేశారు. దీంతో ఇటీవల పుల్లలచెరువు పరిసర ప్రాంతాల్లో వర్షం కురిసినప్పటికీ వీరన్న చెరువుకు చుక్క నీరు కూడా చేరలేదు. సప్లై చానల్‌కు అడ్డుకట్ట వేయడంతో నీరు అంతా పొలాల్లోకి చేరి వృథాగా పోయింది. పుల్లలచెరువు-ఎర్రగొండపాలెం ప్రధాన రోడ్డు పక్కన వున్న సప్లై చానల్ పూడ్చి వేసిన ఘటన కళ్లకు కనిపిస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టదన్నట్లు వ్యవహరిస్తున్నారు. వీరన్న చెరువుకు నీరు చేరకపోవడంతో బోర్లలో నీరు రాక తాగు నీటి కష్టాలను పడుతున్నామని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సప్లై చానల్‌కు వేసిన అడ్డుకట్టను తొలగించాలని కోరుతున్నారు.


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

వైభవంగా వరలక్ష్మి వ్రతం

త్రిపురాంతకం: శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో పొంగళ్ళు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా చిన మస్తాదేవికి ప్రత్యేక పూజలు, బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి అర్చనలు, కుంకుమ పూజలు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణంలో క్యూలైనులో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాదుశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

జెండా పండుగలో పాల్గొనాలి

త్రిపురాంతకం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈనెల 15న ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించే జెండా పండుగలో మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, అనధికారులు, ప్రజలు పాల్గొనాలని ఎంపీడీవో కె.మాణిక్యరావు కోరారు.

రేపు ప్రతిభా పోటీలు

పెద్ద దోర్నాల: లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో ఈ నెల 13వ తేదీన విద్యార్థులకు ప్రతిభా పోటీలు నిర్వహిస్తున్నట్లు హరేకృష్ణ సంస్థ నిర్వాహకులు నిమయ్‌దాసు శుక్రవార ప్రకటనలో తెలిపారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా హరే కృష్ణ సంస్థ ఆధ్వర్యంలో 1 నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు భగవద్గీత శ్లోకాలు, డ్రాయింగ్ పోటీలు ఉదయం 10 నుంచి ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. సమాచారం కోసం 8919210189 నెంబరును సంప్రదించాలని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెద్దారవీడు: రాజంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయంలో 2017-18 విద్యా సంవత్సరానికి గాను 1 నుంచి 5వ తరగతి వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ తెలిపారు.

సామూహిక సీమంతాలు

పెద్దారవీడు: సిద్దినాయుడుపల్లి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంగన్‌వాడీ సూపర్ వైజర్ ఐబీఎన్ కృష్ణవేణి పాల్గొని మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యతను తల్లులు పుట్టిన వెంటనే బిడ్డలకు ముర్రుపాలు తాపించాలన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

మోస్తరు వాన

పెద్దారవీడు: పలు గ్రామాలలో శుక్రవారం ఒక మోస్తారు వర్షం కురిసింది. పుచ్చకాయలపల్లి, కొత్తపల్లి, దేవరాజుగట్టు, ప్రగళ్లపాడు, బద్వీడు చెర్లోపల్లి, శివాపురం తదితర గ్రామాలలో వర్షం కురిసింది. ఈ వర్షంతో చెరువులు నిండకపోయినప్పటికీ లేత దశలో ఎండుతున్న సజ్జ, కంది, పత్తి పంటలకు మే లు చేకూరుతుందని రైతులు అంటున్నారు.

రెండు వ్యాధులకు ఒకే టీకా


చైతన్య హైస్కూల్‌లో చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్య సిబ్బంది

ఎర్రగొండపాలెంరూరల్ : తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఎంఆర్ టీకాల కార్యక్రమం చైతన్య హైస్కూల్‌లో నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ టీకాలు వేశారు. అంగన్ వాడీలు, పాఠశాలలు, వార్డులు గ్రామాలలో టీకాలు పిల్లలందరికీ వేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు చేదూరి రవికుమార్, వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, ఏఎన్ఎం పాల్గొన్నారు.


ఎంఈవోకు బదిలీ పత్రాలు అందజేస్తున్న టీచర్లు

విద్యాభివృద్ధికి కృషి చేయాలి

పెద్ద దోర్నాల: విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈవో మస్తాన్ నాయక్ అన్నారు. ఎంఈవో కార్యాలయంలో బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు తమ బదిలీ పత్రాలను శుక్రవారం ఎంఈవోకు అందజేశారు. మండలంలో 37 మంది ఉపాధ్యాయులు ఇతర ప్రాంతాలకు వెళ్లగా ఇతర ప్రాంతాల నుంచి 39 మంది ఉపాధ్యాయు లు మండలానికి వచ్చారు. ఇంకా స్కూల్ అసిస్టెంట్, 3 ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నట్లు ఆయన తెలిపారు. పాఠశాలల బలోపేతానికి నూతన ఉపాధ్యాయులు పాటుపడాలని ఎంఈవో సూచించారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి


మాట్లాడుతున్న శ్రీనివాస్

పెద్ద దోర్నాల: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మూడేళ్ల వరుస కరువులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఎటువంటి సహాయక చర్యలు చేపట్టకపోవటం దారుణమని అన్నారు. రైతు సంఘం నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 3వ విడత రుణ మాఫీ నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి వెంకటేశ్వరాచారి, డీహెచ్‌పీఎస్ అధ్యక్షుడు తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువు పరిరక్షణ అందరి బాధ్యత

- ఆరవ అదనపు జిల్లా జడ్జి రామకృష్ణ


మాట్లాడుతున్న జిల్లా జడ్జి రామకృష్ణ

మార్కాపురంవన్‌టౌన్: అలనాటి పాలకులు, రాజులు ప్రజల సంక్షేమం కోరి ఏర్పాటు చేసిన చెరువులు, కుంటలు పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని ఆరవ అదనపు జిల్లా జడ్జి జి.రామకృష్ణ అన్నారు. ఎస్సీ, బీసీ కాలనీలోని డ్వాక్రా బజారులో శుక్రవారం రాత్రి పర్యావరణ పరిరక్షణ మార్కాపురం చెరువు రక్షణపై సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మార్కాపురం చెరువు మురికి చెరువులా కాకుండా చూడాలని చెరువులో, సప్లయ్ చానల్‌లో చెత్తా చెదారం, వ్యర్థాలు, మలమూత్రాలు వదులుతూ ఊరిలోని మురుగు నీరు మొత్తం చెరువులో చేరుతుందన్నారు. ఇది మంచి పద్ధతి కాదని ప్రజలు, పాలకులు ఆలోచించి చెరువు పరిరక్షణలో తమవంతు సహాయం అందించాలన్నారు. హైదరాబాదులోని హుస్సేన్ సాగర్‌లా ఈ చెరువు మారకుండా చూసుకోవాలన్నారు. సప్లయ్ చానల్‌కు ఇరువైపులా ఉన్న ప్రజలు చెత్త వేస్తూ కలుషితం చేస్తున్నారని, వీటి ద్వారా దోమలు వ్యాపించి జ్వరాలు ప్రబలుతున్నాయన్నారు. చెరువు శుభ్రంగా ఉంచటంలో సంబంధిత శాఖలు బాధ్యత వహించాలన్నారు.

సామాజిక స్పృహతో తాము అనేక అంశాలు చేపడుతున్నామని చట్ట బద్ధంగా వ్యవహరిస్తున్నామన్నారు. బహిరంగ మల విసర్జనకు స్వస్తి పలికి మరుగుదొడ్లు నిర్మించుకోవాలన్నారు. 15వ వార్డు కౌన్సిలర్ కొప్పుల సంధ్యారాణి మాట్లాడుతూ వార్డులలో విద్యుత్ లైన్లు గృహాల మధ్య నుంచి వెళ్తున్నాయని వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని జడ్జి దృష్టికి తీసుకెళ్ళారు. విద్యుత్ ప్రమాదంలో శివసాయి ఎయిడెడ్ పాఠశాల వద్ద సాయికుమార్ అనే బాలుడు రెండు చేతులు కోల్పోయాడని తల్లిదండ్రులు జడ్జికి తెలిపారు. పరిహారం ఇవ్వాలని విద్యుత్ అధికారులకు జడ్జి సూచించారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్‌జడ్జి శ్రీనివాసులు, న్యాయవాదులు సయ్యద్ జావీద్ అన్వర్, వెలుగొండయ్య, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

మార్కాపురంవన్‌టౌన్: విద్యార్థులు అవినీతి నిర్మూలనలో తమవంతు కృషి చేయాలని ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నాగ శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఇంజనీరింగ్ కళాశాలలో క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రధాని పిలుపు మేకు దేశంలో జరిగే అవినీతి అక్రమాలపై ఇంజనీరింగ్ విద్యార్థులతో ముఖాముఖి చర్చ శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



అలంకరణలో జగదాంబ దేవి

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

మార్కాపురంవన్‌టౌన్: పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి మాతకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చన నిర్వహించారు. జగదాంబ మాతకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిశాలలో వాసవీ మాతకు వెండిచీరను అలంకరించి, పూజలు చేశారు. సత్యనారాయణ స్వామి ఆలయంలో రమాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మి వ్రతాలు ఆచరించి పూజలు నిర్వహించారు.

ముగిసిన ఆరాధనోత్సవాలు

గత నాలుగు రోజులుగా స్థానిక గురు రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహిస్తున్న రాఘవేంద్రుని ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ముగిసాయి. పూర్వారాధన, మధ్యారాధన, ఉత్తరారాధన, రథోత్సవం నిర్వహించిన అనంతరం శుక్రవారం రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు బిళిగిరి రాఘవేంద్రాచార్యులు సుప్రభాతసేవ, ఉత్సవరాయల పూజలు నిర్వహించారు. మహిళలు విష్ణు సహస్రనామ భజన గావించారు. బృందావన సేవా సమితి భక్తులకు అన్నదానం నిర్వహించింది. సేవా సమితి అధ్యక్షుడు కొత్త లక్ష్మీనారాయణ, కార్యదర్శి మొగిలి లక్ష్మి సుబ్బయ్య, కోశాధికారి ఇమ్మడిశెట్టి శ్రీనివాసమూర్తి పర్యవేక్షించారు.



గురు రాఘవేంద్రునికి ప్రత్యేక పూజలు

• సినిమాలు

మార్కాపురం

శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి
రాధాకృష్ణ - నక్షత్రం
సాయిబాలాజి - ఫిదా
విశ్వేశ్వర - లై
జగదీశ్వరి - జయజానకి నాయక
విజయ - నిన్ను కోరి


పొదిలి

వెంకటేశ్వర - లై
హరికృష్ణ - నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర - జయ జానకి నాయక

నిరుపయోగంగా నీటి పథకాలు

- ప్రజలకు తప్పని కష్టాలు
- కోట్ల నిధులు వృథా
- ఎండిన బోర్లు

తర్లుపాడు : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల దాహార్తి తీర్చేందుకు కోట్లాది రూపాయల నిధులతో వెచ్చించి నిర్మించిన తాగునీటి పథకాలు నిరుపయోగంగా మారాయి. దీంతో ప్రజలకు తాగునీటి తిప్పలు తప్పటం లేదు. ఏటా నిర్వహణ రూపంలో లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా ప్రజలకు ఫ్లోరిన్ నీరే శరణ్యంగా మారింది. లక్ష్మీపురం నుంచి కలుజువ్వలపాడులో పంప్‌హౌస్ ద్వారా సాగర్ జలాలు 16 గ్రామాలకు సరఫరా చేయాల్సి ఉంది. కానీ పైపులు మరమ్మతుల పేరుతో నీటి సరఫరా చేయకపోవటంతో ప్రజలకు ఫ్లోరిన్ నీరే శరణ్యమైంది. మండలంలోని కలుజువ్వలపాడు పంప్‌హౌస్ నుంచి మేకలవారిపల్లి, రాగసముద్రం, ఓబాయిపల్లి, లక్కక్కపల్లి, తుమ్మలచెరువు, సూరేపల్లి తదితర గ్రామాలకు సాగర్ జలాలు సరఫరా చేయాల్సి ఉంది. తుమ్మలచెరువు, సూరేపల్లికు గత రెండు సంవత్సరాల నుంచి సాగర్ జలాలు వచ్చిన దాఖలాలు లేవు. జగన్నాథపురానికి కూడా అరకొరగా మాత్రమే నీరు సరఫరా చేస్తున్నారు. ఇటీవల పైపుల మరమ్మతులు కావటంతో గ్రామాలకు నీరు అందక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. పీడబ్ల్యుఎస్ స్కీమ్ ద్వారా మీర్జపేట గుండ్లకమ్మ దగ్గర బోర్ల నుంచి గొల్లపల్లి, రోలుగుంపాడు, నాగెళ్ళముడుపు, పత్తేపురం, ఉమ్మారెడ్డిపల్లి, కొట్టాలపల్లి, తట్టాలపల్లి, చెన్నారెడ్డిపల్లి, మీర్జపేట గ్రామాల దాహార్తి తీర్చేందుకు 1995లో కోటి 50 లక్షల రూపాయలతో మంచినీటి పథకాన్ని ప్రారంభించారు. ఇటీవల బోర్లు కూడా ఎండిపోవటంతో ఆయా గ్రామాలకు నీటి సరఫరా అరకొరగా సాగుతోంది. దీంతో ప్రజలు ఫ్లోరిన్ నీరే శరణ్యమవుతుంది. మండలంలో గత సంవత్సరం నుంచి భూగర్భ జలాలు అడుగంటటంతో 12 గ్రామాలలోని బోర్లు ఒట్టిపోయాయి. దీంతో ట్యాంకర్ల ద్వారా నీటిసరఫరా చేస్తున్న నీటిపైనే ప్రజలు ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. గత 6 నెలల నుంచి తర్లుపాడుకు నీటి ట్యాంకు నిరుపయోగంగా మారింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైపులు మరమ్మతులు చేసి ప్రజలకు తాగునీటిని అందించాలని ప్రజలు కోరుతున్నారు.



నిరుపయోగంగా ఉన్న ఓవర్ హెడ్ ట్యాంక్

ఒకే టీకాతో రెండు వ్యాధులు దూరం



టీకా వేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో పద్మావతి

మార్కాపురంవన్‌టౌన్: తట్టు, పొంగు వ్యాధులను శాశ్వితంగా నివారించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న టీకా కార్యక్రమాన్ని సద్వినియోగించుకోవాలని, మీచిన్నారులకు వ్యాక్సిన్ వేయించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి కోరారు. భాష్యం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు కాశయ్య, భాను, భాష్యం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎండీ చాంద్ బాషా, ఇన్‌చార్జి హేమసుధ, సుశీల, వెంకటరెడ్డి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

జార్జి ఫార్మసీలో 100 శాతం సీట్లు భర్తీ

మార్కాపురం: స్థానిక జార్జి ఫార్మసీ కళాశాలలో కౌన్సెలింగ్ ద్వారా 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు జార్జి కళాశాలల కార్యదర్శి డాక్టర్ ఆదిమూలపు సతీష్ తెలిపారు. ప్రభుత్వం ద్వారా భర్తీ కావాల్సిన 70 సీట్లలో రెండు రోజుల్లో భర్తీ అయినట్లు తెలిపారు.

ఇన్‌చార్జి కమిషనర్‌గా మున్సిపల్ మేనేజర్

మార్కాపురంవన్‌టౌన్: స్థానిక మున్సిపల్ ఇన్‌చార్జి కమిషనర్‌గా మున్సిపల్ మేనేజర్ శ్రీనివాసరావు వ్యవహరించనున్నారు. కమిషనర్ షేక్ ఫజులుల్లా సెలవులపై వెళ్ళినందున అతనినినియమించారు.

పెంచిన ఇంటి పన్నులను తగ్గించాలి

పొదిలి : పంచాయతీ పరిధిలో ఇటీవల పెంచిన ఇంటిపన్నులను వెంటనే తగ్గించాలని సభ్యులు కోరారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ గంగవరపు దీప అధ్యక్షతన సమావేశంలో పంచాయతీ పరిధిలో ఇటీవల ఇంటిపన్నులు అధికంగా పెంచడంతో పేద ఉ ఇబ్బంది పడుతున్నారని ఈ విషయాన్ని ఆలోచించుకోవాలని తదితర సమస్యలపై ఈశ్వర్ రెడ్డి, తోట కాశిం కోరారు. సమావేశంలో ఈవో వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మారుతీరావు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో సమయపాలన పాటించాలి

మార్కాపురంవన్‌టౌన్: ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాలల్లో సమయపాలన పాటించాలని ఎంఈవో బి. రాందాస్ నాయక్ అన్నారు. ఎంఆర్‌సీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయులు సమావేశంలో మాట్లాడుతూ పాఠ్యాంశాలను సక్రమంగా బోధించాలని, మధ్యాహ్న భోజన పథకంలో ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించాలన్నారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలలో ప్రజాప్రతినిధులందరూ పాల్గొనాలని కోరారు.

బ్లడ్ బ్యాంక్ ఇన్‌చార్జికి సత్కారం

మార్కాపురంవన్‌టౌన్: ఎంపీడీవో కార్యాలయం వద్ద ఈ నెల 1న సేవా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో సహకారం అందించిన ఏపీఆర్ వైద్యశాల, బ్లడ్ బ్యాంకు ఇన్‌చార్జి కే ఎస్ దయానిధిని ఎంపీడీవో సాయికుమార్‌ను సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కేపీ ఏసు, డైరెక్టర్ కే.అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ఏనుగులు చాలా తెలివైనవి. వాటికి జ్ఞాపకశక్తి ఎక్కువ. మనుషుల్లానే వాటికీ భావోద్వేగాలుంటాయి. మనుషులతో చాలా స్నేహంగా ఉంటాయి. కానీ రోజు రోజుకూ వాటి సంఖ్య తగ్గిపోతోంది. దంతాల కోసం, శరీర భాగాల కోసం అమానుషంగా వాటిని కొందరు చంపేస్తున్నారు. అయినా ఆ భారీ జంతువులకు మనుషుల మీద కోపం రాలేదు. ఆకారం భారీగా ఉన్నా అందరితో ప్రేమగా మెదిలే ఏనుగులను కాపాడాలనే ఉద్దేశంతో 'ప్రపంచ ఏనుగుల దినోత్సవం' మొదలైంది.



ఏనుగమ్మ.. ఏనుగు

ఏనుగులు మనుషులతో ఇట్టే కలిసిపోతాయి. భారతీయ సంస్కృతిలోనూ ఏనుగులకు విశిష్ట స్థానం ఉంది. నాలుగు వేల సంవత్సరాల నుంచి మానవులతో మైత్రి కొనసాగిస్తున్న గజరాజులకు.. మానవుల వల్లే ప్రమాదం పొంచి ఉంది. గత పది సంవత్సరాల్లో ఏనుగుల సంఖ్య 62 శాతం తగ్గింది. ప్రతిరోజు దాదాపు 100కు పైగా ఏనుగులు చనిపోతున్నాయి. ఏనుగు మాంసం, శరీర భాగాలు, దంతాల కోసం వేటగాళ్లు వాటిని చంపుతున్నారు. ఇది ఇలానే కొనసాగితే మరో పదిహేను, ఇరవై సంవత్సరాల్లో ఏనుగులు అంతరించిపోతాయని అంటున్నారు పర్యావరణవేత్తలు. అరణ్యంలో దొరికిన అనాథ ఏనుగుల్ని 'టూరిజమ్ ఇండస్ట్రీ', 'సర్కస్', 'టూరిస్ట్ పార్కు'లకు విక్రయించడంతో పాటు, అడవుల సంఖ్య తగ్గడం వల్ల కూడా వీటి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఇది గమనించిన కెనడియన్ ఫిల్మ్‌మేకర్ ప్యాట్రిసియా సిమ్స్, 'థాయ్ లాండ్ రీ ఇంట్రడక్షన్ ఫౌండేషన్' సాయంతో ఆగస్టు 12న 'ప్రపంచ ఏనుగుల దినోత్సవా'న్ని జరుపుకోవాలని పిలుపునిచ్చాడు. ఏనుగులను కాపాడుకోవటం అందరి బాధ్యతంటూ సిమ్స్ అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నాడు.

రక్షించుకుందాం !

WORLD elephant DAY
August 12th

- అరణ్యాల్లో పోలీసుల సంఖ్య పెంచడం వల్ల వేటగాళ్ల నుంచి ఏనుగులను రక్షించుకోవచ్చు.
- గాయపడ్డ ఏనుగులకు ప్రత్యేక చికిత్సలను అందిస్తే, ఎన్నో ఏనుగులను కాపాడుకోవచ్చు.
- అనాథ ఏనుగులను టూరిజం ఇండస్ట్రీకి ఇవ్వకుండా ప్రత్యేక చట్టాలను రూపొందించడం ద్వారా కూడా వీటిని రక్షించుకోవచ్చు.
- ఏనుగుల శరీర భాగాలను స్మగ్లింగ్ చేస్తున్న వారికి కఠిన శిక్షలు విధించడం వల్ల కూడా గజరాజులను కాపాడుకోవచ్చు.



ఎన్నెన్నో ఏనుగులు

ఆసియా ఏనుగులు:

- ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏనుగుల్లో కేవలం పది శాతం మాత్రమే ఆసియా ఏనుగులున్నాయి. జన్యు వ్యత్యాసాల ఆధారంగా ఏనుగులను మూడు ఉప జాతులుగా విభజించారు. ఇవి ఇంచుమించు నాలుగు వేల నుంచి ఐదు వేల వరకు ఉన్నాయి.
- **శ్రీలంక ఏనుగు :** ఆసియా ఏనుగులన్నింటిలోనూ పెద్దది. ఇవి శ్రీలంకలో మాత్రమే ఉన్నాయి.
- **ఇండియన్ ఎలిఫెంట్ :** ఇవి భారత దేశం నుంచి ఇండోనేషియా వరకు విస్తరించి ఉన్నాయి. వీటి సంఖ్య దాదాపు 35 వేల వరకు ఉండొచ్చు.
- **సుమత్రా ఏనుగు :** ఇవి అన్నింటికన్నా చిన్న పరిమాణంలో ఉంటాయి.

ఆఫ్రికా ఏనుగులు :

- ఆఫ్రికా ఖండంలో 37 దేశాల్లో ఇవి విస్తరించి ఉన్నాయి.
- ఇవి ఆసియా ఏనుగులకంటే పెద్దవిగా ఉంటాయి. వీటి చెవులు చాలా విశాలంగా, చెవులు చూడటానికి ఆఫ్రికా ఖండం ఆకారంలో ఉండటం విశేషం.

టంగ్ ట్విస్టర్స్

1. I see a sea down by the seashore.But which sea do you see down by the seashore?
2. There those thousand thinkers were thinking where did those other three thieves go through.
3. Five frantic frogs fled from fifty fierce fishes.

నవ్వుల్ నవ్వుల్

తండ్రి : ఏరా! గౌరీ! ఆవుకి ఆ కళ్లద్దాలు ఎందుకు పెట్టావు రా?
గౌరి : ఈ రోజు పచ్చగడ్డి దొరకలేదు. అందుకే ఆవుకు ఎండుగడ్డి వేసి పచ్చ కళ్లద్దాలు పెట్టాను.
తండ్రి : !!!!!!!!!!!


సుత్తివేలు : అరేయ్! నువ్వు నిద్రపోయి లేచేసరికి నీకో కోటి రూపాయలు వచ్చాయనుకో! ఏం చేస్తావ్?
మిస్టర్ మేధావి : మళ్లీ పడుకుని ఇంకో కోటి రూపాయలు వస్తాయేమో చూస్తా!
సుత్తివేలు : !!!!!!!!!!!!!

రంగు వెయ్యండి




ఔనా!

- గోల్డెన్ ఈగల్ గంటకు 250 కిలో మీటర్ల వేగాన్ని కూడా అందుకోగలదు.
- ఇది ఆరు వేల అడుగుల ఎత్తు వరకు ఎగరగలదు.



చుక్కలు కలపండి




సూక్తి

మనిషికి వివేకాన్ని సంపాదించి పెట్టేవి అతనికి తగిలే ఎదురుదెబ్బలే.

చెప్పగలరా?

పదిలో ఉన్నాను కానీ గదిలో లేను
గర్వంలో ఉన్నాను కానీ సర్వంలో లేను
వాలులో ఉన్నాను కానీ వారులో లేను
అయితే నేనెవర్నో చెప్పగలరా?

దారి కనుక్కోండి



పదాలు గుర్తించండి

R	B	Z	B	V	S	W	W	H	K	F	C	T	Q	C
R	S	G	U	O	C	A	W	F	M	O	E	S	F	L
Y	H	M	T	N	K	T	V	X	R	O	B	I	N	K
W	O	Y	T	O	Q	G	R	E	E	N	Y	Q	W	Z
O	W	Z	E	C	T	T	O	X	T	L	A	Z	P	A
T	E	Y	R	L	I	K	R	O	E	V	H	M	W	Y
G	R	Z	F	E	P	D	J	Z	A	T	V	O	Y	K
A	S	D	L	A	Q	A	Y	S	P	P	B	A	G	T
R	I	M	Y	N	G	N	W	E	Y	N	L	J	V	B
D	K	W	K	I	S	D	T	S	I	Q	Y	D	L	L
E	P	A	Z	N	M	E	M	A	Y	F	A	I	W	O
N	G	N	V	G	V	L	R	S	B	I	E	S	H	S
U	L	I	O	Y	K	I	K	J	B	I	Y	T	Y	S
Z	Y	N	R	F	L	O	W	E	R	S	C	K	E	O
Y	Q	K	P	I	C	N	I	C	W	O	B	N	U	M

జంతర్‌మంతర్

1. కచిలు ▸ ....
2. రుపుమ ▸ ....
3. పిపులు ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. STEA ▸ ....
2. RHUS ▸ ....
3. SLEA ▸ ....

జవాబులు

చెప్పగలరా? : పగలు **జంతర్‌మంతర్ :** 1. చిలుక 2. మరుపు 3. పిలుపు **జంబ్లింగ్ వర్డ్స్ :** 1. EAST/SEAT 2. RUSH 3. SALE/ SEAL

'బార్లా' రెస్టారెంట్లు

అద్దంకి : జిల్లాలోని మద్యం వ్యాపారులు మళ్లీ రెచ్చిపోతున్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాలతో ఇటు ఎక్సైజ్, అటు పోలీసు అధికారులు 'బెల్ట్' తీయడంతో ఆదాయం కోల్పోయిన వ్యాపారులు ఆ లోటును భర్తీ చేసుకునేందుకు సరికొత్త పంథా అనుసరిస్తున్నారు. మద్యం షాపుల పక్కనే రెస్టారెంట్లు ఏర్పాటు చేసి వాటిలో నిబంధనలకు విరుద్ధంగా సిట్టింగ్‌లు వేయిస్తున్నారు. లూజు విక్రయాలు కూడా సాగిస్తున్నారు.

ప్రభుత్వం బార్ అండ్ రెస్టారెంట్‌లను పట్టణాలకే పరిమితం చేసింది. గ్రామీణ ప్రాంతాల్లో వీటికి అనుమతి లేదు. నిబంధనల మేరకు ప్రభుత్వం వైన్‌షాపులకు అనుబంధంగా ఇచ్చిన పర్మిట్ రూంలో మాత్రమే మద్యం తాగేందుకు అనుమతి ఉంది. అక్కడ ఎటువంటి ఆహార పదార్థాలు తినకూడదు. పర్మిట్‌రూంకు అనుమతి కోసం ప్రభుత్వానికి రూ. 5లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అద్దంకి ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆరు మండలాల్లో 33 లైసెన్స్‌డ్ మద్యం దుకాణాలకు ప్రభుత్వం అనుమతించింది. అందులో 28 మాత్రమే ప్రస్తుతం ప్రారంభమయ్యాయి. మార్టూరు పట్టణంలో మహిళల ఆందోళనలో ఐదు షాపులు ఇంకా తెరుచుకోలేదు. ఇప్పటి వరకూ నడుస్తున్న దుకాణాలన్నింటికీ పర్మిట్ రూంలు ఉన్నాయి. అయితే కొన్ని చోట్ల వాటిలో కూడా ఆహారపదార్థాలు విక్రయిస్తున్నారు.



సంతమాగులూరులో వైన్ షాపు పక్కనే ఏర్పాటు చేస్తున్న రెస్టారెంట్

రెస్టారెంట్‌లలో జోరుగా సిట్టింగ్‌లు

అద్దంకి సర్కిల్‌లోని అనేక రెస్టారెంట్లు ప్రస్తుతం బార్లుగా మారిపోయాయి. వైన్ షాపుల నిర్వాహకులే వీటిని నడుపుతున్నారు. అద్దంకి పట్టణంలో అత్యధిక శాతం రెస్టారెంట్‌లలో మద్యం అందుబాటులోనే ఉంటోంది. పట్టణానికి సమీపంలోని దర్శి రోడ్డులో గుండ్లకమ్మ సమీపంలో ఉన్న వైన్ షాపు బార్ అండ్ రెస్టారెంట్‌ను తలపిస్తోంది. ఉదయం మొదలు రాత్రి వరకు రెస్టారెంట్‌కు పక్కనే ఉన్న వైన్‌షాపు నుంచి మద్యం సరఫరా జరుగుతోంది. దీంతో అక్కడ మద్యం సేవించి, టిఫిన్ తిని ఆతర్వాత వాహనాలపై వెళ్తూ మందుబాబులు ప్రమాదాలకు గురవుతున్నారు. అద్దంకి సర్కిల్ పరిధిలో ప్రస్తుతం 28 వైన్ షాపులు నడుస్తుండగా వాటికి అనుబంధంగా 12 చోట్ల రెస్టారెంట్లు ఏర్పాటయ్యాయి. ఇవన్నీ బార్లను తలపిస్తున్నాయి. అద్దంకి పట్టణంలో పది రెస్టారెంట్లలో మందు అందుబాటులో ఉంటోంది.

విచ్చలవిడిగా లూజు అమ్మకాలు

మద్యం లూజు విక్రయాలు అమ్మ కూడదన్న నిబంధనను మద్యం వ్యాపారులు పట్టించుకోవడం లేదు. బార్లలో సైతం దర్జాగా లూజు అమ్మకాలు చేస్తున్నారు. గ్లాసుల్లో మద్యం పోసుకున్న తాగుతున్న మందుబాబులు ప్రతి వైన్ షాపు వద్ద దర్శనమిస్తున్నారు. కొన్ని చోట్ల అధిక ధర ఉన్న మద్యంలో తక్కువ ధర ఉన్న మద్యం కల్తీ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.

బెల్టులు లేకపోయినా అక్రమంగా విక్రయాలు

వైన్ షాపులు లేని పలు గ్రామాలలో కూడా మద్యం చాటుమాటుగా అమ్మకాలు కొనసాగుతునే ఉన్నాయి. అక్కడ ఎమ్మార్పీ కంటే రూ. 20 నుంచి రూ. 30 వరకూ అదనంగా వసూలు చేస్తున్నారు. ఏల్చూరులో గతంలో వైన్ షాపు నిర్వహించిన ప్రాంతాన్నే అడ్డా చేసుకొని అనధికారిక మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. అత్యధిక శాతం వైన్ షాపుల వద్ద అర్ధరాత్రి సమయాలలో కూడా మద్యం విక్రయిస్తున్నారు.

పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు

నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. మద్యం షాపుల నిర్వాహకులతో లాలూచీ పడి ఇలా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వైన్ షాపులకు అనుబంధంగా ఉన్న రెస్టారెంట్లను మూసి వేయించటంతో పాటు, గ్రామాలలో అనధికారిక మద్యం అమ్మకాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

చర్యలు తీసుకుంటాం
కోటేశ్వరరావు, ఎక్సైజ్ సీఐ, అద్దంకి

వైన్ షాపు పక్కన రెస్టారెంట్ ఉన్నప్పటికీ మద్యం అనుమతించ కూడదు. రెస్టారెంట్‌లలో మద్యం అమ్మకాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. గ్రామాలలో బెల్ట్ షాపులు పూర్తిగా నిరోధించాం. ఎక్కడైనా అమ్మకాలు జరిగితే దాడులు చేసి విక్రేతలను జైలుకు పంపుతాం.



మంత్రి శిద్దా దంపతులకు శుభాకాంక్షలు చెప్తున్న ఒంగోలు ఎమ్మెల్యే జనార్దన్ దంపతులు

వెల్లువెత్తిన అభిమానం

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గం నుంచే కాక రాష్ట్రంలోని అన్ని వర్గాల వారిలో శిద్దా పట్ల ఉన్న ఆదరాభిమానాలు వెల్లడయ్యాయి. నంద్యాల ఉప ఎన్నికల హడావుడి కొనసాగుతున్నప్పటికీ 10 మంది రాష్ట్ర మంత్రులు కార్యక్రమానికి హాజరుకాగా, మరో మంత్రి ముందు రోజే వచ్చి శుభాశీస్సులు అందజేశారు. ఇక శాసనసభ్యులు, శాసన మండలి సభ్యులు, ఇతర ఆయా స్థాయిల్లోని ప్రజాప్రతినిధులు భారీగా హాజరయ్యారు. వీరికితోడు రాష్ట్రస్థాయిలోని అన్ని రంగాలకు చెందిన అధికార, అనధికార ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఇటు టీడీపీ శ్రేణులు, అటు ఆర్యవైశ్య సంఘాలు, వ్యాపార సంస్థలు, రోటరీ వంటి సేవా సంస్థల ప్రతినిధులు రాష్ట్రంలోని ఆయా ప్రాంతాల నుంచి తరలివచ్చి శిద్దా దంపతులకు శుభాకాంక్షలు చెప్పారు. మంత్రి శిద్దా ప్రాతినిధ్యం వహిస్తున్న దర్శి నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఒకవైపు పోలీసు యంత్రాంగం, మరోవైపు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భద్రతా సిబ్బంది, శిద్దా సుధీర్ అభిమానులైన యువకులు అనేక జాగ్రత్తలతో శిద్దా దంపతులకు వేగంగా శుభాకాంక్షలు చెప్పేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ సుమారు ఐదు గంటలపాటు క్షణం కూడా విరామం లేకుండా ఆ కార్యక్రమం కొనసాగింది.

రాజకీయాల్లో ఉంటూ ఇలా ఆర్భాటంగా కార్యక్రమాలు చేసుకోవడం సబబు కాదని తొలుత మంత్రి శిద్దా భావించారు. అయితే కుటుంబ సభ్యులు, ప్రధానంగా ఆయన కుమారుడు సుధీర్‌కుమార్, కుమార్తె, అల్లుడు పట్టుబట్టడం, వేద పండితులు ఇలాంటి కార్యక్రమం ద్వారా మంచి జరుగుతుందని సూచించడంతో శిద్దా అంగీకరించారు. రెండు, మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు, వ్యవసాయ పనులు ప్రారంభం కావడం మధ్య కూడా భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులను చూసి శిద్దా కుటుంబ సభ్యులు మంత్రముగ్ధులయ్యారు. వర్షానికి కూడా ఇబ్బంది లేని విధంగా జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ మధ్యాహ్నం 1.30 తర్వాత నుంచి ఆప్రాంతంలో కూడా భారీ వర్షం కురిసినప్పటికీ అక్కడికి వచ్చిన అభిమానులు ప్రముఖులు శిద్దా దంపతులకు శుభాకాంక్షలు చెప్పే వరకూ కదల లేదు. దీంతో కార్యక్రమం సాయంత్రం 4 గంటల వరకూ కొనసాగింది. మరోవైపు వచ్చిన వారందరికీ మధ్యాహ్న భోజన ఏర్పాట్లలో ఇబ్బందులు రాకుండా చూసుకోగలిగారు. వేదికపై ఉన్న మంత్రి శిద్దా వచ్చిన వారందరి నుంచి శుభాకాంక్షలు స్వీకరించగా, ఆయన కుమారుడు సుధీర్‌కుమార్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి అతిథులకు సాదర స్వాగతం పలకడం, ఇతర ఏర్పాట్లలో ఇబ్బందులు రాకుండా చూసుకోవడంలో సఫలీకృతులయ్యారు. మంత్రి శిద్దా ఐదుగురు సోదరులతోపాటు, వారి కుటుంబ సభ్యుల్లో ముఖ్యులు, అలాగే శిద్దా కుటుంబానికి ఆత్మీయులైన కొన్ని వందల మంది ఒక పద్ధతి ప్రకారం పని చేయడం ద్వారా కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

మినీ లోకం



తొమ్మిది ఎకరాల తనఖాతో రూ. 4 కోట్ల రుణం

ఒంగోలు, ఆంధ్రజ్యోతి : పాల ఉత్పత్తిదారులకు భారీగా పేరుకుపోయిన బకాయిల చెల్లింపునకు మార్గాన్వేషణ చేస్తున్న ఒంగోలు డెయిరీ పాలక మండలి ఆ విషయంలో కొంత ముందడుగు వేసింది. సంస్థకు చెందిన తొమ్మిది ఎకరాల భూమిని తనఖా పెట్టి బ్యాంకు నుంచి రూ. 4 కోట్ల రుణం తీసుకోవాలని నిర్ణయించింది. ఆ మేరకు శుక్రవారం జరిగిన పాలకమండలి అత్యవసర సమావేశం తీర్మానం చేసింది. ఆ రుణం చేతికి వస్తే ఏ విభాగానికి ఎంత చెల్లింపు చేయాలన్న దానిపై సమావేశంలో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం.

ఒంగోలు డెయిరీ ఆర్థిక పరిస్థితి రోజురోజుకూ దిగజారుతున్న విషయం విదితమే. అప్పులు పెరిగిపోతుండగా, పాల సేకరణ తగ్గింది. మరోవైపు ఉద్యోగులు వేతనాల కోసం ఆందోళనకు దిగే పరిస్థితిని నెలకొనగా, బకాయిల కోసం పాల ఉత్పత్తిదారుల నుంచి ఒత్తిడి పెరిగింది. ఈ నేపథ్యంలో చైర్మన్ చల్లా శ్రీనివాసరావు బ్యాంకు రుణం కోసం కొద్ది రోజులుగా ప్రయత్నిస్తున్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సహకారంతో గతంలో ఒక బ్యాంకులో రూ. 10 కోట్ల రుణ హామీ పొందినట్లు సమాచారం. అయితే సదరు బ్యాంకు నుంచి అంతకుముందు రూ. 10 కోట్లు అప్పు తెచ్చి ఉండటంతో పాటు, ఇటీవల మరో రూ. 2 కోట్లు అదనపు రుణం కూడా పొంది ఉన్నారు. దీంతో ఈసారి రూ. 10 కోట్లు ఇచ్చేందుకు అంగీకరించిన బ్యాంకు ఉన్నతాధికారులు చివరకు రూ. 4 కోట్లు ఇచ్చేందుకు సమ్మతించినట్లు సమాచారం. అయితే ఆ మేర రుణ మంజూరుకు పాలక మండలి మొత్తం బాధ్యత వహించాలని, డెయిరీ ఆస్తులు హామీ పెట్టాలని షరతులు పెట్టడంతో పాలక వర్గం ఆమోదం కోసం చైర్మన్ చల్లా ప్రయత్నం చేశారు. గురువారం డైరెక్టర్ల అందరికి ఫోన్‌లు చేసి పిలిపించి రాత్రి పొద్దుపోయే వరకు చర్చలు జరిపారు. అయితే రుణం కోసం భూమి తనఖా పెట్టేందుకు ఎవ్వరూ అంగీకరించలేదు. అప్పులు మొత్తం ఎంత? ఆమేర ఎందుకయ్యాయి? అన్నది తేల్చకుండా మరోసారి బ్యాంకు రుణం కోసం తాము సహకరించలేమని కొందరు డైరెక్టర్లు తేల్చి చెప్పినట్లు సమాచారం. దీంతో చర్చలు అర్ధాంతరంగా ముగిసాయి. శుక్రవారం తిరిగి పాలక మండలి భేటీ అయింది. ఈసారి అత్యవసర బోర్డు సమావేశంగా పేర్కొంటూ సమావేశాన్ని నిర్వహించారు. సెలవులో ఉన్న ఎండీ శివరామయ్య కూడా హాజరయ్యారు. మరోసారి డెయిరీకి చెందిన భూమి హామీ పెట్టి బ్యాంకు నుంచి రుణం మంజూరుకు తీర్మానం చేయాల్సిన అవసరాన్ని ఇటు చైర్మన్ చల్లా, అటు ఎండీ శివరామయ్యలు సభ్యులకు వివరించగా మొత్తం అప్పుల లెక్క తేల్చాల్సిందేనని కొందరు డైరెక్టర్లు పట్టుపట్టగా, మరికొందరు సర్దుబాటు ధోరణికి వచ్చినట్లు సమాచారం. అదే సమయంలో నాలుగు నెలలుగా కరెంటు బిల్లులు సుమారు రూ. 1.20 కోట్ల బకాయి ఉండటంతో విద్యుత్ శాఖ అధికారులు డెయిరీకి సరఫరా నిలిపివేశారు. దీంతో గందరగోళ పడ్డ పాలక మండలిలోని కొందరు సభ్యులు తక్షణం ఇలాంటి బకాయిల చెల్లింపునకు అయినా బ్యాంకు రుణం పొందాల్సిన అవసరం ఉందని మెత్తపడటంతో చివరకు సాయంత్రం రుణం కోసం బ్యాంకును కోరుతూ తీర్మానం చేశారు. సుమారు రూ. 11 కోట్ల విలువైన 9 ఎకరాల భూమిని బ్యాంకుకు హామీగా చూపి రూ. 4 కోట్ల రుణం మంజూరు చేయాలని పాలక మండలి తీర్మానించింది. అదే సమయంలో చైర్మన్ చల్లా శ్రీనివాసరావు డెయిరీకి విద్యుత్ సరఫరా నిలిపివేసిన విషయాన్ని జిల్లా ప్రజాప్రతినిధుల ద్వారా సంబంధిత శాఖ ఉన్నత స్థాయి బాధ్యుల దృష్టికి తీసుకెళ్ళినట్లు సమాచారం. అక్కడి నుంచి వచ్చిన ఆదేశాలు, బకాయి లో కొంత మొత్తం చెల్లించడంతో సాయంత్రానికి డెయిరీకి విద్యుత్ సరఫరా పునరుద్ధరించారు.

డెయిరీకి ఉన్న మొత్తం అప్పులపై శనివారం మరోసారి సమావేశమై చర్చించాలని పాలక మండలి నిర్ణయించింది. ప్రస్తుతం చేసిన తీర్మానానికి బ్యాంకు స్పందించి రూ. 4 కోట్ల రుణం ఇస్తే ఏ విభాగానికి ఎంత మేర చెల్లింపు చేయాలన్న దానిపై శుక్రవారం సమావేశంలో విస్తృత చర్చ జరిగినట్లు తెలిసింది. పాడి రైతులకు సుమారు రూ. 10 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఒక బిల్లును (సుమారు రూ. కోటి), రెగ్యులర్ ఉద్యోగులకు ఒక నెల వేతనం, కరెంటు బిల్లులు కొంత, గేదెల రుణాలకు సంబంధించి రైతుల నుంచి వసూలు చేసి బ్యాంకులకు చెల్లించక నిలిచిన బకాయిలలో కొంత మేర సర్దుబాటు చేయాలని నిర్ణయించుకున్నారు. పాలక మండలి తీర్మానం ప్రకారం రూ. 4 కోట్ల రుణాన్ని సదరు బ్యాంకు ఇచ్చినా ఐదారు రోజులకు కాని అది సర్దుబాటయ్యే అవకాశం లేదు. శనివారం నుంచి వరుసగా నాలుగు రోజులు బ్యాంకులకు సెలవులు కాగా ఆ తర్వాతనే బ్యాంకు రుణం అందనుంది.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



విద్యార్థినులతో మాట్లాడుతున్న మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఏలూరి

- విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు
- మార్టూరులో డిజిటల్ తరగతులు ప్రారంభం
- హాజరైన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు: పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని రాష్ట్ర మానవ వనరులు, విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. మార్టూరు జడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం మంత్రి గంటా శ్రీనివాసరావు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావులు డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి గంటా మాట్లాడుతూరాష్ట్రంలో నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించేందుకు ఏడాదికి రూ. 23,209 కోట్లను ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, ఇక ఈ ఏడాదిలో అన్ని స్కూళ్లలో అన్ని వసతులు అభివృద్ధికి రూ.4200 కోట్లు కేటాయించిందన్నారు వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ఉపాధ్యాయలు, ప్రజాప్రతినిధులపై ఉందని చెప్పారు. రాష్ట్రంలో స్కూళ్ల అభివృద్ధికి, అన్ని జడ్పీ హైస్కూళ్లలో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు ఆర్థిక సహకారం అందిస్తున్న ప్రవాస భారతీయుల తరపున రాష్ట్ర ప్రతినిధి కోమటి జయరాం బృందాన్ని మంత్రి గంటా అభినందించారు. ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడుతూ పర్చూరు నియోజకవర్గంలోని 19 జడ్పీ హైస్కూళ్లలో 16 స్కూళ్లకు కోమటి జయరాం సహకారంతో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇంకా 65 స్కూళ్లలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా దాదాపు 120 స్కూళ్లలో అదనపు తరగతులు కోసం భవనాలు నిర్మించాల్సిన అవసరం ఉందని మంత్రి గంటా శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. ఏన్ఆర్‌జీఎస్ వారి సహకారంతో 40 స్కూళ్లలో ఆట స్థలాలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం ప్రవాస భారతీయుల రాష్ట్ర ప్రతినిధి కోమటి జయరామ్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జిల్లా పరిషత్ హైస్కూళ్లలో ఈ నెలాఖరు నాటికి డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇందు కోసం ప్రవాస భారతీయులు ఆర్థిక సహకారం అందిస్తుందని, ఇంకా జిల్లాలో 106 స్కూళ్లలో డిజిటల్ తరగతులు ఏర్పాటు చేయాల్సి ఉందని తెలిపారు. ప్రతి గ్రామంలో ఒక అంగన్ వాడీ కేంద్రం భవన నిర్మాణానికి, శ్మశానాల అభివృద్ధికి సహకారం అందించేందుకు కృషి చేస్తున్నామని వెల్లడించారు. పర్చూరు నియోజకవర్గంలో సహకారం అందించిన ఎమ్మెల్యే ఏలూరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సభా కార్యక్రమం అనంతరం మంత్రి గంటా, ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా ఎన్ఆర్ఐ కోమటి జయరామ్, అతని బృందానికి ఘనంగా శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో గుంటూరు జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ పాతూరి నాగభూషణం, ఒంగోలు ఆర్డీవో శ్రీనివాసరావు, డీఈవో విజయ్‌భాస్కర్, ఎంపీడీవో బి.సింగయ్య, ఎంఈవో బి.వస్త్రానాయక్, హెచ్ఎం డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై మోపెడ్‌లు, ఆటోల పంపిణీ

పర్చూరు, ఇంకొల్లు, కారంచేడు, చిన్నగంజాం, మండలాలకు చెందిన 22 మందికి ఎస్సీ సబ్ ప్లాన్ క్రింద రాయితీతో మోపెడ్లు, ఐస్‌బాక్సులు, మూడు చక్రాల ఆటోలను మంత్రి గంటా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే ఏలూరి చేతుల మీదగా జిల్లా మత్స్యశాఖ అధికారులు లబ్ధిదారులకు అందజేశారు.

సంక్షేమ పథకాల లక్ష్యాలను పూర్తి చేయాలి

- జాయింట్ కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం
- పలు శాఖ అధికారులతో సమీక్ష
- సెప్టెంబర్ 15 నాటికి యూనిట్ల గ్రౌండింగ్‌కు ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్ : వివిధ శాఖల సంక్షేమ పథకాలను నిర్దేశిత కాలపరిమితిలో లక్ష్యాలను పూర్తి చేయాలని జేసీ నాగలక్ష్మి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లోని సీపీవో సమావేశపు హాలులో శుక్రవారం బ్యాంకర్లు, వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో వివిధ కార్పొరేషన్ల ద్వారా అమలు జరుగుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, బ్రాహ్మణ, కాపు కార్పొరేషన్ల ద్వారా అర్హులైన లబ్ధిదారులందరికి సకాలంలో యూనిట్లు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ యూనిట్ల ద్వారా లబ్ధిదారుడు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, బ్యాంకర్లపై ఉందని స్పష్టం చేశారు. ప్రతి కుటుంబం నెలకు రూ.10వేల ఆదాయం పొందాలనేది ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జేసీ పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారంటీ ప్రోగ్రాం కింద స్టాండ్‌ఆఫ్ ఇండియా, ప్రధానమంత్రి అవాజ్ యోజన పథకాలను ప్రాధాన్యత అంశాలుగా తీసుకొని లక్ష్యాలను సాధించాలని సూచించారు. వ్యవసాయ రంగానికి సంబంధించి పంట రుణాలు అందించే విషయంలో వడ్డీ లేని రుణాలు, పావలా వడ్డీ రుణాలను బ్యాంకర్లు సక్రమంగా అందించాలని చెప్పారు. 952 మంది కౌలు రైతులకు రూ.5.5 కోట్లు, 111 జాయింట్ లయబుల్ గ్రూపు కౌలు రైతులకు రూ.2.3 కోట్లను అందించడం జరిగిందని ఎల్‌డీఎం వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా జేసీ దృష్టికి తెచ్చారు. దీనిపై స్పందించిన జేసీ నాగలక్ష్మి మాట్లాడుతూ అర్హులైన కౌలు రైతులందరికీ రుణాలు అందేలా చూడాల్సిన బాధ్యత బ్యాంకర్లపై ఉందన్నారు. ప్రాధాన్యత రంగాల కింద రూ.10వేల కోట్ల రుణాలు అందించాల్సి ఉండగా కేవలం 26 శాతం మాత్రమే లక్ష్యాలను సాధించడం పట్ల జేసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రాధాన్యత రంగాలకు కూడా విరివిగా రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. ఎన్టీఆర్ జలసిరి కింద ఫేజ్-2లో బోర్ల తవ్వకాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళా గ్రూపు లకు బ్యాంకు లింకేజి కింద రూ.882 కోట్లు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించగా రూ.142.28 కోట్లు సాధించడం జరిగిందని డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్. మురళీ జేసీకి వివరించారు. జిల్లాలో సామాజిక భద్రత పెన్షన్లు ప్రతినెల 30వతేదీ నాటికి బ్యాంకర్లు నగదు అందించేలా సహకరించాలన్నారు.

ఆయా సంక్షేమశాఖల ద్వారా సెప్టెంబర్ 15వ తేదీనాటికి యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని జేసీ ఆదేశించారు. ఈ సమావేశంలో సిండికేట్ బ్యాంకు ఏజీఎం ఎస్.హరీష్‌బాబు, నాబార్డు ఏజీఎం జ్యోతి శ్రీనివాస్, ఆర్‌బిఐ ప్రతినిధి వెంకటేష్, వివిధ శాఖల అధికారులు పోలప్ప, ఆనంద్‌కు మార్, జయరాం, అన్నపూర్ణ, శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ నాగలక్ష్మి

సెంచరీతో చెలరేగిన లేఖజ్‌రెడ్డి

- ప్రకాశం, కర్నూల్ మ్యాచ్ ప్రారంభం
- వర్షంతో ఆటకు అంతరాయం
- ప్రకాశం తొలి ఇన్నింగ్స్‌లో 168/5

ఒంగోలు కార్పొరేషన్ : ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒంగోలు శర్మాకళాశాల క్రీడామైదానంలో అండర్-16 గ్రూప్ బి మ్యాచ్‌ల్లో భాగంగా ప్రకాశం, కర్నూలు జట్ల మధ్య మ్యాచ్ శుక్రవారం మొదలైంది. తొలుత టాస్ గెలిచిన కర్నూలు ఫీల్డింగ్ ఎంచుకుంది. తొలి ఇన్నింగ్స్ బ్యాటింగ్ చేసిన ప్రకాశం ఆట ముగిసే సమయానికి 43.2 ఓవర్లు ఆడి 168 పరుగులు చేసింది. ఐదు వికెట్లు నష్టపోయింది. వర్షం కారణంగా మధ్యాహ్నం నుంచి మ్యాచ్‌కు అంతరాయం ఏర్పడింది. జట్టులోని ఎం.లేఖజ్ రెడ్డి 118 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. డి.సుమన్ తేజ 19 పరుగులకే అవుట్ కాగా, అమర్‌బాబు, జి.రోహిత్, అభినవ్ పదిలోపు పరుగులు కూడా సాధించలేకపోయారు. టి.వేదవిష్ణేష్ 12 పరుగులతో క్రీజ్‌లో ఉన్నాడు. దీంతో తొలి ఇన్నింగ్స్‌లోనే ప్రకాశం భారీ స్కోరు సాధించే అంచనాలతో ఉంది. కర్నూలు జట్టు ఫీల్డింగ్‌లో కొంతమేర పట్టుబిగించింది. జట్టులోని కే.రాకేష్ 21 పరుగులందించి రెండు వికెట్లు సాధించగా, ఎం.నీముల్లాహ్ 35 పరుగులిచ్చి మరో రెండు వికెట్లు సాధించారు. కాగా ఎస్. ఫరూక్ మరో వికెట్ సాధించారు. అయితే మ్యాచ్ హోరాహోరీగా జరుగుతున్న సమయంలో వర్షం పడటం 3.15 గంటల సమయంలో మ్యాచ్‌ను అంపైర్లు నిలిపివేశారు.



బ్యాటింగ్ చేస్తున్న ప్రకాశం జట్టు,



సెంచరీతో ఆకట్టుకున్న లేఖజ్‌రెడ్డి (116నాటౌట్)

రేపు పల్లెపాలెంలో కంటి వైద్యశిబిరం

కొత్తపట్నం(ఒంగోలు నగరం): కొత్తపట్నం పల్లెపాలెంలో ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉచిత కంటి వైద్యశిబిరం జరుగుతుందని రోటరీ క్లబ్ ఆఫ్ ఒంగోలు సెంట్రల్ అధ్యక్షుడు జి.రాజేంద్ర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. లైన్స్ క్లబ్ ఆఫ్ ఒంగోలు, శంకర కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు.



రిమ్స్ వద్ద రోడ్డుపై నిలిచిన నీరు



నెల్లూరు బస్టాండ్ వద్ద...



దక్షిణ బైపాస్‌లో జోరువాన

నగరంలో భారీ వర్షం

- జలమయమైన రోడ్లు
- రాకపోకలకు ఇబ్బందులు

ఒంగోలు కలెక్టరేట్ : జిల్లా కేంద్రమైన ఒంగోలులో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం ఒంటి గంటకు ఆకాశం మేఘావృతమై వాతావరణం చల్లబడింది. ఆ తర్వాత జల్లులతో ప్రారంభమైన వర్షం భారీ వర్షం కురియడంతో ప్రధాన ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రధానంగా బండ్లమిట్ట సెంటర్‌లో డ్రైనేజీలో వర్షపు నీరు పోకపోవడంతో రోడ్లపై నిలిచిపోవడంతో చెరువులాగా తయారైంది. దీంతో ఆ ప్రాంతంలో వర్షం వెలిసిన తర్వాత కూడా గంట పాటు ఆ నీరు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో వైపు ఆర్టీసీ బస్టాండు వద్ద కూడా వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. లాయర్‌పేట కూడలి, కాపు కల్యాణ మండపం, కొత్తపట్నం బస్టాండు, నెల్లూరు బస్టాండు, ట్రంకురోడ్డు, మస్తాన్‌దర్గా సెంటర్ తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు భారీగా నిలిచిపోయింది. మరో వైపు పలు కాలనీల్లో కూడా రోడ్లు జలమయమయ్యాయి. మధ్యాహ్నం సమయంలో భారీ వర్షం కురియడంతో వివిధ పనులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే ప్రజానీకం కూడా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మరో వైపు చిరు వ్యాపారులు కూడా ఇక్కట్లు పడ్డారు. సాయంత్రం కూడా ఆకాశం మేఘావృతమై ఉండటంతో చిరు వ్యాపారుల్లో ఆందోళన నెలకొంది.



బండ్లమిట్ట సెంటర్‌లో...



ఆకాశం మేఘావృతమై మబ్బు కమ్మిన దృశ్యం



లాయరుపేట



చర్చి సెంటర్‌లో...





కోదండరామ ఆలయంలో అలంకరణలో అమ్మవారు, పూజలు చేస్తున్న భక్తులు

అమ్మవారికి ప్రత్యేక పూజలు

ఒంగోలు రూరల్: మండలంలోని వలేటివారిపాలెం కోదండరామస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. సీతమ్మ తల్లికి పసుపు, చందనంతో ప్రత్యేక అలంకరణ చేశారు. శ్రావణ శుక్రవారం కావడంతో మహిళల నూతన వస్త్రాలతో వచ్చి గోత్ర నామాలతో పూజలు చేయించుకున్నారు.

సాయిబాబాలో వక్తృత్వ పోటీలు

ఒంగోలు కలెక్టరేట్ : సాయిబాబా సెంట్రల్ స్కూలులో తెలుగులో ఇంటర్ హౌస్ వక్తృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మేజర్ సురేష్‌బాబు, ప్రిన్సిపాల్ కల్నల్ సి.వి.రమణయ్యలు తెలిపారు. 5,6 తరగతుల విద్యార్థులకు పోటీలు నిర్వహించినట్లు చెప్పారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.



వక్తృత్వ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

ఆర్యవైశ్య భవన్‌లో శిద్దా షష్టిపూర్తి వేడుకలు

ఒంగోలు కలెక్టరేట్ : కర్నూలు రోడ్డులోని ఆర్యవైశ్య భవన్‌లో శుక్రవారం రాష్ట్ర అటవీ శాఖ మంత్రి శిద్దా రాఘవరావు షష్టిపూర్తి, జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గునుపూడి భాస్కర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి వన్నెతెచ్చిన వ్యక్తి మంత్రి శిద్దా రాఘవరావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పల్లపోతు వెంకటేశ్వర్లు, పెనుకొండ శ్రీనివాసరావు, జలదంకి కృష్ణారావు, బియ్యపు శంకరరావు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, గ్రంధే వీరభద్రం, కె.సత్యనారాయణ, జి.కాశీ విశ్వనాథ్, బాపనపల్లి సుబ్బారావు, గునుపూడి మాధవి, కె.వేణుగోపాల్, మువ్వల హరిప్రసాద్, పేర్ల సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

15వ డివిజన్ టీడీపీ కార్యాలయం ప్రారంభం

ఒంగోలు కలెక్టరేట్ : నగరంలోని 15వ డివిజన్ తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ అధ్యక్షుడు కటారి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దాయినేని ధర్మ, కార్యదర్శి ఎస్.కె.జాన్‌సైదా, అధికార ప్రతినిధి నండూరి చంద్ర, 15వ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు తోటకూర రామారావు, మద్రిపూడి రవి, పొదిలి శ్రీనివాసరావు, ఎస్.కె.జిలాని, గడ్డం పోతురాజు, జి.వెంకట సుబ్బయ్య, మక్కెన బ్రహ్మయ్య, ఎం.ఆంజనేయులు, ఎల్.అరుణ, ఎం.ఆదిలక్ష్మి, అంజిబాబు, అళహరి చెంచలరావు, గోళ్ళమూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



కార్యాలయ ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే జనార్దన్

కొణిదెన రోడ్డులో నిలిచిన రాకపోకలు

బల్లికురవ: మండలంలోని బల్లికురవ వయా కొణిదెన-మార్టూరు రోడ్డులో చప్టా కూలి శుక్రవారం రాత్రి నుంచి రాకపోకలు స్తంభించాయి. గత మూడు మాసాల క్రితం చప్టా గోడ కూలడంతో స్థానికులు దానిపై మట్టిని తోలించి రాకపోకలు కొనసాగిస్తున్నారు. అయితే భారీ వాహనాల తాకిడితో రెండవ వైపు గోడ కూడా కూలిపోవడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ఈ మార్గంలో ప్రయాణం సాగించే ప్రయాణికులు తీవ్ర అవస్థలకు గురయ్యారు. అధికారులు స్పందించి చప్టాలను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.


అద్దంకి పట్టణంలోని బంగ్లారోడ్డు


నడిరోడ్డుపై నిలిచిన వాహనాలు


రోడ్డు వెంబడే పార్క్ చేసిన స్కూల్ బస్సులు

బంగ్లారోడ్డు..ఇరుకుఇరుకుగా..!

● ఉదయం,సాయంత్ర వేళల్లో ట్రాఫిక్ జామ్ ● ఇతర వాహనాల రాకపోకలకు ఇబ్బందికరం ● రోడ్డు విస్తరణపై ఆర్అండ్బీ అధికారుల మౌనం

అద్దంకి టౌన్ : అద్దంకి నగర పంచాయతీ పరిధిలోని బంగ్లారోడ్డు ఇరుకుమయంగా మారింది. తరుచూ ట్రాఫిక్‌జామ్ అవుతూ వాహనాలు రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారుతోంది. దీంతో ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. ప్రధానంగా రోడ్డు వెంబడి అధికసంఖ్యలో షాపులు, హోటళ్లు, కార్పొరేట్ పాఠశాల, ఆసుపత్రి తదితరాలు ఉన్నాయి. అన్ని రకాలు వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీంతో ఈ రోడ్డులో ప్రయాణించడం చాలా కష్టంగా మారుతోంది. రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని పలు చోట్ల ఆక్రమణలు తొలగించిన ఆర్అండ్బీ అధికారులు తరువాత దానిని గురించి పట్టించుకోకపోవడంతో పరిస్థితి అలాగే కొనసాగుతోంది. నగర పంచాయతీ పరిధిలోని బంగ్లారోడ్డు ఆర్అండ్బీ పరిధిలో ఉంది. ఆ రోడ్డు విస్తరణ పనులు చేపట్టి, డ్రైనేజి నిర్మించుందుకు గతంలో సర్వే చేసిన ఆర్అండ్బీ అధికారులు పలు ప్రాంతాలల్లో ఉన్న అ క్రమణలను తొలగించారు. అయితే తరువాత రోడ్డు విస్తరణ పనులను పట్టించుకోలేదు. దీంతో గత కొంత కాలంగా ఆ రోడ్డు అభివృద్ధికి నోచుకోకుండా అలాగే ఉంది. ఇదే అదునుగా పలు చోట్ల షాపులు, హోటళ్ల నిర్వాహకులు మరింత ముందుకు వచ్చి ఆక్రమించారు. వాటికి ముందు వాహనాలను పార్కింగ్ చేస్తుండడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీనికితోడు పాఠశాలలకు చెందిన బస్సులను రోడ్డు వెంబడే పార్కు చేస్తుండడంతో ఎదురుగా ఏదైనా వాహనం వస్తే పక్కకు తొలగలేని పరిస్థితి ఉంది. ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనాలు రాకపోకలతో పక్కకు తొలగలేని విధంగా ఉంటుంది. బాడుగ కార్లకు కూడా అడ్డాగా మారింది. అధికారులు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సోషల్ ఆడిట్ ప్రారంభం

బల్లికురవ: బల్లికురవ మండలంలోని 21 పంచాయుతీల్లో ఏడాది కాలంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ జరుగుతుందని ఏపీవో మురళీ శుక్రవారం తెలిపారు. 3200 పనులకు సంబంధించి రూ.7.56 కోట్ల కూలీ సొమ్ముకు సంబంధించిన ఆడిట్ జరుగుతుందన్నారు. ఈ నెల 22లోపు అన్ని గ్రామాల్లో తనిఖీ బృందాలు తనిఖీలు చేస్తారని ఆయన పేర్కొన్నారు.

క్యాన్సర్ చికిత్స పొందుతూ జ్ఞానవైష్ణవి మృతి


జ్ఞానవైష్ణవి (ఫైల్)

పంగులూరు: పంగులూరుకు చెందిన చిన్నారి తిరుములాపురపు జ్ఞానవైష్ణవి(5) శుక్రవారం మృతి చెందింది. జ్ఞానవైష్ణవికి క్యాన్సర్ నివారణ కోసం సీఎం సహాయ నిధి నుంచి పెద్ద మొత్తంలో నిధులు మంజూరై అపోలో వైద్యశాలలో వైద్య చికిత్స ప్రారంభించారు. అయితే ఆమెకు వైద్య చికిత్స అందించే సమయంలో శరీరమంతా నీరు రావడం, మూత్ర పిండాలు దెబ్బతినడం తదితర కారణంగా జ్ఞానవైష్ణవిని వైద్యులు బతికించలేకపోయారు. చిన్నారి వైద్యం కోసం ఎమ్మెల్యే రవికుమార్ ప్రత్యేకంగా సీఎం సహాయ నిధి నుంచి రూ.15 లక్షలు మంజూరు చేయించారని, అయినా తమ బిడ్డను బతికించుకోలేకపోయామని మృతురాలి తల్లిదండ్రులు రవీం ద్ర, సునీతలు కన్నీటిపర్యంతమయ్యారు.

దానగుణం అభినందనీయం : తహసీల్దార్


స్థలపత్రాలను తహసీల్దార్ బ్రహ్మయ్యకు అందజేస్తున్న దాతలు

చెరువుకొమ్ముపాలెం(అద్దంకిరూరల్): శ్మశానస్థలం లేక ఇబ్బందిపడుతున్న గ్రామస్థులకు దాతలు తమ స్థలాన్ని దానం చేయడం అభినందనీయమని తహసీల్దార్ బ్రహ్మయ్య పేర్కొన్నారు. అద్దంకి మండలం చెరువుకొమ్ముపాలెం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా శ్మశాన స్థలం లేక గ్రామస్థులు ఇబ్బందిపడుతున్నారు. దీంతో చెరువు కట్టపైనే దహన సంస్కారాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన మలాధి వెంకట్రావు కుమారుడు చిన్న శ్రీనివాసరావు, మలాధి రాములు కుమారుడు శ్రీనివాసరావులు ముందుకు వచ్చి సుమారు రూ.3 లక్షల విలువ చేసే 21 సెంట్లు భూమిని గ్రామ శ్మశానవాటికకు దానంగా ఇచ్చి తమ గొప్పతనాన్ని చాటుకున్నారు. దీంతో గ్రామస్తులంతా కలిసి సర్పంచ్ శ్యామల అంజిరెడ్డి అధ్యక్షతన శుక్రవారం దాతలకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ బ్రహ్మయ్యకు దాతలు స్థలానికి సంబంధించిన డాక్యుమెంట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మలాధి కోటేశ్వరమ్మ, జన్మభూమి కమిటీ సభ్యులు నాగరాజు, వీఆర్వోలు రఘురామయ్య, షేక్ బాషా, మలాధి నటరాజ్, కరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డి నిర్మించుకునేలా అవగాహన కల్పించండి


మాట్లాడుతున్న ఎంపీడీవో హేమాద్రినాయుడు

సంతమాగులూరు: ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకునేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎంపీడీవో హేమాద్రినాయుడు ఆదేశించారు. శుక్రవారం సంతమాగులూరు మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశం ఆయన మాట్లాడుతూ మండలంలో ఇప్పటికి 2,082 మరుగుదొడ్లు మంజూరై నిర్మాణం ప్రారంభించనవి, కొన్ని ప్రారంభించి మధ్యలో నిలిచిపోయినవిగా ఉన్నాయన్నారు. ఇప్పటికి 1527 మంది మరుగుదొడ్లు లేని వారిని గుర్తించటం జరిగిందని, వారందరితో మాట్లాడి అవగాహన కల్పించి నిర్మించుకునే విధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈ ప్రకాష్‌రావు, ఐసీడీయస్ సూపర్‌వైజర్ శశిదేవి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నిలిచిన 108 వాహనం-డ్రైవర్ లేక అవస్థలు



నిలిచిపోయిన 108 వాహనం

సంతమాగులూరు: గత రెండేళ్లుగా 108 వాహనం లేక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అయితే గత నెలలో 108 సేవలు పునఃప్రారంభం అయ్యాయి. గత నాలుగు రోజులుగా డ్రైవరు లేక 108 వాహన సేవలు నిలిచిపోయాయి. మండలంలో అద్దంకి-నార్కెట్ పల్లి, కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారులు ఉన్నాయి. ఈ రహదారుల్లో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతూ వుంటాయి. మండలంలో అడవిపాలెం, గురిజేపల్లి, చవిటిపాలెం, మిన్నెకల్లు, తంగేడుమల్లి గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యంలేదు. దీంతో ప్రజలు ఏ చిన్న అత్యవసర వైద్యసేవలు అవసరమైనా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి 108వాహనం అందుబాటులో ఉండేలా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు


సామూహిక వ్రతాలు చేస్తున్న మహిళలు


ప్రత్యేకాలంకరణలో వాసవికన్యకాపరమేశ్వరీ

శింగరకొండ(అద్దంకిరూరల్) : శింగరకొండలోని లక్ష్మీనృసింహ ఆలయంలో శ్రావణ మాసం మూడవ శుక్రవారం వరలక్ష్మీ పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు భాగవతుల లక్ష్మీనరసి ంహాచార్యులు ఆధ్వర్యంలో సామూహిక వ్రతాలను వైభవంగా నిర్వహించారు. భక్తులకు కావాల్సిన పూజా సామగ్రిని దేవస్థానం వారు ఉచితంగా అందజేశారు. అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. అనంతరం తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో బి. శ్రీనివాసరావు, అలయ సిబ్బంది ఏర్పాట్లను పర్యవేక్షించారు. అలాగే అద్దంకి పట్టణంలోని శ్రీవాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదమం అమ్మవారికి అభిషేకం, హోమం చేశారు. సాయంత్రం అమ్మవారిని తమలపాకులతో ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు.

15న అద్దంకిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అద్దంకిటౌన్ : అద్దంకి నగర పంచాయతీ కార్యాలయంలో ఈ నెల 15 తేదిన స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని నగర పంచాయతీ కమిషనర్ డీవీఎస్ నారాయణరావు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందువల్ల కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, కో-ఆప్షన్ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు, అధికసంఖ్యలో ప్రజలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కమిషనర్ కోరారు.

సినిమాగైడ్

అద్దంకి

కళామందిర్ - జయ జానికీ నాయక
శ్రీరామ - నక్షత్రం
వీఎన్ఎస్- నేనేరాజు-నేనేమంత్రి
మినీవిఎన్ఎస్ - లై

మేదరమెట్ల

నారాయణ
చిత్రాలయ - జయ జానికీ నాయక

నేడు బస్టాండ్లలో మినీ థియేటర్ల నిర్మాణంపై సమావేశం

చీరాలఅర్బన్ : ప్రకాశం రీజియన్ పరిధిలోని చీరాల, అద్దంకి, మార్టూరు, కందుకూరు, టంగుటూరు బస్టాండ్‌లలో మినీ థియేటర్ల నిర్మాణం విషయమై టెండర్లు ఆహ్వానించారని, ఈ విషయంపై ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 3గంటలకు ఒంగోలు ఆర్ఎం కార్యాలయంలో సమావేశం జరుగుతుందని స్థానిక ఆర్టీసీ డిపో డీఎం శ్రీనివాసరెడ్డి శుక్రవారం తెలిపారు. ఆసక్తి కల ఔత్సాహికులు తమ సందేహాల నివృత్తికి, ఇతర పూర్తి వివరాలకు ఒంగోలు ఆర్టీసీ రీజియన్ కార్యాలయంలో జరగనున్న సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

ఇంటర్వ్యూ....

బీఎస్ఎన్ఎల్ వినియోగదారులకు మెరుగైన సేవలు

కొలకలూరి బోయెజ్, జూనియర్ టెలికాం ఆఫీసర్, చీరాల



బీఎస్ఎన్ఎల్ అందిస్తున్న ప్రత్యేక సేవలు ?

రూ.49లకే ల్యాండ్‌లైన్, రూ. 249లకే ఇంటర్నెట్ కనెక్షన్‌లను వినియోగదారులకు అందిస్తున్నాం.

డిపాజిట్ ఎంత కట్టాలి ?

డిపాజిట్ రూ.500లు కట్టాలి. వినియోగదారుడు పరికరాలు కావాలని కోరితే నెల తరువాత బిల్లుతో చెల్లించేలా అందజేస్తాం. సొంతది ఉన్న వారికి బిల్లులో రూ.200లు రాయితీ ఇస్తున్నాం.

ఇతర ప్రత్యేక సౌకర్యాలు?

నెట్ కనెక్షన్ వారికి రోజుకు 10జీబీ, ల్యాండ్ ఫోన్ నుంచి రాత్రి 9 నుంచి ఉదయం 7గంటల మధ్య ప్రతిరోజు చేసుకునే కాల్స్ ఉచితం. అదనంగా ప్రతి ఆదివారం 24గంటలు ఉచితమే.

మీ పరిధిలో ఎన్ని కనెక్షన్లు ఉన్నాయి?

చీరాల మున్సిపల్ పరిధితో పాటు జాండ్రపేట, ఈపూరుపాలెం, కొత్తపేటలలో 3198మంది వినియోగదారులు ఉన్నారు.

బకాయిలు ఉన్న వారికి రాయితీలు న్యాయా ?

రీ కనెక్షన్ మేళా సెప్టెంబర్ 30 వరకు పొడిగించారు. బకాయిలు ఉన్నవారు 50శాతం చెల్లించినా కనెక్షన్ తిరిగిస్తాం. మిగిలినది వాయిదా పద్ధతిలో చెల్లించుకోవచ్చు.

- చీరాలఅర్బన్



ఆలయంలో ప్రతిష్ఠించిన సింహవాహనం

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

వేటపాలెం:దేశాయిపేట పంచాయతీ పరిధిలోని ఆణుమల్లిపేట శివారులో గల గ్రామ దేవత ఆణుమల్లమ్మ దేవస్థానం ప్రాంగణంలో పోతురాజుస్వామి, సింహవాన ప్రతిష్ఠమహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. అధికసంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ప్రమాదకరంగా దండుబాట రోడ్డు

● ఆందోళనలో వాహనదారులు



రోడ్డు మార్జిన్ పక్కనే ప్రమాదకరంగా ఉన్న గుంత

చీరాలఅర్బన్ : చీరాల పట్టణం దండుబాట రోడ్డులో జాలమ్మగుడి సమీపంలో రోడ్డు కిరువైపులా ఉన్న మార్జిన్లు ప్రమాదభరితంగా ఉన్నాయి. జాలమ్మగుడి ఎదురు రోడ్డుకు అనుకుని లోతుగా నిర్మించిన డ్రైనేజీ కాలువ కూడా మార్జిన్ లేకపోవడంతో ప్రమాదకరంగా మారింది. చీరాల నుంచి పాతచీరాల, స్వర్ణ, రంగప్పనాయుడువారిపాలెం గ్రామాలకు వెళ్లేందుకు దగ్గర దారి కావడంతో వాహనాల రాకపోకలతో ఈ రోడ్డు రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా జాలమ్మగుడి ప్రాంతంలో రోడ్డు మార్జిన్లు చెరువులా ఉండటం, రోడ్డు కోసుకుపోయినట్లు ఉండటమే కాక, భారీ వాహనాలు వచ్చినపుడు, ద్విచక్రవాహనాలు సైడ్‌కు వెళ్లే క్రమంలో జారిపడిన సంఘటనలు అనేకం చోటు చేసుకున్నాయి. గుడి ఎదురు కాలువలో సైతం జారిపడటం మారింది. అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుకి మార్జిన్లు ఏర్పాటు చేయాలి



ద్విచక్రవాహన చోదకులు అదుపుతప్పి జారిపడకుండా రోడ్డుకు ఇరువైపులా మార్జిన్లు ఏర్పాటు చేయాలి. డ్రైనేజి కాలువపై మూతలు ఏర్పాటు చేస్తే ఉపయోగకరంగా ఉంటుంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి

- బి.వీరాస్వామి

సూచికాబోర్డులు ఏర్పాటు తప్పనిసరి



దండుబాట రోడ్డులో పలుచోట్ల మలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనపడక యాక్సిడెంట్లు అవుతున్నాయి. రక్షణ గోడలు నిర్మించటంతో పాటు సూచికబోర్డులు ఏర్పాటు చేయాలి

- ఎన్.శ్రీనివాసరావు

నేడు ఉచిత వైద్యశిబిరం

చీరాలటౌన్: పేరాల గాంధీనగర్‌లోని జూలీన్ స్పోకెన్ఇంగ్లీష్ కోచింగ్ సెంటర్ ఆవరణలో శనివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు జాన్‌జూలియన్, డీవీ శేషగిరిరావు శుక్రవారం ప్రకటనలో తెలిపారు. నేత్ర, దంత, పిల్లల వ్యాధులకు సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

దళితులపై దాడులను అరికట్టాలి

చీరాలరూరల్ : రాష్ట్రవ్యాప్తంగా దళితులు, వెనుకబడిన తరగతులపై జరుగుతున్న దాడులకు నిరసనగా శుక్రవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో చీరాల గడియారస్తంభం సెంటర్‌లోని జ్యోతిరావుఫూలే, ముక్కోణం పార్కులోని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీ చేపట్టారు. ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ అగిరిపల్లిలో రాజకీయపెత్తందారులపై కేసులు నమోదు చేయాలని, గంగపుత్రులో దళితుల పక్షాన పోరాడిన ఉద్యమకారులను హత్య ఘటనను ప్రత్యేక దర్యాప్తుకు ఆదేశించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ ఆర్.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. ఊటుకూరి వెంకటేశ్వర్లు, మాచర్ల మోహన్‌రావు, దేవన నాగేశ్వరరావు, బక్కా జయరామిరెడ్డి పాల్గొన్నారు.

చీరాలలో భారీ వర్షం..పలు ప్రదేశాల్లో నిలిచిన నీరు



మసీదుసెంటర్‌లో నిలిచిన నీరు

చీరాల: చీరాలలో శుక్రవారం భారీ వర్షం కురిసింది. పలు కూడలి ప్రదేశాల్లో వర్షపు నీరు నిలిచి చెరువులను తలపించాయి. స్కూళ్ళు, కాలేజీల విద్యార్థులు ఇబ్బంది పడ్డారు. మసీదు సెంటరు, గడియారస్తంభం సెంటర్, ముక్కోణపు పార్కు సెంటర్‌లో, తహసీల్దార్ కార్యాలయం వద్ద, రైల్వేగేటుకు ఆవల లోతట్టు ప్రాంతంలో వర్షం నీరు చేరింది. వరుసగా వర్షాలు పడుతుండటంతో పేదల వాడలు చిత్తడిగా మారాయి. డ్రైనేజి వసతి సక్రమంగా లేని చోట వర్షం సమయంలో నీరు ఇళ్ళ చుట్టూ చేరింది. ఆకాశం మేఘావృత్తమై ఉండటంతో పాటు చల్లని గాలులు వీస్తుండటంతో ప్రజలు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

సీఈసీ సహాయ ఆచార్యునికి భారత విద్యారత్న అవార్డు



కామేశ్వరరావుని అభినందిస్తున్న అశోక్‌కుమార్

చీరాలటౌన్ : చీరాల ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ విభాగంలో సహాయ ఆచార్యుడిగా పనిచేస్తున్న డాక్టర్ టి.కామేశ్వరరావుకు ఇంటర్నేషనల్ వాణిజ్యమండలి న్యూఢిల్లీ వారు భారతవిద్యారత్న అవార్డు ప్రకటించింది. కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్‌లో కామేశ్వరరావు చేసిన పరిశోధనకు గాను ఈ అవార్డును మాజీ గవర్నర్ భీష్మ నారాయణ్ సింగ్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. శుక్రవారం స్థానిక కళాశాలలో సంయుక్త కార్యదర్శి తేళ్ల అశోక్‌కుమార్, ప్రధాన ఆచార్యులు డాక్టర్ సయ్యద్ కమాలుద్దీన్, కంప్యూటర్స్ విభాగం అధిపతి వెంకటరావు తదితరులు కామేశ్వరరావును అభినందించారు.

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు



పోటీలో పాల్గొన్న విద్యార్థిని

చీరాలరూరల్ : వక్తృత్వ పోటీలలో పాల్గొనే విద్యార్థులు భవిష్యత్‌లో మంచి వక్తలుగా మారుతారని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు తహసీల్దార్ కార్యాలయంలోని మీటింగ్ హాలులో వక్తృత్వ పోటీలు నిర్వహించారు. రక్షిత మంచినీరు-ఆవశ్యకత అనే అంశంపై పోటీ నిర్వహించగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 15న బహుమతులు ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. న్యాయనిర్ణేతలుగా తహసీల్దార్ శ్రీనివాసులు, రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రటరీ హేమంతరావు, రిటైర్డ్ డిప్యూటీ తహసీల్దార్ బి.వి.నరసింహరావు, ఉపాధ్యాయులు రమేష్, ఉమాశంకర్‌లు వ్యవహరించారు.

నంద్యాలలో జగన్‌తో యడం బాలాజీ ప్రచారం

చీరాలటౌన్ : నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంతో వైసీపీ తరుపున శుక్రవారం చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి యడం బాలాజీ, శిల్పా రవికిరణ్‌రెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జగన్‌తో కొంతసేపు ముచ్చటించారు. చీరాల నియోజకవర్గపు పరిస్థితిపై జగన్ ఆరాతీసినట్లు సమాచారం. ఎన్నికల ప్రచారంలో బాలాజీ వెంట వైసీపీ నేతలు బుర్రా మధుసూదన్, సంయుక్తర కార్యదర్శి బాబ్జీ, కె.ప్రసాద్‌రెడ్డి, గాజుల రమేష్, కె.వాసు తదితరులు పాల్గొన్నారు.

చంద్రన్న బీమా నగదు పంపిణీ



నగదు అందజేస్తున్న సీసీ వెంకటస్వామి

చీరాలరూరల్ : వాడరేవు గ్రామానికి చెందిన బక్కా సుబ్బారావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా అతడి కుటుంబసభ్యులు రమణకు చంద్రన్న బీమా పథకం ద్వారా తక్షణసాయంగా రూ.5వేలు వెలుగు ప్రతినిధులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీసీ వెంకటస్వామి మాట్లాడుతూ చంద్రన్న బీమా పథకంలో లేని వారు వెంటనే చేరాలన్నారు. కార్యక్రమంలో బీమామిత్ర నాగరత్నం, పంచాయతీ సెక్రటరీ రమేష్, స్థానికులు పాల్గొన్నారు.

ఘనంగా చిన్న మహాలక్ష్మి తిరునాళ్లు ప్రారంభం

చీరాలరూరల్ : విఠల్‌నగర్‌లో వేంచేసి ఉన్న శ్రీచిన్నమహాలక్ష్మి అమ్మవారి తిరునాళ్ల మహోత్సవాలు శుక్రవారంర ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే తిరునాళ్లలో రోజుకో ప్రత్యేకతతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయాన్నే విశేషపూజా కార్యక్రమాలతో మొదలైన మహోత్సవం మధ్యాహ్నం ఊరేగింపు, సాయంత్రం జాతరలతో భక్తులు అమ్మవారిని ప్రసన్నం చేసుకున్నారు. శనివారం అన్న సంతర్పణ, ఆదివారం భక్తిచిత్రాల ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ వారు తెలిపారు.



అమ్మవారి ఊరేగింపు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా వరలక్ష్మీదేవి వత్రాలు

వేటపాలెం: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మహిళలు ప్రతి ఇంట్లో వరలక్ష్మీదేవి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కొత్తపాలెం రోడ్డులోగల దత్తసిద్ది క్షేత్రంలో 108 మంది దంపతులతో మహాలక్ష్మీ యాగం నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేకపూజలు చేసి మహాలక్ష్మీ జపం వంద సార్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ కె.ప్రవీలాదేవి, అధ్యక్షుడు ప్రత్తి వెంకటసుబ్బారావు, సెక్రటరీ కె.మురళీకృష్ణ, నున్నా శివప్రసాద్, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.



మహాలక్ష్మీదేవి యాగంలో భక్తులు

చీరాలలో సినిమాలు

థియేటర్	సినిమా
మోహన్	జయ జానకి నాయకా
సంగం	లై
సాయిప్యాలెస్	నక్షత్రం
శాంతి	నేనే రాజు-నేనే మంత్రి

సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం

ముండ్లమూరు : సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మారెళ్ళ ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం వైద్యాధికారి బి. వెంకట్రావు సూచించారు. శంకరాపురంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి వైద్య సలహాలు ఇచ్చారు. అనంతరం గ్రామసర్పంచ్ కె. శ్రీనివాసరావుతో కలిసి వీధులను పరిశీలించారు. ప్రధానంగా వీధులను శుభ్రపరుచుకోవడం వల్ల వ్యాధులు దరిచేరవని సూచించారు. గ్రామంలోని మురికికాల్వల్లో పేరుకుపోయిన చెత్త, చెదారాన్ని తొలగించాలని కోరారు. డెంగ్యూ వ్యాధి పట్ల ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ



రేపూడి సుధాకర్
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ
తాళ్లూరు

నీటి ఎద్దడి గల గ్రామాలకు ట్యాంకర్లు

ప్రశ్న : తాళ్లూరు మండలంలో తాగునీటి సరఫరాకు ఎన్ని ట్యాంకర్లను వినియోగిస్తున్నారు?

జవాబు : మండలంలో నీటి సమస్య తీవ్రంగా వున్న 10 గ్రామాలకు 60 ట్యాంకర్లను వినియోగిస్తున్నాం. 30 ట్యాంకర్లను పశువులకు తాగునీటి కోసం కేటాయించాం.

ప్రశ్న : నీటి సరఫరా ఎలా ఉంది?

జవాబు: తొలుత మంజూరు చేసిన 40 ట్యాంకర్లు చాలకపోవటంతో పశువులకు అదనంగా మరో 20 ట్యాంకర్లను మంజూరు చేయించాం. ప్రస్తుతం అందరికీ నీటిని సరఫరా చేస్తున్నాం.

ప్రశ్న : తాగునీటి ట్యాంకులను క్లోరినేషన్ చేశారా?

జవాబు : మండలంలోని 18 మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లించాము.

ప్రశ్న : చేతిపంపుల మరమ్మతులు ఎంతవరకూ వచ్చాయి?

జవాబు : చేతి పంపుల మరమ్మతులకు 5లక్షల 20వేల రూపాయల మంజూరు కావడంతో పంపులకు అవసరమైన సామగ్రిని కొనుగోలు చేశాం.గ్రామాల్లో చేతిపంపులు మొరాయిస్తే తక్షణమే మా దృష్టికి తీసుకురావాలి. తద్వారా వెంటనే మరమ్మతులు చేయిస్తాం.

- తాళ్లూరు

'జలసిరి'కి మోక్షం లేదా?

బోర్లు మంజూరు చేశారు-సోలార్ పరికరాలు మరిచారు

దొనకొండ : జలసిరి బోర్లు ఎప్పుడు వినియోగంలోకి వస్తాయని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలోని రైతులకు ప్రభుత్వం 450 జలసిరి బోర్లు మంజూరు చేసింది. 8 నెలల కిందట రైతుల పొలాల్లో వాటిని వేశారు. బోర్లు వేయించుకున్న రైతులకు సోలార్ పంప్‌సెట్ వేసేందుకు రాయితీ కల్పించింది. ఎస్సీఎస్టీలు రూ.6వేలు, బీసీ, ఓసీలు రూ.25వేలు డీడీ ద్వారా చెల్లిస్తే రూ.3లక్షల విలువచేసే సోలార్ పరికరాలను రైతులకు అందించాల్సి ఉంది. అయితే చాలా మంది రైతులు ఆరు నెలల కిందట డీడీ తీసి అధికారులకు అందజేసినా ఇంతవరకూ వాటిని బిగించలేదు. దీంతో జలసిరి బోర్లు వినియోగంలోకి రాలేకపోయాయి. ఇప్పటికైనా తమకు సోలార్ పరికరాలు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.



జలసిరి బోరు

విద్యుత్ పరికరాలు ఏవీ?

వెంకటేశ్వర్లు, రైతు,దొండపాడు



జలసిరి బోరుకు సోలార్ పరికరాలు అమర్చేందుకు ఆరు నెలల కిందట రూ.25వేల డీడీ చెల్లించినా ఫలితం లేకపోయింది. బోరులో సమృద్ధిగా నీళ్లు ఉన్నా విద్యుత్ పరికరాలు లేకపోవడంతో దానిని వినియోగించలేకపోతున్నాం.

వచ్చేనెలలో ఇస్తాం

కిశోర్‌బాబు, ఉపాధి ఈసీ



జలసిరి బోర్లు వేయించుకున్న రైతులకు వచ్చేనెల మొదటి వారంలో సోలార్ పంప్‌సెట్లు అందజేసేందుకు చర్యలు చేపడతాం. మండలంలో గతంలో 10 మంది, ప్రస్తుతం 40మంది రైతులు బ్యాంకు డీడీలు అందజేశారు.

వైభవంగా మహాలక్ష్మమ్మ జాతర



మహాలక్ష్మమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ముండ్లమూరు : ఉమామహేశ్వర అగ్రహారంలో మహాలక్ష్మమ్మ జాతర శుక్రవారం కన్నుల పండుగగా జరిగింది. ఏటా శ్రావణమాసం రెండో శుక్రవారం జాతర జరగడం ఆనవాయితీ. ఈ ఏడాది కూడా జాతరకు మూడు రోజుల ముందుగానే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం వడియ వంశస్థులు పసుపు కుంకుమ ఇచ్చి జాతరను ప్రారంభించారు. ఉదయాన్నే వడపప్పు ఇవ్వడంతో పూజాకార్యక్రమాలు ప్రారంభించారు. ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులతో అమ్మవారి ఆలయం పోటెత్తింది. మహాలక్ష్మమ్మ తమను చల్లగా చూడు అంటూ వేడుకున్నారు. భక్తజన కల్పవల్లిగా గుర్తింపు పొందిన మహాలక్ష్మమ్మను విజయవాడ, గుంటూరు, నర్సరావుపేట, మహారాష్ట్రలోని తారవన్ ప్రాంతాల ప్రజలు దర్శించుకొని ప్రత్యేక పూజలుచేశారు.ఆలయ కమిటీ అన్నదానం చేసింది. జాతర సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఆకట్టుకున్న విద్యుత్‌ప్రభలు

మహాలక్ష్మమ్మ జాతర సందర్భంగా ఆలయ కమిటీ తరుపున ఒక విద్యుత్ ప్రభ, వైసీపీ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు. ఆ ప్రభలపై పాటకచేరి, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయన్న నమ్మకంతో భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు.

భారీ బందోబస్తు ఏర్పాటు

జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు దర్శి సీఐ కేవీ రాఘవేంద్ర ఆధ్వర్యంలో ముండ్లమూరు, తాళ్ళూరు, కురిచేడు, పి. బాలరంగయ్య, వి. మహేష్, కిషోర్‌బాబు వందమంది పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

వైభవంగా వరలక్ష్మి వ్రతం

త్రిపురాంతకం: శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రం బాలా త్రిపుర సుందరీ దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు ఉదయాన్నే పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారి ఆల య ప్రాంగణంలో పొంగళ్ళు, నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా చిన మస్తాదేవికి ప్రత్యేక పూజలు, బాలా త్రిపుర సుందరీదేవి అమ్మవారికి అర్చనలు, కుంకుమ పూజలు చేశారు. భక్తులతో ఆలయ ప్రాంగణంలో క్యూలైనులో కిటకిటలాడాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పాలంక ప్రసాదశర్మ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

దర్శి : ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా దర్శి మండలానికి కొత్తగా 40 మంది ఉపాధ్యాయులు చేరుకున్నట్లు ఎంఈవో కె. రఘురామయ్య తెలిపారు. 15 మంది ఉపాధ్యాయులు దర్శి మండలం నుంచి ఇతర మండలాలకు బదిలీపై వెళ్లినట్లు ఆయన తెలిపారు.

నేడు ఉపాధి పథకం లబ్ధిదారులతో సమావేశం

దొనకొండ : స్వయం ఉపాధి పథకానికి ఎంపికైన లబ్ధిదారుల సమావేశం తన కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ తెలిపారు. యూనిట్ల ఏర్పాటు, సబ్సిడీ రుణం సద్వినియోగం తదితర అంశాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. అలాగే లబ్ధిదారుల సందేహాలను కూడా నివృత్తి చేస్తామన్నారు. కాపు, బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ రుణాలకు ఎంపికైన లబ్ధిదారులంతా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

దర్శి సినిమాలు

వెంకటేశ్వర	ఫిదా
శ్రీనివాస	నక్షత్రం
శివశంకర్	గౌతమ్‌నంద
భాస్కర్	బుడ్డారెడ్డిపల్లి బ్రేకింగ్ న్యూస్

ఏకధాటిగా కురిసిన వర్షం

దర్శి : దర్శిలో శుక్రవారం సాయంత్రం భారీవర్షం కురిసింది. సాయంత్రం 3:30గంటల నుంచి 4:30గంటల వరకు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. వాగులు, చెరువుల్లో వరద నీరు చేరింది. మూడు రోజుల కిందట కురిసిన వర్షంతో పైర్లు కొంతవరకూ పెరిగాయి. ప్రస్తుతం కురిసిన భారీవర్షానికి కంది, సజ్జ, జొన్న, పైర్లు మరింత పెరిగే అవకాశం ఉంది. విస్తారంగా వర్షాలు కురవడంతో అన్నదాతలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కురిచేడు : కురిచేడులో శుక్రవారం సాయంత్రం ఓ మోస్తరు వర్షం కురిసింది. మెట్టపంటలకు వర్షం ఎంతో మేలు చేస్తుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు రైతులు ఆశించిన స్థాయిలో వర్షం పడలేదు. దీంతో గ్రామదేవతలకు పూజలు చేశారు.

ముండ్లమూరు : మండలంలోని పలుగ్రామాలలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఉక్కపోత, సాయంత్రానికి ఉరుములు, మెరుపులతో పాటు వర్షం కురిసింది. పెద ఉల్లగల్లు, పులిపాడు, కెల్లంపల్లి, రెడ్డినగర్, ముండ్లమూరు, నాయుడుపాలెం, సింగనపాలెం గ్రామాలలో వర్షం కురిసింది. తమ పైర్లకు ఈ వర్షం ఉపకరిస్తుందని రైతులు సంబరపడుతున్నారు.

చెక్ డ్యామ్‌లకు జలకళ



నాగంబొట్లపాలెం చెక్ డ్యామ్‌లో చేరుతున్న వర్షపు నీరు

తాళ్లూరు : మండలంలో శుక్రవారం కురిసిన వర్షంతో చెక్‌డ్యామ్‌లు, చెరువులు కళకళలాడుతున్నాయి. సాయంత్రం పూట భారీవర్షం కురిసింది. నాగం బొట్లపాలెం పరిసర గ్రామాల్లో కురిసిన వర్షానికి చుక్కనీరు లేని వాగులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయి. వాగులపై నిర్మించిన చెక్ డ్యామ్‌ల వద్ద, ప్రస్తుతం నిర్మిస్తున్న చెక్‌డ్యామ్‌ల వద్దనీరు నిలవలు వుండడంతో రైతులు ఊరట చెందారు. వ్యవసాయ సాగుకు సన్నద్ధమయ్యారు.

కరువు సహాయక చర్యలు చేపట్టాలి

పెద్ద దోర్నాల: వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో తీవ్రంగా నష్టపోయిన రైతాంగానికి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు డి.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ మూడేళ్ళ వరుస కరువులతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ఎటువంటి సహాయక చర్యలు చేపట్టకపోవటం దారుణమని అన్నారు.

రైతు సంఘం నాయకులు టీసీహెచ్ చెన్నయ్య మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి సరిపడా నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు ఈ నెల 13 నుంచి 17వ తేదీ వరకు జిల్లాలో పర్యటించి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు ఈ నెల 18న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

రెండు వ్యాధులకు ఒకే టీకా

ఎర్రగొండపాలెంరూరల్ : తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ప్రభుత్వం ఎంఆర్ టీకాల కార్యక్రమం చైతన్య హైస్కూల్‌లో నిర్వహించారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు ఈ టీకాలు వేశారు. అంగన్ వాడీలు, పాఠశాలలు, వార్డులు గ్రామాలలో టీకాలు పిల్లలందరికీ వేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. తల్లిదండ్రులు తప్పనిసరిగా పిల్లలకు ఎంఆర్ టీకా వేయించాలని సూచించారు.

వ్యాక్సిన్‌తో వ్యాధుల మాయం

దొనకొండ : ఎంఆర్ వ్యాక్సిన్ ద్వారా వ్యాధులను నివారించవచ్చునని వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ అధికార ప్రతినిధి ఆర్ మురళీకృష్ణ సూచించారు. పోలేపల్లి పాఠశాల విద్యార్థులకు వ్యాక్సిన్ తీరును శుక్రవారం ఆయన పరిశీలించి ఆరోగ్యసిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. అనంతరం దొనకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్‌కు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన పెంచాలని సూచించారు. పరిశుభ్రతతో వ్యాధులు దరి చేరవన్నారు. డాక్టర్ హెప్సీభాకు, హెచ్‌ఈవో కాటే చంద్రశేఖర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.


డ్రిప్ విధానాన్ని వివరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

డ్రిప్ ద్వారా ఎరువుల సరఫరా

దర్శి : డ్రిప్ విధానం ద్వారా దానిమ్మ తోటలకు ఎరువులు అందించి అధికదిగుబడి పొందాలని నాగార్జున ఫర్టిలైజర్స్ రీజనల్ మేనేజర్ కృష్ణకిషోర్ సూచించారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో నాగార్జున ఫర్టిలైజర్స్ ఆధ్వర్యంలో దానిమ్మ తోటలకు డ్రిప్ ద్వారా నీటితోపాటు ఎరువులను అందించే విధానంపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. డ్రిప్ ద్వారా తక్కువనీరు, తక్కువ ఎరువుతో పంటలు పండించి పెట్టుబడి ఖర్చు తగ్గించుకోవచ్చునని సలహా ఇచ్చారు. డ్రిప్ ద్వారా ఎరువులు వాడే విధానాన్ని వివరించారు. కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

మోటుపల్లిలో వైద్యశిబిరం


వైద్య శిబిరంలో రోగిని పరీక్షిస్తున్న డాక్టర్

దర్శి : రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు షష్టిపూర్తి సందర్భంగా మోటుపల్లిలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. మాజీ ఎంఎల్‌ఏ నారపుశెట్టి పాపారావు దీనిని ప్రారంభించారు. టీడీపీ నాయకులు పి. రమణారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు ఈ కార్యక్రమంలో పాపారావు మాట్లాడారు. సామాజిక సేవ కోసం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు. కందుకూరు కోటారెడ్డి ఆస్పత్రి వైద్యులు 282 మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఎన్టీఆర్ వైద్యసేవ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ రాజేష్‌కుమార్ శిబిరాన్ని పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎఎంసీ ఛైర్మన్ సూరె చినసుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు సుబ్బారావు, ఎన్టీఆర్ వైద్యసేవ డివిజనల్ టీం లీడర్ కె. పీరారెడ్డి, టీడీపీ నాయకులు బి. రామచంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


శిద్దాకు ఎంపీపీ వెంకట్రావు సత్కారం


శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న దర్శి టీడీపీ నేతలు


ఒంగోలు వెళ్లిన దొనకొండ టీడీపీ నేతలు

వెల్లువెత్తిన అభిమానం

‘శిద్దా’ షష్ట్యబ్ది ఉత్సవాలకు తరలిన జనం : ప్రత్యేక ఏర్పాట్లు చేసిన టీడీపీ అగ్ర నేతలు

దర్శి : రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా లక్ష్మీపద్మావతి దంపతుల షష్టిపూర్తి శుక్రవారం ఒంగోలు జరగడడంతో దర్శి మండల టీడీపీ నేతలు పెద్దఎత్తున తరలివెళ్లారు. మాజీ ఎంఎల్‌ఏ నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ ఛైర్మన్ సూరె చినసుబ్బారావు, దర్శి ఎంపీపీ పూసల సంజీవయ్య, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీలు ఫణిదపు వెంకట్రామయ్య, బి.బాలయ్య, దర్శి సర్పంచ్ జీసీ గురవయ్య, దర్శి మండల టీడీపీ అధ్యక్షుడు నారపుశెట్టి పిచ్చయ్య, మాజీ అధ్యక్షుడు బొట్ల కోటేశ్వరరావు, గొర్రె సుబ్బారెడ్డి, జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బొగ్గవరపు సుబ్బారావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు అచ్యుత ప్రకాష్, మేడా హనుమంతరావు తదితరులు మంత్రి శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

దొనకొండ : శిద్దా షష్టిపూర్తి వేడుకలకు ఎంపీపీ నాగులపాటి గాలెమ్మ, శివకొటేశ్వరరావుల నేతృత్వంలో మండల ప్రజలు పెద్దఎత్తున తరలివెళ్లారు. మండల టీడీపీ అధ్యక్షుడు మోడి వెంకటేశ్వర్లు, దర్శి ఏఎమ్‌సీ డైరెక్టర్ దుగ్గెంపూడి చెంచయ్య, నాయకులు పత్తి వెంకటేశ్వర్లు, ఫణిదపు అనంతరాములు, పురుషోత్తం సత్యానందం, కొమ్మతోటి సుబ్బారావు,ఎన్ వెంకటేశ్వరరెడ్డి, మోడి ఆంజనేయులు, యగ్గోని యల్లారెడ్డి, షేక్ తోహీద్, పి. రామలింగయ్య, తోటా కొటేశ్వరరావు, బండారు శ్రీను, యరగొర్ల బసవయ్య, బొరిగొర్ల ఏడుకొండలు, నిమ్మకాయల సుబ్బారెడ్డి, వడ్లమూడి చెన్నయ్య, తహసీల్దార్ కావేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అనుమల్ల రాజేందర్ తదితరులు శిద్దా దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

తాళ్లూరు : శిద్దా దంపతులను మండల టీడీపీ అధ్యక్షుడు శాగంకొండారెడ్డి, మానంరమేష్ బాబు,షేక్ పెదకాలేషా, బి ఓబులరెడ్డి, మన్నేపల్లి సమర తదితరులు గజమాలతో సత్కరించారు. కార్యక్రమంలో శాగంకొండారెడ్డి, మానం రమేష్‌బాబు, షేక్ పెదకాలేషా, మారం ఇంద్రసేనారెడ్డి, ఇడమకంటి వెంకటరెడ్డి, మన్నేపల్లి సమర, బి ఓబులరెడ్డి, మేడగం చంద్రశేఖరరెడ్డి, వల్లభనేని సుబ్బయ్య, ఎన్‌హనుమంతరావు, తూము శివనాగిరెడ్డి,విద్యాసాగర్, నుసుం ఆదినారాయణరెడ్డి,గాడిపర్తి లక్ష్మీనారాయణ, రాచకొండ వెంకట్రావు పాల్గొన్నారు.

కురిచేడు : శిద్దా షష్టిపూర్తి ఉత్సవానికి మండల టీడీపీ నేతలు పెద్దఎత్తున ఒంగోలు తరలివెళ్ళారు. మండల టీడీపీ అధ్యక్షుడు కాట్రాజు నాగరాజు, మొగలు మస్తాన్‌వలి, అంకయ్య, పెద్దిరెడ్డి, గురున్నాథం, బొల్లేపల్లి ఆదినారాయణ, సాంబయ్య, ఏడుకొండలు, పాపారావు, బాలగోవింద్, వెంకటేశ్వర్లు, సుబ్బారావు, పావులూరి కోటిలింగయ్య, యాదగిరి వెంకటేశ్వర్లు, వరికూటి వెంకటేశ్వర్లు, మల్లిశెట్టి నాగేశ్వరరావు తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ముండ్లమూరు : రాష్ట్ర మంత్రి శిద్దా రాఘవరావు దంపతులను ఎంపీపీ మందలపు వెంకట్రావు గజమాలతో సత్కరించారు. మంత్రికి షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో మాజీ జెడ్పీటీసీ సభ్యులు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసరావు, దర్శి నియోజకవర్గ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మేదరమెట్ల వెంకట్రావు, మండల టీడీపీ అధ్యక్షుడు సుంకర రాఘవరెడ్డి, పీడీసీసీ బ్యాంకు డైరెక్టర్ కె. చంద్రమౌళి, రఘురామ్ కంపెనీ అధినేత రఘు, చిరుమామిళ్ళ శ్రీధర్, జాష్టి వీరయ్యచౌదరి, నాగినేని నాగేశ్వరరావు, సర్పంచులు ఇందూరి పిచ్చిరెడ్డి, ఎస్. ఏడుకొండలరెడ్డి, జిల్లెళ్ళమూడి పార్వతీ చౌదరి, చావా బ్రహ్మయ్య, మాలెంపాటి మల్లిఖార్జునరావు, నీటి సంఘాల అధ్యక్షుడు వాతల వెంకటసుబ్బారెడ్డి, శ్రీశైలం దేవస్థానం మాజీ డైరెక్టర్ పలగాని యల్లామందరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వరగాని పౌలు, బత్తిన సురేష్, తాతపూడి తెల్లయ్య ఉన్నారు.


శిద్దా దంపతులను సత్కరిస్తున్న తాళ్లూరు నేతలు


పుష్పగుచ్ఛం అందజేస్తున్న మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి


షష్టిపూర్తి ఉత్సవానికి వెళ్లిన బయ్యావరం టీడీపీ నేతలు

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

మార్కాపురంవన్‌టౌన్: పవిత్ర శ్రావణ శుక్రవారాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక చెన్నకేశవ స్వామి ఆలయంలో రాజ్యలక్ష్మి మాతకు ప్రత్యేక పూ జలు, కుంకుమార్చన నిర్వహించారు. జ గదాంబ మాతకు ప్రత్యేక పూజలు చే శారు. అమ్మవారిశాలలో వాసవీ మాతకు వెండిచీరను అలంకరించి, పూజలు చేశారు. సత్యనారాయణ స్వామి ఆలయంలో రమాదేవికి ప్రత్యేక పూజలు ని ర్వహించారు. మహిళలు వరలక్ష్మి వ్రతా లు ఆచరించి పూజలు నిర్వహించారు.


ప్రత్యేక అలంకరణలో జగదాంబ దేవి

ముగిసిన ఆరాధనోత్సవాలు

గత నాలుగు రోజులుగా స్థానిక గురు రాఘవేంద్ర స్వామి మఠంలో నిర్వహిస్తున్న రాఘవేంద్రుని ఆరాధన మహోత్సవాలు శుక్రవారం ముగిసాయి. పూర్వారాధన, మధ్యారాధన, ఉత్తరారాధన, రథోత్సవం నిర్వహించిన అనంతరం శుక్రవారం రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అర్చకులు బిళిగిరి రాఘవేంద్రాచార్యులు సుప్రభాత సేవ, ఉ త్సవరాయుల పూజలు నిర్వహించారు. మహిళలు విష్ణు సహస్రనామ భజన గా వించారు. బృందావన సేవా సమితి భక్తులకు అన్నదానం నిర్వహించింది. సేవా సమితి అధ్యక్షుడు కొత్త లక్ష్మినారాయణ, కార్యదర్శి మొగిలి లక్ష్మి సు బ్బయ్య, కోశాధికారి ఇ మ్మడిశెట్టి శ్రీనివాసమూర్తి పర్యవేక్షించారు.

చంద్రన్న నగదు అందజేత

లింగసముద్రం:లింగసముద్రం పంచాయతీలోని బలిజపాలెంలో కిడ్నీవ్యాధితో మృతిచెందిన ఉమ్మడిశెట్టి రంగారావు(42) కుటుంబానికి చంద్రన్న భీమా నగదు 5వేల రూపాయలను అందజేశారు. రంగారావు శుక్రవారం ఉదయం చనిపోయాడు. ఈ విషయం తెలిసిన భీమామిత్ర పార్వతి స్థానిక సర్పంచ్ యు నాగేశ్వరరావుతో కలిసి రంగారావు భార్య అరుణకు దహన సంస్కార ఖర్చులకు ఈ నగదును అందజేశారు. మిగిలిన 25వేల రూపాయలను త్వరలో అందజేస్తామన్నారు.

సంఘాలుగా ఏర్పడి వ్యాపార దృక్పథంతో పనిచేయాలి

● **ఎమ్మెల్యే పోతుల రామారావు**

కందుకూరు : రైతులు సాంప్రదాయ పద్ధతులను విడనాడి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవటంతో పాటు వ్యవసాయంలో వ్యాపార దృక్పథాన్ని అలవర్చుకోవాలని కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావు కోరారు. మండలంలోని కమ్మవారిపాలెం, మహదేవపురం, అనంతసాగరం గ్రామాలలో శుక్రవారం ఆయన పర్యటించారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలను తెలుసుకోవటం, గ్రామాల అభివృద్ధికి చేపట్టాల్సిన కార్యక్రమాలపై ప్రజల ప్రాధాన్యాలను గుర్తించేందుకు నిర్వహిస్తున్న గ్రామసభలలో భాగంగా ఆయన అధికారులతో కలిసి ఈ గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజల విజ్ఞాపనలు ఆలకించటంతో పాటు ఎమ్మెల్యే పోతుల రామారావు ప్రజలకు సూచనలు చేశారు. ప్రధానంగా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకునేందుకు పాటించాల్సిన పద్ధతులను, వ్యవసాయ రంగంలో ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాల పట్ల అవగాహన పొంది వాటిని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకతను వివరించారు. పది పదిహేను మంది రైతులు ఒక సంఘంగా ఏర్పడి తమ వద్ద ఉన్న పంట ఉత్పత్తుల విక్రయాలకు కృషి చేస్తే మంచి ధర పొందే అవకాశం ఉంటుందని చెప్పారు. తాము ఈ పంట పండిస్తాం, ఇంత



కమ్మవారిపాలెంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోతుల రామారావు

పరిమాణం సరఫరా చేయగలమని రైతులు సంఘంగా ముందుకొస్తే ఎంత ధర చెల్లించేది ముందుగానే తెలియజేసి అగ్రిమెంటు చేసుకునే సంస్థలు అనేకం ఉన్నాయని ఆ దిశగా రైతులు ప్రయత్నిస్తే కేవలం తమ పంట ఉత్పత్తులు అమ్ముకోవటంతో పాటు గ్రామంలోని మిగిలిన రైతులకు కూడా న్యాయం చేయగలుగుతారని వివరించారు. ఈ పద్ధతిలో అనూహ్యంగా మార్కెట్‌లో తమ పంట ఉత్పత్తులు ఏటా అమ్ముకునే ధరలకన్నా రెట్టింపు ధరకు విక్రయించుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆ దిశగా యువ రైతులు ఆలోచనలు చేయాలని సూచించారు. కమ్మవారిపాలెం గ్రామంలో స్మశాన వాటిక దళితులకు, గ్రామస్తులకు ఒకటే ఉన్నందున వేర్వేరుగా స్మశాన వాటికలు అభివృద్ధి చేయించాలని వారు విజ్ఞప్తి చేయగా తగినచర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మహదేవపురం గ్రామంలో వృద్ధాప్య పింఛన్లు, పక్కా గృహాల మంజూరులో అందరికీ న్యాయం జరగటం లేదని పలువురు ఎమ్మెల్యే పోతుల రామారావుకి ఫిర్యాదు చేశారు. గతంలో పింఛన్లు పొందుతున్న వారివి కూడా కొన్ని తీసివేశారని, తమకు మరో ఆధారం లేనందున న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేయగా ఎమ్మెల్యే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్‌టి కాలనీకి రోడ్డు ఏర్పాటు చేయాలని, ఇల్లు మంజూరు చేయాలని పలువురు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మాజీఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఎంపిపి సలహాదారు గుళ్లా శ్రీనివాసరావు, నార్నె రోశయ్య, పోతుల రాజేంద్రప్రసాదు, ఎంపిడిఓ జి.హనుమంతరావు, వివిధ శాఖల అధికారులు, బెజవాడ రాజేష్, భైరపనేని కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

అంకమ్మతల్లి తిరుణాళ్లకు ఏర్పాట్లు పూర్తి

గుడ్లూరు: మండలంలోని మిట్టపాలెం, వడియరాజుల పాలెంలలో ఉన్న శ్రీఅంకమ్మతల్లి తిరునాళ్ల మహోత్సవ వేడుకలు చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం రాత్రికి అమ్మవారి సముద్రస్నాం కార్యక్రమంతో వేడుకలు ప్రారంభిస్తారు. మూడు రోజుల పాటు తిరునాళ్ల నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు కందుల చినఅంజయ్య తెలియజేశారు.

నేడు గంగమ్మ, బంగారమ్మ విగ్రహాల ప్రతిష్ట

గుడ్లూరు: మండల కేంద్రమైన గుడ్లూరు శివారులలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయాల్లో గంగమ్మతల్లి, బంగారమ్మతల్లి నూతన విగ్రహాలను శనివారం ప్రతిష్ఠించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ నలుమూలల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.

సీనియర్ అసిస్టెంట్ రవిశంకర్ మృతి

లింగసముద్రం:గతంలో లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ సెలవుపై వెళ్ళిన బి.రవిశంకర్(38)అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతిచెందినట్లు తహసీల్దార్ కార్యాలయం అధికారులు, సిబ్బంది తెలియజేశారు. ఆయన మృతికి సంతాపం తెలిపారు.

లింగసముద్రంలో ఓ మోస్తరు వర్షం

లింగసముద్రం:మండల కేంద్రమైన లింగసముద్రంతో పాటు పరిసర గ్రామాలలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది.మధ్యాహ్నం వరకు ఎండ తీవ్రంగా కాసినప్పటికి 3గంటల నుంచి ఆకాశం మేఘావృతం కావడంతో వాతావరణం చల్లబడి ఓ మోస్తరు వర్షం కురిసింది. ఈ వర్షానికి పత్తి, ఇతర మెట్ట పంటలు కొద్దిగా ఊపిరి పోసుకున్నాయి.

విధుల్లో చేరిన నూతన ఉపాధ్యాయులు

లింగసముద్రం: ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిల్‌లో లింగసముద్రం మండలానికి 22 మంది ఉపాధ్యాయులు రాగా వారు స్థానిక ఎంఆర్‌సి కార్యాలయంలో జాయినింగ్ రిపోర్టులు సమర్పించారు. ఈ సందర్భంగా జాయినింగ్ రిపోర్టులు స్వీకరించిన ఉపాధ్యాయ సంఘాల ఉపాధ్యాయులు రమణమూర్తి, సుధాకర్‌లు మాట్లాడుతూ మండలంలోని పాఠశాలల నుంచి 44 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా వారిలో 18 మంది లింగసముద్రం మండలంలోని పలు గ్రామాలలోని పాఠశాలలకు బదిలీ అయ్యారని చెప్పారు. మరో 22 మంది ఉపాధ్యాయులు బయటి మండలాలకు బదిలీ అయినారని చెప్పారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఉపాధ్యాయులను ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ ఆదినారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కిలారి వెంకటేశ్వర్లు, ఇతర ఉపాధ్యాయులు స్వాగతం పలికారు. ఎస్టీయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణ మాట్లాడుతూ మండలానికి బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు బాధ్యతలు చేపట్టే సమయంలో మండలంలోని ఉపాధ్యాయులు రిలీవ్ అయ్యే సమయంలో ఎంఈఓ టివిఎల్ కాంతారావు లేకపోవడం శోచనీయమన్నారు. ఈ విషయమై ఎంఈఓ టివిఎల్ కాంతారావు వివరణ కోరగా తాను ఇన్‌చార్జ్‌గా ఉన్న వలేటివారిపాలెం మండలంలో ఉన్నట్లు ఆయన చెప్పారు.



ఉపాధ్యాయులను అభినందిస్తున్న సంఘాల నాయకులు



దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

వైభవంగా రామాలయ ప్రారంభోత్సవం

లింగసముద్రం:లింగసముద్రంలోని రజక కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీసీతారాముల దేవాలయ ప్రారంభమహోత్సవం వైభవంగా జరిగింది. శుక్రవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో భక్తులు దేవాలయాన్ని ప్రారంభించి ఆలయం గర్భగుడిలో సీతారాముల చిత్రపటాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీకి చెందిన పలువురు పురుష, మహిళా భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం ఏర్పాటు చేశారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

లింగసముద్రం: ఆకర్షణీయమైన బోధన ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మండలంలోని విఆర్‌కోట కాంప్లెక్స్ ఛైర్మన్ తన్నీరు బాలాజీ చెప్పారు. శుక్రవారం కాంప్లెక్స్ పరిధిలోని అన్నెబోయినపల్లి, తూనుగుంట పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తూనుగుంట పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు విజయ్ కుమార్ ఉపాధ్యాయిని బండారు తిరుమల ఆకర్షణీయమైన ఆంగ్ల బోధన ద్వారా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సులభతరంగా బోధించడాన్ని అభినందించారు. అనంతరం అన్నెబోయినపల్లి యుపి పాఠశాలలో విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేష్, వెంకట్రావు, బాషా, చంద్రకుమార్, సైదాబేగం తదితరులు పాల్గొన్నారు.



తనిఖీ చేస్తున్న బాలాజీ

ఖాళీ బిందెలతో మహిళల నిరసన

కందుకూరు : తాగునీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలంలోని కొండముడుసుపాలెం గ్రామంలో మహిళలు ఖాళీ బిందెలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్‌సి కాలనీకి గత ఆరు నెలలుగా నీటి సరఫరా జరగకపోతున్నా పట్టించుకోవటం లేదని నిరసన వ్యక్తం చేస్తూ మహిళలు ఖాళీ బిందెలతో కందుకూరు - గుడ్లూరు - తెట్టు (కెజిటి) రోడ్డులో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.గ్రామంలోని అధికారపార్టీ నాయకులు, సర్పంచ్ మధ్య వర్గ విబేధాల కారణంగా పనులు సక్రమంగా చేయటం లేదని, కనీసం తాగునీటి సరఫరా కూడా జరగకుండా చేస్తుండటంతో తాము నానా అవస్థలు పడుతున్నామని వారు ఆందోళనకు దిగారు. కందుకూరు రూరల్ పోలీసులు రంగ ప్రవేశం చేసి ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా నిరసన తెలుపుకోవాలని సూచించి వారిని అక్కడి నుండి పంపించివేశారు. ఈ సందర్భంగా సిపిఐ, సీపీఎం నాయకులు కె.వీరారెడ్డి, జి.వెంకటేశ్వర్లు తదితరులు మాట్లాడుతూ సర్పంచ్‌తో మాట్లాడి సమస్య పరిష్కరించుకోవాలని మహిళలకు సూచించారు.



నిరసన తెలుపుతున్న మహిళలు

'చైతన్య'లో విద్యార్థులకు ఎన్నికలు

కందుకూరు : కోవూరు రోడ్డులోని శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ క్రాంతి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు ఎన్నికలు నిర్వహించారు. విద్యార్థులకు ఓటు హక్కు వినియోగించుకునే విధానం, నాయకుడిని ఎన్నుకోవటంలో తీసుకో వాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థి నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని, ఓటు హక్కుని సక్రమంగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా క్రాంతి కోరారు. చిన్ననాటి నుండే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించటానికి అవెంతో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య రీజనల్ అధికారి అనిల్, ఉపాధ్యాయులు, క్యాంపస్ ఇన్‌చార్జ్ షేక్ షావలి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

● సినిమాలు

కందుకూరు

రాజ్	- ఫిదా
యువరాజ్	- నేను లోకల్
ప్రశాంతి	- నక్షత్రం
కోటేశ్వర	- నేనే రాజు నేనే మంత్రి
రాఘవ స్క్రీన్-1	- జయ జానకి నాయక
రాఘవ స్క్రీన్-2	- లై

రాళ్ళపాడు-రోళ్ళపాడు పథకం ప్రధాన పైప్‌లైన్ లీకేజీకి అడ్డుకట్ట



లింగసముద్రం:రాళ్ళపాడు-రోళ్ళపాడు మంచినీటి పథకం పైప్‌లైన్ లీకేజీ అయి నీరు వృధాగా పోతోంది. వారం క్రితం వాకమళ్ళవారిపాలెం ఆనకట్ట వద్ద రాళ్లపాడు-రోళ్ళపాడు మంచినీటి పథకం ప్రధాన పైప్‌లైన్లను కొన్నింటిని తొలగించి సియో పైపులు వేయడం జరిగింది. అయితే ఈ పైపుల నుంచి శుక్రవారం మధ్యాహ్నం నీరు లీకేజీ కావ డంతో సిబ్బంది వెంటనే స్పందించి మరమ్మత్తులు చేశారు.

ప్రభుత్వ పాఠశాలను చుట్టుముట్టిన సమస్యలు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండ ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాలను సమస్యలు చుట్టు ముట్టాయి. ఆ పాఠశాలలో చదివే విద్యార్థులు మౌలిక వసతులు లేక ఇక్కట్లు పడుతున్నారు. పాఠశాలలో 17 మంది విద్యార్థులు ఉన్నారు. 1నుండి 5 తరగతులు ఉన్నాయి. ఐదు తరగతుల విద్యార్థులు ఒకే తరగతి గదిలో విద్యనభ్యసిస్తున్నారు. రెండవ అదనపు తరగతి స్లాబు పెచ్చులూడి పోయి శిథిలావస్థకు చేరింది. గోడలు నెర్రెలు బారాయి. కూలే దిశలో ఉంది ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు, టీచర్లు ఆందోళన చెం దుతున్నారు. స్లాబు పెచ్చులూడి విద్యార్థులపై పడి గాయాలవుతున్నాయి. అంతేగాక విద్యార్థుల కోసం నిర్మించిన టాయ్‌లెట్‌లు నీటివసతి లేక నిరుప యోగంగా ఉన్నాయి. పాఠశాల చుట్టూ ప్రహరీగోడ లేక ముళ్ళకంచె విషపురుగులు పాఠశాలలోకి వస్తు న్నాయని చెబుతున్నారు. పాఠశాల చుట్టూ దట్టమైన అటవీ చెట్లు ఉన్నందున విషపురుగులు సంచరిస్తు న్నాయని చెబుతున్నారు. పాఠశాలకు వెళ్ళేందుకు దారి సౌకర్యం కూడా లేదు. పాఠశాలకు వెళ్లే రహదారి రోళ్ళు రప్పలు ముళ్ళకంచెతో అధ్వా న్నంగా మారింది. విద్యార్థులకు మినరల్ వాటరు లేక చేతిబోరులోని ఫ్లోరిన్ నీటినే తాగుతున్నారు. ఫ్లోరిన్ నీళ్ళు తాగి విద్యార్థులు దీర్ఘకాలిక వ్యాధుల బారీనపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పం దించి పాఠశాలల విద్యార్థులకు కనీస వసతులు కల్పిం చాలని విద్యార్థులు, టీచర్లు కోరుతున్నారు.



శిథిలావస్థకు చేరిన ఎంపీపీ పాఠశాల



నీటివసతి లేక నిరుపయోగంగా మరుగుదొడ్లు



అధ్వానంగా పాఠశాలకు వెళ్ళే రహదారి



ఫ్లోరిన్ నీళ్ళు కలిగిన బోరే విద్యార్థులకు దిక్కు



వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కృష్ణమూర్తినాయక్

వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించిన డిప్యూటి డీఎం అండ్ హెచ్‌ఓ

కందుకూరు : కందుకూరు పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రూబెల్లా వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని డిప్యూ టి డిఎం అండ్ హెచ్‌ఓ డా. కృష్ణమూర్తి నాయక్ శుక్ర వారం పరిశీలించారు. పట్టణంలోని విజ్ఞాన్ విహార్, శివ సాయి పబ్లిక్ స్కూల్, నాగార్జున ఉన్నత పాఠశాల, సెయింట్ పీటర్స్, గురుదత్తా హైస్కూల్‌లలో డిప్యూటి డిఎం అండ్ హెచ్‌ఓ వ్యాక్సినేషన్‌ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కందుకూరు పట్ట ణంలో పదిహేనేళ్లలోపు బాలబాలికలు 13882 మంది ఉ న్నట్లుగా గుర్తించామని వారిలో 12008 మందికి ఇప్పటికే వ్యాక్సినేషన్ పూర్తి చేశామని తెలిపారు. 9 నెలల నుండి 15 సంవత్సరాల లోపు పిల్లలకు వ్యాక్సినేషన్ తప్పనిసరిగా వేయించాలని ఆయన కోరారు. న్యూమోనియా, మెదడు వాపు, వినికిడి లోపం, గుండె సంబంధిత వ్యాధులు రాకుండా రూబెల్లా వ్యాక్సిన్ వేయించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజరు ఎం.శ్రీ నివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కందుకూరు ప్రాంతంలో వర్షం

కందుకూరు : కందుకూరు ప్రాంతంలో శుక్రవారం ఓ మోస్తరు వర్షం కురవటంతో ప్రజలు ఊపిరి పీల్చు కున్నారు. నెలరోజులుగా వేసవిని తలపిస్తూ ఎండలు మండిపోతుండటంతో మూడో వేసవిని అనుభవిస్తున్న ప్రజలు రెండు రోజులుగా వాతావరణ చల్లబడటంతో ఊ పిరి పీల్చుకున్నారు. మరోపక్క పశుగ్రాసం పైర్లుగా తొల కరి వర్షాలకు సాగుచేసిన జొన్న, పిల్లిపెసర పైర్లు కూడా ఎండిపోతుండటంతో దిక్కుతోచని రైతులు ఈ వర్షంతో ఊపిరిపీల్చుకున్నారు. పాలేరు పరివాహక గ్రా మాలలో మంచి వర్షం కురవగా పొలాల్లో నీరు నిలిచింది. కందు కూరు పట్టణంలోను ఓ మోస్తరు వర్షం కురిసి నప్పటికీ గుడ్లూరు, వలేటివారిపాలెం మండలాల్లో చిరుజల్లులు కురిశాయి.

జీవో నెం.40ను రద్దు చేయకుంటే ఉద్యమిస్తాం

● రాళ్ళపాడు పరిరక్షణ కమిటీ, వామపక్ష సంఘాల నాయకులు

లింగసముద్రం: రాళ్ళపాడు నీటిని చింతలదీవి కామధేను పశుపునరుత్పత్తి కేంద్రానికి తరలించే జీవోనెం.40ను తక్షణమే రద్దు చేయాలని రాళ్ళపాడు పరిరక్షణ కమిటీ, వామపక్ష సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు పెదపవని, చినపవని, సత్యనారాయణపురం, అన్నెబోయినపల్లి, అంగిరేకులపాడు గ్రామాలలో విస్తృతంగా పర్యటిం చారు. ఈ సందర్భంగా రైతు సంఘాల నాయకులు కె వీరారెడ్డి, జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాళ్ళపాడు ప్రాజెక్టు నుంచి కామధేను పశుపునరుత్పత్తి క్షేత్రానికి నీరు తీసుకెళ్లే జీవోనెం.40ను తీసుకొని రావడం వలన రాళ్ళపాడు రైతాంగానికి తీవ్ర నష్టం జరుగుతుందని చెప్పారు. ఈ జీవో వలన రాళ్ళపాడు ఆయకట్టు భూములు బీళ్ళుగా మారే ప్రమాదముందన్నారు. ఇప్పటికే రాళ్ళపాడు ఆయకట్టు రైతులు గడిచిన నాలుగు సంవత్సరాల నుంచి వర్షాలు లేక పంటలు పండక అప్పుల పాలై సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారని చెప్పారు. దీనికితోడు గోరుచుట్టుపై రోకలిపోటు లాగా ఈ జీవోను తీసుకొనిరావడం సరైనది కాదని చెప్పారు. వెంటనే జీవో నెం.40ను రద్దు చేయాలని ఈ నెల 18,19 తేదీలలో కందుకూరు ఆర్డీఓ కార్యాలయం వద్ద రిలే నిరాహారదీక్షలు చేపడుతున్నా మని చెప్పారు. ఈ దీక్షలకు రాళ్ళపాడు ఆయకట్టు రైతాంగం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల న్నారు. ఈ జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాళ్ళపాడు పరిరక్షణ కమిటీ అధ్యక్షులు కాకుమాని మాధవరావు, ప్రాజెక్టు ఆయకట్టు మాజీ అధ్యక్షులు గనిపినేని నరసింహారావు, ప్రచార కమిటీ కార్యదర్శి కంచర్ల మాధవ, రైతులు పాల్గొన్నారు.



చినపవనిలో రైతులతో మాట్లాడుతున్న నాయకులు

జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని ఎమ్మెల్యే పోతులకు వినతిపత్రం

కందుకూరు : జాతీయ రహదారిపై క రేడు ర్యాంపు వద్ద ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామస్థులు కందుకూరు ఎమ్మెల్యే పోతుల రామారావుకి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం కరేడు గ్రా మానికి చెందిన స్వర్ణ పరంధామిరెడ్డి, ఎన్. సుధాకర రెడ్డి, దగ్గుమాటి సుబ్బరామిరెడ్డి, బొడ్డి గోపాలరెడ్డి, పోలుబోయిన శ్రీనివా సులు, ఎం.జ్ఞానేశ్వర రావు, కేశవరపు జాలిరెడ్డి, ఆళ్ళ ఆదిరెడ్డి తదితరులు ఎమ్మెల్యే పోతుల రామారావుని కలిసి జాతీయ రహదారిపై ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకతను వివ రించారు. కరేడు పంచాయితీలో 14 గ్రామాలు ఉం డటమే గాక రమారమి 15వేల మంది జనా భా కరేడులో జీవిస్తున్నారని ఇంత పెద్ద గ్రామానికి జాతీయ రహదారిపై అను సంధా నించే కరేడు ర్యాంపు వద్ద ఓవర్ బ్రిడ్జి లేనందున ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యే నుండే నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడగా విజ్ఞాపన అందజేస్తే పరిశీలించి తగుచర్యలు తీసు కుంటామని తెలిపారు.

మార్జిన్‌లోకి జారిన ఆర్టీసీ బస్సు - తప్పిన పెను ప్రమాదం

లింగసముద్రం: మండలంలోని కొత్తమాలకొండరాయునిపాలెం సమీపంలో శుక్రవారం మధ్యాహ్నం కందుకూరు డిపోకు చెందిన ఆర్టీసి బస్సు కందుకూరు నుంచి కొత్తమాల కొండరాయునిపాలెం మీదుగా విశ్వనాథపురం వెళ్తోంది. వర్షానికి గతంలో తోలిన గ్రావెల్ బురదమయం కావడంతో బస్సు రోడ్డు పక్కకు జారింది. విద్యుత్ స్థంబం నాలుగు అడు గుల దూరం ఉండగానే నిలిచిపోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది. బస్సులో సుమా రు 20 మంది వరకు ప్రయాణికులు ఉన్నారు.

'ప్రకాశం పోలీస్ ' ప్రచారంలో డీఎస్పీ, సీఐ

కందుకూరు : క్రమ శిక్షణ, బాధ్యతాయు తమైన సామాజిక ప్రవర్తనపై ప్రజలకు అవగాహన కల్పిం చటం కోసం జిల్లా పోలీ సు శాఖ తలపెట్టిన కార్యక్ర మంలో భాగంగా పోస్టర్ల ద్వారా ప్రచార కార్యక్ర మాన్ని కందుకూరు డిఎస్పి కె.ప్రకాశరావు శుక్ర వారం ప్రారంభించారు. జిల్లా ఎస్పి భూసారపు సత్య ఏసుబాబు ఆదేశాల మేరకు 'ప్రకాశం పోలీస్' పేరుతో జిల్లా వ్యాప్తంగా ప్రచార కార్యక్రమం తలపెట్టిన విషయం తెలిసిందే. ప్రమాదాల నివారణకు పాటిం చాల్సిన నియమాలు, ర్యాగింగ్, మానవ అక్రమ రవాణా, భిక్షాటన, మద్యం సేవించి వాహనాన్ని నడపటం, తల్లిదండ్రులు మైన ర్లుని పనుల్లో చేర్పించటం తదితర నేరాల పట్ల ప్రజలలో అవగాహన పెంపొందిం చటం లక్ష్యంగా గోడపత్రికలను ముద్రించి ప్రచారంలో భాగంగా కందుకూరు డిఎస్పి స్థానిక ఆర్టీసి బస్టాండ్‌లో బస్‌లు, ఇతర వాహనాలకు గోడపత్రికలను అంటించే కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్ర మాదాల నివారణ అయినా, నేరాల నివారణ అయినా ప్రజల ప్రవర్తనలో మార్పు తీసుకురావటం ద్వారానే సాధ్యమవుతుందని అందు కోసం ప్రచార కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. త్వరలో ర్యాగింగ్ నిరోధానికి చర్యలు తీసు కుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐ కె.నరసింగరావు, పొన్నలూరు ఎస్ఐ సురేష్ , హెడ్ కానిస్టేబుల్ చెంచురామయ్య తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను బస్‌లకు అంటించే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డిఎస్పి కె. ప్రకాశరావు, సిఐ కె. నరసింగరావు

ఎం.నిడమలూరులో 2 సెం.మీ వర్షపాతం

ఎం.నిడమలూరు(టంగుటూరు) : మండలంలోని ఎం. నిడమలూరులో శుక్రవారం 2 సెంటీ మీటర్ల వర్షపాతం నమోదయింది. శుక్రవారం మండలంలో ఒక మోస్తరు వర్షం పడగా ఎం.నిడమలూరు దాని చుట్టుపక్కల పొందూరు, మర్లపాడు, కొణిజేడులో వర్షం ఆశాజనకంగా కురిసింది. ఈ గ్రామాల్లో పొలాలు తడిసి ముద్దయ్యాయి. అనంతవరంలోనూ భారీ జల్లు పడ్డాది.ఎం.నిడమలూరులోనే బుధవారం కూడా 2సెంమీ వర్షపాతం నమోదయింది.



18 అడుగుల భారీ హనుమ

వైభవంగా ధ్వజస్తంభం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

చవటపాలెం (కొండపి): చవటపాలెం గ్రామంలో శుక్రవారంనాడు రామాలయం ఎదుట ధ్వజస్తంభ ప్రతిష్ఠ, 18 అడుగుల అభయాంజనేయస్వామి విగ్రహ స్థాపన, బొడ్డురాయి ప్రతిష్ఠ కార్యక్ర మాలు వైభవంగా జరిగాయి. శుక్ర వారం ఉదయం నుంచి పరిసర గ్రామా ల ప్రజలు, గ్రామస్తులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రతిష్ఠ కార్యక్రమాలను ప్రతిష్ఠాచార్యులు స్వర్ణ వెంకట శ్రీని వాస శర్మ (గోవాడ), గూడలి కృష్ణ చైతన్య శర్మ (కూచిపూడి) నిర్వహిం చారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చవటపాలెం డెవలప్‌మెంట్ కమిటీ, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవార పూజలు

సింగరాయకొండ : శ్రావణ మాసం మూడవ శుక్రవారం సందర్భంగా మం డలంలోని అన్ని దేవాలయాల్లో నూతన శోభ సంతరిం చుకుంది. స్థానిక సుందర్ నగర్ లోని ప్రసన్న పోలేరమ్మ దేవ స్థానంలో శుక్రవారం ఉదయం నుంచే ప్రత్యేక పూజలు నిరవించారు. అమ్మవారికి భక్తులు క్షీర ఫల రసాలతో అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భం గా కూరగాయలతో ప్రత్యేక అలంక రణలతో అమ్మవారు లక్ష్మీ అవతా రంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆల య ఆవరణలో కుంకుమ పూజలు, లలి త సహస్రనామ పఠనం చేశారు. స్థాని క రైల్వేరోడ్డులోని చెట్టుమాలక్ష్మమ్మ దేవస్థానంలో, కందుకూరురోడ్డు కూడలి సమీపంలోని జాలమ్మ చెట్టు వద్ద శ్రా వణ శుక్రవార పూజలు ఘనంగా నిర్వ హించారు.

ఈ సందర్భంగా భక్తులు ఉదయం నుంచే ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ నిర్వాహకులు తీర్థ ప్రసాద వినియం నిర్వహించారు.

ఎన్టీఆర్ గృహాలకు కరువు దెబ్బ

- ముందుకురాని లబ్ధిదారులు
- పెరిగిన ఇటుక, సిమెంట్, ఐరెన్ ధరలు
- నత్తనడకన గృహ నిర్మాణాలు



అసంపూర్తిగా ఉన్న పక్కా గృహాలు

మర్రిపూడి : గత రెండేళ్లుగా కరువు కరాళ నృత్యం చేస్తుండటంతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తమైంది. వ్యవసాయం రైతులకు కడగండ్లనే మిగిల్చింది. పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతాంగం కుదేలైంది. పనులలేక కూలీలు వలసబాట పట్టారు. ఈ నేపథ్యంలో మర్రిపూడి మండలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం నత్తనడకన సాగుతోంది. గృహాలను నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ముందుకు రాకపోవడం గ్రామీణ ఆర్థిక పరిస్థితిని తేటతెల్లం చేస్తోంది. అధికారులు గ్రామగ్రామానా అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి ప్రచారం కల్పిస్తున్నప్పటికీ గృహ నిర్మాణాల్లో ఆశించిన ప్రగతి కనిపించటం లేదు. ప్రభుత్వం మర్రిపూడి మండలానికి 16, 17 ఆర్థిక సంవత్సరంలో 156 గృహాలు, 17,18 సంవత్సరంలో 159 గృహాలతో పాటు వచ్చే 18,19 ఆర్థిక సంవత్సరంలో 191 గృహాలను కలుపుకొని మొత్తం 506 గృహాలను మంజూరు చేసింది. ఇందుకు గాను ఒక్కో గృహానికి గృహ నిర్మాణ శాఖ రూ.92వేలను ఇస్తుండగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మరో రూ.58వేలు ఒక్కో గృహానికి చెల్లించనున్నారు. మండలంలో 506 గృహాలకు గృహ నిర్మాణ శాఖ రూ.7.59 కోట్ల నిధులు లబ్ధిదారులకు ఖర్చు పెట్టనుంది. అయితే ఇప్పటి వరకు కేవలం 156 గృహాలకు మాత్రమే ఇంటి నివేశన స్థలాలకు ధృవీకరణ పత్రాలు మంజూరయ్యాయి. మరో 350 గృహాలకు నివేశన స్థలాలకు ధృవపత్రాలు జారీ చేయాల్సి వుంది. ఇప్పటి వరకు కేవలం 135 గృహాలు వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నాయి. బేస్మట్టం స్థాయిలో 70 గృహాలు, రూఫ్ లెవల్లో 25 గృహాలు, శ్లాబ్ లెవల్లో 40 గృహాలు ఉన్నట్లు అధికారుల ఘనాంకాలు తెలుపుతున్నాయి. ఇటీవల శ్రావణ మాసం సందర్భంగా గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయానలి ప్రభుత్వం పిలుపునిచ్చిన నేపథ్యంలో లబ్ధిదారులు ముందుకు రాకపోవడం ఆశ్చర్యం కలుగుతోంది. గృహ నిర్మాణానికి నిధులు అందుబాటులో లేకపోవటం పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేకపోవటంతో నిల్వలు మగ్గు తుండటం గృహనిర్మాణ సామాగ్రి ధరలు భారీగా పెరగడం వంటి కారణాలతో కొందరు లబ్ధిదారులు గృహ నిర్మాణాలపై ఆశక్తి చూపడంలేదు. కొన్ని గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటడంతో నీరు లేక ఇంటి నిర్మాణాలను వాయిదా వేసుకుంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో బేల్దారి మేస్త్రీలు, కూలీలు వలస బాట పట్టడంతో నిర్మాణాలకు ఆటంకం ఏర్పడుతోంది. మరికొన్ని చోట్ల ప్రభత్వం నిర్దేశించిన వైశాల్యంలో గృహ నిర్మాణాలు చేసుకోవడం వల్ల భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని. వైశాల్యం పరిమితి పెంచితే కట్టుకునేందుకు అభ్యంతరం లేదని లబ్ధిదారులు చెప్తున్నట్లు తెలిసింది. కారణాలేమైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయతలపెట్టిన ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం నత్తనడకన సాగుతోందనడంలో సందేహం లేదు.

పోటాపోటీగా కౌలు భూముల వేలం



అధికారుల నిర్ణయంతో వేలంపాటను బహిష్కరించిన రైతులు

జరుగుమల్లి : గత కొంత కాలంగా వివాదాలతో నిలచిపోయిన దావగూడూరు శ్రీ చెన్నకేశవస్వామి ఆలయ కౌలు భూముల బహిరంగ వేలం శుక్రవారం ఆలయ ఆవరణలో జరిగింది. సర్వే- 1-1, 254, 120, 78, 69-2, 82-4, 69-1, 59లలో య.295.23 సెంట్ల భూమిని 96 ప్లాట్లుగా వేసి దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి సమక్షంలో బహిరంగ కౌలు వేలం నిర్వహించారు. అధికారుల నిర్ణయాలతో రైతులు కొంత సేపు వేలం పాటను బహిష్కరించారు. పాట పూర్తయిన వెంటనే నగదు చెల్లించాలంటూ, ప్లాటును రూ.20వేలకు ధర నిర్ణయిస్తుండటంతో రైతులు వేలంను బహిష్కరించారు. దీంతో చైర్మన్ నరిసింహారావు రైతులు, అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించారు. మధ్యాహ్నం 3 గంటల నుంచి పాటలు ఊపందుకుంది. వేలం పాటలో రూ.2000లు డిపాజిట్ కట్టి మొ త్తం 214 మంది రైతులు పాటలో పా ల్గొన్నారు. గతంలో రూ.8 వేలు ఉన్న భూమి కౌలు సుమారు రూ. 20 వేలకు చేరింది. మెదటి పాట 1-1 సర్వే నెంబర్‌లో య1.65 సెంట్లు అధికారులు రూ.20 వేలు నిర్ణయించగా ముగ్గురు పోటీ పడ్డారు. నలమోతు మాల్యాద్రి రూ.34,500లు ధరకు దక్కించుకున్నారు. అధిక కౌలు ధరలతో రైతులు ఒకింత నష్టాలలో ఉన్నప్పటికి ఆలయానికి ఆదాయం అధికంగా రానుంది. ఆలయానికి వచ్చిన నగదు ను దుర్వినియోగం కాకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

రోడ్డుపై నిలిచిన వాన నీరు



సీసీ రోడ్డుపై నిలిచిన నీరు

జరుగుమల్లి : మండలంలోని దావగూడూరు గ్రామంలో కొద్దిపాటి వర్షానికి వర్షపునీరు రోడ్డుపై నిలిచింది. కాలువలు లేకపోవటంతో ఈ నీరు ఇక్కడే నిలవడంతో చుట్టు పక్కల గృహాల వాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఇదే విధంగా ఇళ్ల మధ్య నీరు నిలవటంతో వర్షాకాలంలో దోమల బెడదతోపాటు, దుర్వాసన అధికంగా వస్తుందని అధికారులకు పాలకులకు ఎన్ని సార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని అక్కడివాసులు వివరిస్తున్నారు. కాలువలు చేపట్టాలంటే ఇక్కడ వివాదాలు జరుగుతున్నాయని దీంతో కాలువలు నిర్మాణాలు జరపటంలేని అక్కడవారు ఇరిస్తున్నారు. అయితే మారుతున్న సాంకేతిక పరిస్థితుల్లో గ్రామాల్లో అండర్ గ్రౌండ్ ఏర్పాటు చేస్తున్న ఈ రోజుల్లో కాలువల నిర్మాణాల వివాదం పక్కనపెట్టి నీరు నిలవకుండా ఉండే విధంగా చూడాలని అక్కడి వాసులు కొరుతున్నారు.అధికారులు స్పందించి నీరు మురుగునీరుగా మారకుండా, ఇక్కడి వాసులు వ్యాధుల బారిన పడకుండా చూడాలని కొరుతున్నారు.

రాకపోకలు నరకం

- బాగుపడని రహదారులు
- చినుకు పడితే చిత్తడే
- గ్రామస్తుల ఆవేదన

పొన్నలూరు: అనేక గ్రామాలకు రహదారుల సౌకర్యం సరిగ్గా లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన పొన్నలూరు లోని మంగపతివారిపాలెం, ముండ్లమూరివారిపాలెం నుంచి రామన్న పాలెం, చెన్నుపాడు నుంచి ఎదురువారి పాలెం, తిమ్మాపాలెం నుంచి శివన్నపాలెం, బాలిరెడ్డిపాలెం నుంచి జడ్ మేకపాడుకు వెళ్లే రహదారులు కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. ఎప్పుడో వేసిన మట్టిరోడ్లపైనే నేటికీ రాకపోకలు సాగించాల్సి వస్తోందని గ్రామీణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారులు ఎప్పుడో నిర్మించినవి కావడంతో ప్రస్తుతం వీటికి కనీసం గ్రావెల్‌తో కూడా సక్రమంగా చదును చేయకపోవడంతో నడవడానికి అటు వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురౌతున్నాయి. అప్పుడప్పుడు గ్రావెల్ మట్టితో గుంతలు పూడ్చినప్పటికీ ఈ పనులు తూతూ మంత్రంగా చేయడంతో యథా విధిగా తయారవుతున్నాయి. మండల కేంద్రానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న మంగపతివారిపాలెం చిన్నపాటి చినుకు పడినా కూడా ఇబ్బందికరంగా మారుతోంది. విద్యార్థులు చదువుకోవడానికి అలాగే గ్రామస్తులు ప్రతి పనికీ పొన్నలూరు వస్తుంటారు. ఈ దారి సరిగ్గా లేకపోవడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అదేవిధంగా వెంకుపాలెం పంచాయతీలోని రామన్నపాలెం గ్రామానికి కూడా కొన్ని సంవత్సరాలుగా సరైన రహదారులు లేక మొత్తం గుంతలమయంగా మారి ఇరువైపులా చిల్లచెట్లు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామస్తులు ప్రతి అవసరానికీ 4 కిలోమీటర్ల పరిధిలో ఉన్న ముండ్లమూరివారిపాలెం వస్తుంటారు. ఈ రహదారులు గుంతలమయం కావడంతో ఎలాంటి వాహనాలు తిరగకపోవడం వలన ఏదైనా అత్యవసర సమయంలో గ్రామస్తులకు ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ఈ రామన్నపాలెం గ్రామ ప్రజల బాధలు చెప్పుకోలేనివి. అదేవిధంగా జడ్ మేకపాడు, ఎదురువారిపాలెం గ్రామాల రహదారుల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది.

వర్షం పడినపుడు ద్విచక్రవాహనాలు, ఆటోలు కూడా మట్టి రోడ్డు కావడంతో చిత్తడిగా మారి ఈ గ్రామాల ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి కనీసం ఈ మట్టి రోడ్డులను గ్రావెల్ రోడ్డులుగా మార్చాలని కోరుతున్నారు.

1643 మందికి ఎంఆర్ టీకా

సింగరాయకొండ రూరల్ : సింగరాయకొండ, మూలగుంటపాడు తదితర ప్రాంతాలలోని ప్రవేటు, ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం 1643 మందికి ఎంఆర్ టీకా వేయడం జరిగిందని డా. క్రాంతికిరణ్ కుమార్ అన్నారు. సీహెచ్‌వో ఆవుల వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని తల్లిదండ్రులు, ఆయా గ్రామాల పెద్దలు, ఉపాధ్యాయ సిబ్బంది ఎంఆర్ టీకాకు సహకరిస్తున్నారని ఆయన అన్నారు. వీరి వెంట ఏఎన్‌ఎంలు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



ఎస్‌బీఐ ఎదుట రోడ్డులో నిలిచిన నీరు

తటాకాలను తలపిస్తున్న రోడ్లు

కొండపి: కొండపిలోని అర్‌అండ్‌బీ రోడ్లు తటాకాలను తలపిస్తున్నాయి. నాలుగు రోజు లుగా కురుస్తున్న వర్షాలకు నీరు రోడ్లపై నిలి చి వాహనాల, ప్రజల రాకపోకలకు ఇబ్బందికరంగా తయారయ్యాయి. కొండపి నుంచి మద్దులూరు రోడ్డులో, పొదిలి వెళ్లే రోడ్డులో రోడ్లపైనే నీరు నిలిచి పాదచారులు తిరిగేందుకు వీలు లేకుండా తయా రైంది. పొదిలి రోడ్డులో ఎస్‌బీఐ ఎదుట, పోలీస్ స్టేషన్ దాటాక రెండు చోట్ల నీరు నిలిచి పాద చారులకు ఇబ్బందికరంగా మా రింది. రోడ్డుకు రెండు వైపులా షాపులు ముందు మెరకలు తోలు కోవడం తోపాటు సైడు కాల్వలు లేకపోవడంతో వర్షపు నీరు నిలిచి పోయి ఇబ్బందికరంగా మారింది. వాహనాలు, పాదచారులు తిరిగే వీలులేక ఇబ్బందులు పడుతున్నారు. ఆర్ అండ్‌బీ అధికారులు స్పందించి తాత్కాలికంగా రోడ్డుపై మెరక తోలాలని ప్రజలు కోరుతున్నారు. ఆర్‌అండ్‌బీ రోడ్డుకు రెండు వైపులా సైడు కాల్వలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

సామాజిక తనిఖీకి సన్నద్ధం



ఉపాధి పనులు చేస్తున్న కూలీలు

టంగుటూరు : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏడాది కాలం జరిగిన పనుల సామాజిక తనిఖీకి అధికారులు సర్వం సన్నద్ధం చేశారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనులపై ప్రతి ఏడాదీ అడిట్ నిర్వహించడం జరుగుతుంది. ఈసారి 2016 జూన్ నెల నుంచి 2017, మే 31వరకు జరిగిన ఉపాధి పనుల ఆడిట్ ప్రారంభం అవుతుంది. ఈఏడాది కాలంలో రూ.6.81 కోట్ల విలువైన పనులు జరిగాయి. వీటిలో కూలీలకు వేతనాలుగా రూ.5.24కోట్లు చెల్లించగా, మెటీరియల్ సరఫరాకు రూ.1.57 కోట్లు వెచ్చించారు. ఈ ఏడాది కాలానికి 734 పనులు జరిగాయి. ఉపాధి పనులతోపాటుగా అదే కాలంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ భాగస్వామ్యంతో పం చాయ తీరాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారుల పర్యవేక్షణలో జరిగిన పనులను వీరు పరిశీలిస్తారు.

ఈపనులకు సంబందించిన వివ రాలు వీరు కార్యాలయం నుంచి స్వీకరిస్తారు. పింఛన్ల పంపిణీ వీరు పరిశీలిస్తారు.పింఛన్ లబ్ధి దారులను వీరు నేరుగా కలసి ప్రశ్నిస్తారు. తేడాలుంటే నమోదు చేసుకుం టారు. వీరి పరిశీలనలో వృద్ధాప్య, వితంతు, వికలాంగుల పింఛన్లు ఉన్నాయి. వీటితోపాటు పంచాయతీరాజ్ విభాగం చేసిన పనులతో కలిపి జరిగిన ఈపనులన్నింటిపైనా అడిట్ చేస్తారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బంది మండల పరిషత్ కార్యాలయానికి శనివారమే చేరుకున్నారు. మండలానికి ఒక ఎస్‌ఆర్‌పీ, 8 మంది డీఆర్‌పీలను కేటాయించారు. వారంతా సామాజిక తనిఖీపై శిక్షణ పొందిన వారే. డీఆర్‌పీలు వారికి కేటాయించిన పంచాయతీకి చేరుకొని వారికి సహాయకులుగా నలుగురు వీఎస్‌ఏలను నియమించుకుంటారు. ముందుగా ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీఓ సారధ్యంలో ఆడిట్ జరగాల్సిన ఏడాది కాలం జరిగిన పనుల తాలూకా రికార్డు అంతా సిద్ధం చేశారు. చేసిన పనికి కూలి చెల్లింపు తాలూకా ఎంబుక్స్, కూలీల హాజరు పట్టిక, పనుల ఇతర పూర్తి స్థాయి వివరాలు తెలిపే రికార్డులు. అలాగే మెటీరియల్ వాడకం ఉంటే వాటి తాలూకా పూర్తి స్థాయి ఆధారాలతో కూడిన రికార్డులు అన్నీ సిబ్బంది సిద్ధం చేశారు. వీటన్నింటి వివరాలతో కూడిన జెరాక్స్ పత్రాలను ఏపీఓ ద్వారా తనిఖీ బృందం సారధి ఎస్‌ఆర్‌పీ తీసుకుంటారు.

పనుల వివరాల పత్రాలన్నీ శని, ఆదివారాల్లో తనిఖీ సిబ్బందికి అప్పగించనున్నారు. తనిఖీ బృందం పత్రాలను పరిశీలించి వాటిపై ఏవైనా అనుమానాలుంటే ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని అడిగి తెలుసుకుంటారు. ఇప్పటికే మండల పరిషత్ కార్యాలయానికి చేరుకున్న తనిఖీ బృంధాలు సోమవారం నాటికి గ్రామాలకు చేరేలా ప్రయత్నిస్తున్నారు. డీఆర్పీ స్థానికంగా ఉండే ఫీల్డ్ అసిస్టెంట్‌ను వెంటపెట్టుకొని నలుగురు సభ్యులతో జరిగిన పనులను పరిశీలిస్తారు. వీరు రికార్డుల ఆధారంగా పని ప్రదేశానికి నేరుగా వెళ్లి జరిగిన పని పరిశీలిస్తారు.కొలతలు తీస్తారు. తమ వద్ద రికార్డు అయిఉన్న కొలతలతో వారు కొలిచే కొలతలను సరి పోల్చుతారు. తేడాలు ఉంటే నమోదు చేసుకుం టారు. అలాగే పని జరిగిన దినాలు రికార్డుతో సరి పోల్చుతారు.

సాధారణంగా సామాజిక తనిఖీ సమయానికి వర్షాల కారణంగా పని జరిగిన ప్రదేశం అంతా నీటితో నిండి ఉండేది. ఆ సమయంలో జరిగిన పని కొలతలు తీసే అవకాశం తనిఖీ బృందానికి ఉండేది కాదు. ఈసారి పరిస్థితి అలా లేదు. వానల& లేనందున పని జరిగిన కుంటలన్నీ స్పష్టంగా ఉన్నాయి. దీంతో జరిగిన అన్ని పనుల కొలతలు తీయక సిబ్బందికి తప్పదు.

తనిఖీ సభ్యులు కూలీలను నేరుగా వారి ఇళ్లకెళ్లి కలుస్తారు. రికార్డుల ఆధారంగా వారు చేసిన పని గురించి కూలీలను ప్రశ్నిస్తారు. పలానా పని ఎన్ని రోజులు చేశారు. ఎంత కూలి పొందారు. కొలతలు ఏమేరకు వేశారు. తదితర ప్రశ్నలు వేస్తారు.కూలీలు చెప్పే వివరాలను వారి వద్ద ఉండే రికార్డులోని వివరాలతో సరిచూసి తేడాలుంటే నోట్ చేసుకుంటారు. సుమారు 10 రోజులు గ్రామాల్లో జరిగిన పనుల ఆడిట్ కొనసాగే అవకాశం ఉంది.

మండలంలోని 18 పంచాయితీల్లోని గ్రామాలకు వేళ్లే సిబ్బంది తమ ఆడిట్ ముగిసే వరకూ గ్రామాల్లోనే ఉంటారు.గ్రామాల్లో తనిఖీ ముగిశాక అన్ని టీములు మండల కేంద్రానికి చేరుకుంటాయి. చివరిగా మండల పరిషత్ కార్యాలయం వద్ద ఓపన్ ఫోరం నిర్వహిస్తారు. గ్రామాల్లో తాము తనిఖీ చేయగా గుర్తించిన అంశాలను తనిఖీ సభ్యులు ఓపన్ ఫోరం ముందుంచు తారు. కూలీలు, ప్రజా ప్రతినిధులు, డ్వామా అధికారులు ఈఓపన్ ఫోరంలో పాల్గొంటారు. అందరి సమ క్షంలో బహిరంగ విచారణ జరుగుతుంది. తేడాలుంటే సంబందిత ఫీల్ట్ అసిస్టెంట్లను, సిబ్బందిని ప్రశ్నిస్తారు.

జంగంరెడ్డిపాలెం ఎస్టీకాలనీలో వసతుల కల్పన

తీరనున్న కష్టాలు

లింగసముద్రం: ఏళ్ల తరబడి ఎలాంటి మౌలిక వసతి సౌకర్యాలు లేని లింగసముద్రం పంచా యతీలోని జంగంరెడ్డిపాలెం ఎస్టీ కాలనీకి సౌకర్యాలు కల్పించేందుకు ఎట్టకేలకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇటీవల ఎస్టీకాలనీలో పక్కాగృహాలు, మంచినీటి సమస్యలపై స్థానిక ప్రజా ప్రతినిధులు కందుకూరు శాసనసభ్యులు పోతుల రామారావు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన ఆదేశాలతో ఎస్టీకాలనీలో వసతుల కల్పనకు రంగం సిద్ధం చేశారు. కాల నీలో గతంలో సుమారు 20 మందికి పైగా ఇందిరమ్మ పక్కా గృహాలు మంజూరయ్యాయి. అప్పట్లో లబ్ధిదారులకు గృహాలు నిర్మిం చేందుకు ఏర్పాటు చేసిన పునాదులకు అధికారులు కొంత బిల్లులు మంజూరు చేశారు. అయితే ఆ తరువాత గృహాల నిర్మాణం పూర్తికాకపోవడంతో పు నాధుల దశలోనే నిలిచిపోయాయి. దీంతో లబ్ధిదారులు ఎస్టీకాలనీవాసులు పునాదుల పైనే, పక్కన పూరిపాకలు వేసుకొని నివసిస్తున్నారు. దీంతో వారు ఎండకు, వానకు, గాలికి పూరిగుడి సెల్లోనే ఇక్కట్లు పడ్డారు. దీంతో ప్రస్తుతం కాలనీలోని 16 మంది లబ్ధిదారులకు పక్కాగృహాలను నిర్మించేందుకు గృహనిర్మాణశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. గతంలో పునాదులు నిర్మిం చుకున్న వారికి రూ.20వేల నుంచి రూ.23 వేల వరకు వ్యయం కాగా మిగిలిన 70వేల రూపాయలతో పాటు ప్రస్తుతం ప్రభుత్వం అసంపూర్తిగా నిర్మించిన పక్కా గృహాలకు ఇచ్చే 25వేల రూపాయలతో కలిపి గృహనిర్మాణాలను పూర్తి చేయనున్నట్లు మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ రమేష్‌బాబు సోమవారం చెప్పారు. లింగసముద్రం పంచాయతీలోని బలిజపాలెం ఆంజనేయస్వామి విగ్రహం నుంచి ఎస్టీకాలనీ వరకు రాళ్ళపాడు-రోళ్లపాడు మంచినీటి పథకాన్ని అందించేందుకు కిలోమీటరు మేర పైప్‌లైన్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. పనులు పూర్తయిన వెంటనే కాలనీలో మంచి నీటి కుళాయిలు ఏర్పాటు చేసి కాలనీకి తాగునీటిని అందిస్తామని కందుకూరు ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ కె.వేణుగోపాల్‌రావు చెప్పారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పీసీపల్లి విద్యార్థులు

పీసీపల్లి : రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు పెద ఇర్లపాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇటీవల శింగరాయకొండలోజిల్లాస్థాయి పోటీలు జరగగా, 9వ తరగతి చదువుతున్న వై. పూజిత, బి. నవ్య ప్రతిభ కనపరిచారు. ఈనెల 19న అనంతపురం జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్ర పోటీలకు ఎంపిక కాగా, హెచ్‌ఎం ఎల్. అనురాధ, పీడీ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

బాబా ఆలయంలో కుంకుమ పూజలు

కనిగిరి : స్థానిక సాయిబాబా ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీఅమ్మవారికి సహస్రనామ, కుంకుమార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. వేద పండితులు వంశీ శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, ముచ్చర్ల ధర్మారావు, పెన్నావెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, వాగిచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పట్టణంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం, వాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో ఈ పూజలు నిర్వహించారు.

వెలిగండ్ల టీడీపీ నేతలకు శిక్షణ

కనిగిరి : వెలిగండ్ల మండల టీడీపీ శ్రేణులకు కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు శిక్షణలో పాల్గొన్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన అంశాలపై అవగాహన కల్పించినట్లు మండల టీడీపీ ఉపాధ్యక్షుడు గోనా ప్రతాప్, గజ్జల నాగిరెడ్డి తెలిపారు.

15 నుంచి చంద్రన్న బీమా నమోదు

టంగుటూరు: చంద్రన్న బీమా యోజన పథకంలో ఇప్పటికే నమోదులో ఉన్న సభ్యుల రెన్యువల్ చేయడంతోపాటు అర్హులైన వారిని పథకంలో చేర్పించేందుకు ఈనెల 15 నుంచి ప్రారంభం అవుతుందని వెలుగు ఏపీఎం తూమాటి రాజారావు అన్నారు. గతంలో జరిగిన నమోదు ఆధారంగా ఈపథకంలో ఇప్పటికి 28,880 మంది సభ్యులుగా ఉన్నారు. వీరందరినీ రెన్యువల్ చేస్తూనే అర్హులైన కొత్త సభ్యులను నమోదు చేస్తారు. గతంలో జరిగిన సాధికారిక సర్వే సిబ్బందికి డ్వాక్రా సంఘాల నుండి సహాయకులుగా పని చేసిన విలేజ్ ఆర్గనేజింగ్ అసిస్టెంట్ల ద్వారా ఈసారి సభ్యుల రెన్యూవల్, కొత్తవారి నమోదు చేపట్టనున్నట్లు చెప్పారు. స్థానికంగా ఉండే డ్వాక్రా సంఘాల వీవోలకు వారి ప్రాంతంలోని సభ్యుల నమోదు బాధ్యత ఇస్తామని, దీని వలన అర్హులెవరూ మిస్ కాకుండా జాగ్రత్త పడుతున్నట్లు తెలిపారు. గత ఏడాది అక్టోబర్ 2 నుంచి ప్రారంభమైన ఈ పథకం తిరిగి ఈ ఏడాది అక్టోబర్ 2న రెన్యూవల్ అవుతుందని, ఆసమయానికి రెన్యూవల్, కొత్త పేర్ల నమోదు ప్రక్రియ పూర్తి చేస్తారు.

సాధారణ మృతికి రూ.2లక్షలు

చంద్రన్న బీమా పథకంలో చేరిన సభ్యుల సాధారణ మృతికి వచ్చే ఏడాది (అక్టోబర్) నుంచి రూ.2లక్షలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు ఏపీఎం వెల్లడించారు. ఈమేరకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ కంపెనీలతో సంప్రదింపులు జరుపుతుందని, సంప్రదింపులు ఫలించే దిశగానే ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఇప్పటి వరకు సాధారణ మృతికి రూ.30వేలు మాత్రమే చెల్లిస్తున్న విషయం తెలిసిందే. అర్హులైన పేదలందరూ చంద్రన్న బీమా పథకాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

బోనులో జగన్ పడడం ఖాయం

● టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సుబ్రహ్మణ్యం

కనిగిరి టౌన్ : స్థాయిని మరిచి ప్రవర్తిస్తున్న జగన్‌కు బోనులో పడే రోజులు దగ్గరలో పడ్డాయని టీడీపీ రాష్ట్రపరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కదిరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ పూర్తిస్థాయి మోజార్టీ సాధిస్తుందన్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావన్నారు. సీఎం చంద్రబాబు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. కాపు కార్పొరేషన్ ద్వారా రూ. వెయ్యికోట్ల సబ్సిడీ రుణాలను అందజేశామన్నారు.కాపులు టీడీపీ పక్షాన ఉన్నారని చెప్పారు. అయితే స్వార్థరాజకీయాల కోసం జగన్ కాపు నాయకులను పావులుగా వాడుకుంటున్నారని ఆక్షేపించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్ర కోసం ఎటువంటి దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. కాపులను బీసీల్లో చేర్చే ప్రక్రియ పూర్తికావచ్చిందన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు పీసీపల్లి విద్యార్థులు

పీసీపల్లి : రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు పెద ఇర్ల పాడు ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికయ్యారు. ఇటీవల శింగరాయకొండలోజిల్లాస్థాయి పోటీలు జరగగా, 9వ తరగతి చదువుతున్న వై. పూజిత, బి. నవ్య ప్రతిభ కనపరి చారు. ఈనెల 19న అనంతపురం జిల్లా కదిరిలో నిర్వహించే రాష్ట్ర పోటీలకు ఎంపిక కాగా, హెచ్‌ఎం ఎల్. అనురాధ, పీడీ మురళి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.



విద్యార్థినులతో హెచ్‌ఎం, పీడీ



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ జండూబాం

నకిలీలు

ఎల్లడలా కల్తీ : నష్టపోతున్న వినియోగదారులు

కనిగిరి : కనిగిరిలో నకిలీ వస్తువులు జోరందుకు న్నాయి. వేరుసెనగనూనె, కందిపప్పు, బియ్యం తదితర వస్తువులు కల్తీమయమవుతున్నాయి. వ్యాపారుల అత్యాశ...లోపించిన పర్యవేక్షణే అందుకు కారణాల వుతున్నాయి. మార్కెట్‌లో నాణ్యత కలిగిన వేరుసెనగ నూనె కిలో రూ110లు ఉండగా, కల్తీ నూనె రూ 85లు పలుకుతోంది. పత్తి విత్తనాల నూనె కిలో రూ60లు నుంచి రూ65లు దాకా ఉంది. వేరుసెనగ నూనె 10 కిలోలు, ఐదు కిలోలు తక్కువ రకం నూనె కలిపి 15 కిలోల డబ్బాలు తయారుచేసి విక్రయిస్తున్నారు. ఆకర్ష ణీయమైన లోగోలు అంటించి కల్తీ నూనె విక్రయాలు సాగిస్తున్నారు.

మసూరి పేరుతో మోసం

మసూరి బియ్యం పేరుతో కనిగిరి ప్రాంతంలో భారీగా మోసాలు జరుగుతున్నాయి. పాలిష్ చేసిన రేషన్ బియ్యాన్ని మసూరి బియ్యం పేరుతో విక్రయిస్తున్నారనే ప్రచారం ఊపందుకుంది. తీరా ఆ బియ్యాన్ని ఉపకేస్తే శుచి, శుభ్రత ఉండడం లేదని పలువురు గగ్గోలు పెడుతున్నారు.మార్కెట్లో సన్న బియ్యం కిలో రూ45లు నుండి 50లు వరకు చెల్లించా ల్సి ఉంటుంది. అయితే కల్తీ అయిన బియ్యం కేవలం రూ.35లకే విక్రయిస్తున్నారు. పామూరులో ఇలాంటి వ్యవహారం ఒకటి వెలుగు చూసింది.

అన్నింటా నకిలీలు

నకిలీలు అన్నింటా చోటుచేసుకున్నాయి. కనిగిరిలో ఇటీవల నకిలీ జండూబాం పోలీసులు, కంపెనీ ప్రతినిధులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. విక్రయదారుడిపై కేసునమోదు చేశారు. నకిలీ జండూబాం రాస్తే కొత్త నొప్పులు వస్తాయని పోలీసులు హెచ్చరించారు. నకిలీ షాంపులను సీయస్‌పురంలో ఇటీవల గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వంట నూనెలు, ఫ్యాన్సీ వస్తువులు, కారం, పసుపు, ధని యాలు, సాంబారు, పొడి ప్యాకెట్లు, నూనెలు, పిండిలు కాఫీ, టీ పొడులు, బిస్కట్ల, చాక్లెట్లు తదితరవన్నీ ప్రఖ్యాత బాండ్ల పేరుతో విక్రయించి సొమ్ము చేసుకుం టున్నారు. కల్తీ వస్తువులు తీసుకోవడం వల్ల ప్రజారోగ్యానికి విఘాతం ఏర్పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ అధికారులు తరచూ తనిఖీలు చేయకపోవడంతో కల్తీ వస్తువులు మార్కెట్లోకి ప్రవేశిస్తున్నాయి.



కుంకుమపూజలు చేస్తున్న మహిళలు

బాబా ఆలయంలో కుంకుమ పూజలు

కనిగిరి : స్థానిక సాయిబాబా ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా లక్ష్మీఅమ్మవారికి సహస్రనామ, కుంకుమార్చనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహి ళలు పెద్ద ఎత్తున పాల్గొని పూజలు చేశారు. వేద పండితులు వంశీ శర్మ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్ర మంలో ఆలయ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు దేవకి సుబ్ర హ్మణ్యం, ముచ్చర్ల ధర్మారావు, పెన్నావెంకటేశ్వర్లు, ఏసీ చెంచులు, వాగిచర్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. పట్టణం లోని వెంకటేశ్వరస్వామి దేవస్థానం, వాసవీ కన్యక పరమే శ్వరి ఆలయంలో ఈ పూజలు నిర్వహించారు.

వెలిగండ్ల టీడీపీ నేతలకు శిక్షణ

కనిగిరి : వెలిగండ్ల మండల టీడీపీ శ్రేణులకు కందుకూరులోని ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు చెందిన టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు శిక్షణలో పాల్గొ న్నారు. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతానికి చేపట్టవలసిన అంశాలపై అవగాహన కల్పించినట్టు మండల టీడీపీ ఉపాధ్యక్షుడు గోనా ప్రతాప్, గజ్జల నాగిరెడ్డి తెలిపారు.



శిక్షణ తరగతులకు హాజరైన టీడీపీ నేతలు

బదిలీ హెచ్‌ఎం శ్రీనివాసులకు సన్మానం

పామూరు : ఉలవపాడు బదిలీ అయిన మోపాడు పాఠశాల హెచ్‌ఎం శ్రీని వాసులను శుక్రవారం పాఠశాల అభివృద్ధి కమిటీ ప్రతినిధి మేడసాని రమణ య్య, సుజాత దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఈవో ఎం. నరసింహరావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి మేడసాని రమ ణయ్య అందిస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మోపాడు పాఠ శాలను స్ఫూర్తిగా తీసుకొని మండలంలోని మరికొన్ని పాఠశాలల్లో ఆంగ్ల బోధన సాగిస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల నూతన హెచ్‌ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో చోరీ

కనిగిరి టౌన్ : చినఇర్లపాడు శివాలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఆలయంలోని హుండీని గుర్తు తెలియని వ్యక్తులు పగల గొట్టి చోరీకి పాల్పడ్డారు. సుమారు రూ.3వేల విలువ గల కానుక లు అపహరణకు గురైనట్టు అంచనా వేస్తున్నారు. శివాలయం ఇనుప తలుపులు పగలగొట్టి లోపల ఉన్న హుండీని దుండగులు పగలగొట్టారని ఎస్ఐ ఉప్పు శ్రీనివాసులు తెలిపారు.



హుండీని పరిశీలిస్తున్న ఎస్ఐ

మేనేజర్ సాల్మన్‌రాజుకు సత్కారం

సీఎస్‌పురం(పామూరు) : రాజంపల్లి బ్రాంచికి బదిలీ అయిన అరివేములలో ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ సాల్మన్‌రాజును శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ సభ్యుడు ఎం. డేవిడ్ మాట్లాడుతూ సాల్మన్‌రాజు ఆధ్వర్యంలో బ్యాంకు ఎంతో ప్రగతి సాధించిందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు అలా తిరుపతయ్య,సర్పంచ్‌లు పీ వెంకటయ్య, ఆదినారాయణ, మాజీ సర్పంచ్‌లు జీ. వెంకట్రామరాజు, ఎం. నరసింహరాజు, ప్రస్తుత మేనేజర్ నారాయణ, క్యాషియర్ జగదీష్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాసులు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



సత్కారం అందుకున్న బ్యాంకు మేనేజర్ సాల్మన్‌రాజు

ఊపిరి పోసిన వర్షాలు

వర్షాలతో కళకళలాడుతున్న పైర్లు : చెక్‌డ్యాంలు, కాల్వల్లో చేరిన వర్షపు నీరు



వర్షాలతో తెరుకున్న సజ్జ పైరు



కాల్వల్లో చేరిన వర్షపు నీరు

కనిగిరి : కనిగిరి ప్రాంతంలో గత రెండు రోజుల నుంచి విరివిగా వర్షాలు కురవడంతో పైర్లు పచ్చదనంతో వికసిస్తున్నాయి. ఖరీఫ్‌లో సాగుచేసిన సజ్జ, నువ్వు, పెసర తదితర పైర్లు వాడిపోతున్న సమయంలో వర్షాలు కురవడంతో వాటికి ఊపిరి పోసినట్టు అయ్యింది. గత రెండు రోజులుగా కనిగిరి ప్రాంతంలో చెదురుమదురుగా వర్షాలు కురిశాయి. హనుమంతునిపాడు మండలంలో 90 మి.మీల వర్షపాతం నమోదైంది. కనిగిరి వ్యవసాయ సబ్‌డివిజన్‌లోని ఆరు మండలాల్లో 10వేల ఎకరాల్లో సజ్జ సాగు చేశారు. సజ్జ పైరుకు వర్షాలు ఎంతో మేలు చేశాయి. మరికొన్నిచోట్ల భూమి పదునెక్కడంతో సాగుకు రైతులు సన్నద్ధమవు తున్నారు. అలాగే 8వేల ఎకరాల్లో పెసర సాగు చేశారు. పెసర, నువ్వుకు కూడా ఈ వర్షాలు ఉపకరించనున్నాయి. వరద నీటితో భూ గర్భ జలాలు వృద్ధి చెందాయి. కాగా, ఏటా కనిగిరి ప్రాంతంలో బోర్లకింద 10వేల ఎకరాల్లో వరి సాగు చేస్తారు. వర్షాలు కురిసిన నేపథ్యంలో మరికొన్ని ఎకరాల్లో వరినాట్లు పడే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. జులై, ఆగస్టు మొదటివారం వరకు కనిగిరి వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలో 50వేల ఎకరాల్లో కంది సాగుచేస్తారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

కనిగిరి టౌన్ : తాళ్ళూరు ఉన్నత పాఠశాలలో శుక్ర వారం ఆటల పోటీలు నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్స వాన్నిపురస్కరించుకొని చేపట్టిన ఈ పోటీలను సర్పంచ్ మూలే ఈశ్వరమ్మ ప్రారంభించారు. విద్యార్థులకు వాలీబా ల్, కబడ్డీ, ఖోఖో, హేండ్‌బాల్ తదితర పోటీలు నిర్వహిస్తు న్నారు. విజేతలకు ఆగస్టు 15న బహుమతులు అందజేసా మని హెచ్‌ఎం మస్తాన్‌వలి తెలిపారు. కార్యక్రమంలో పీఈటీ జిలానిబాషా పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు) : సీఎస్‌పురం మండలంలోని ఉన్నత పాఠశాల్లో ఆటల పోటీలు నిర్వహించనున్నట్టు ఎంఈవో ప్రసాదరావు తెలిపారు. సీఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆటల పోటీలను ఆయన ప్రారంభించారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి ప్రోత్సా హక బహుమతులు అందజేయనున్నట్టు ఆయన తెలిపారు.



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు

అర్థవంతంగా విద్యాబోధన

సీఎస్‌పురం(పామూరు) : ఎస్టీ పాఠశాల విద్యార్థులకు అర్థవంతంగా విద్యాబోధన సాగించాలని ఎంపీడీవో కె. శ్రీనివాసులు, ఎంఈవో ప్రసాదరావు సూచించారు. స్థానిక ఎస్టీ ప్రాథమిక పాఠశాలను శుక్రవారం వారు అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు అందరికి అందేలా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి తీసుకోవలసిన చర్యలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పాఠశాల్లో కల్పిస్తున్న వివిధ సదుపాయాలపై గ్రామీణులకు వివరించాలని కోరారు.

ఇంటర్వ్యూ



ఎం. సుచేంద్రప్రసాద్, ఏవో, పీసిపల్లి

రాయితీపై వ్యవసాయ పనిముట్లు

ప్రశ్న : వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా రైతులకు ఏయే పరికరాలు అందజేస్తున్నారు?

సమాధానం : వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా రాయతీపై రైతులకు నాగళ్లు, గోర్రు, స్పింకర్లు, టార్పాలిన్, వరికోత యంత్రం, తైవాన్‌స్ప్రేయర్లు, అయిల్ ఇంజన్లను అందజేస్తున్నాం.

ప్ర : భూమిలో సూక్ష్మధాతులోపాలను ఎలా గుర్తిస్తారు?

స : భూసార పరీక్షల ద్వారా భూమిలోని సూక్ష్మధాతులోపాలను గుర్తిస్తున్నాం.వాటికి అనుగుణంగా ఎరువులను సిఫార్సు చేస్తున్నాం.

ప్ర : నూతన వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారా?

స : నూతన వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం, రోజుకో గ్రామాన్ని ఎంపీఈవోలతో కలిసి సందర్శిస్తున్నాం. వ్యవసాయ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

ప్ర : జాతీయ ఆహార భద్రత కింద రైతులకు ఏయే సౌకర్యాలు కల్పిస్తున్నారా?

స : ఆహార భద్రత పథకం కింద అర్హులైన రైతులకు రాయితీపై పురుగు మందులు, విత్తనాలు, సూక్ష్మధాతు నివారణ మందులు అందజేస్తున్నాం.

- పీసీపల్లి

దాడిపై మహిళ ఫిర్యాదు

పీసీపల్లి : తనపై దాడి జరిగిందని మండలంలోని గుదేవారిపాలేనికి చెందిన ఏనుగంటి లక్షమ్మ పోలీసులకు శుక్రవారం ఫిర్యాదుచేశారు. ఎస్‌హెచ్‌వో షేక్ గౌస్‌బాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుదేవారిపాలేనికి చెందిన ఏనుగంటి లక్షమ్మకు ఆదే గ్రామానికి చెందిన ఏనుగంటి వెంకటేశ్వర్లురూ.30 వేలు బాకీ పడడంతో ఆమె ప్రశ్నించింది. దీంతో ఆగ్రహించిన వెంకటేశ్వర్లతోపాటు ఆయన భార్య చిన్నమ్మి, వారి కుమారులు శ్రీను, వెంకట్రావు ఆమెపై దాడి చేశారు. బాధితురాలు కనిగిరి ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆమె ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తుచేస్తున్నట్టు ఎస్‌హెచ్‌వో తెలిపారు.

సినిమాలు

కనిగిరి

శ్రీనివాస : ఫిదా

సీడీపీవో లేక ఇక్కట్లు

పేరుకుపోతున్న అంగన్‌వాడీల బకాయిలు : పట్టించుకోని అధికారులు



చిన్నారులకు పాఠాలు చెబుతున్న అంగన్‌వాడీ కార్యకర్త

కనిగిరి : అంగట్లో అన్ని ఉన్నా.. . అల్లుడినోట్లో శని ఉందన్న చందంగా ఉంది ఐసీడీఎస్ పరిస్థితి. నిధులున్నా, కేటాయించే నాథుడు లేకపోవడంతో అంగన్‌వాడీ కార్యకర్తలు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నారు. పేదరికాన్ని భరించలేక అంగన్‌వాడీ ఉద్యోగం ఎంచుకున్నా దినం తీరడం లేదని పలువురు కార్యకర్తలు వాపోతున్నారు. సకాలంలో వేతనాలు అందకపోయినా, అప్పులు చేసి స్త్రీ, శిశు సంక్షేమానికి కృషి చేయాల్సి వస్తోందని వారు అంటున్నారు. ఏడు నెలలపాటు బిల్లులు ఇవ్వకపోతే కేంద్రాలు నడిపేదెలా అని వారు ప్రశ్నిస్తున్నారు. వేరే దారి లేక నూటికి నెలకు రూ.5లకు వడ్డీకి తెచ్చి ప్రభుత్వ పథకాలను వారు అమలు చేస్తున్నారు. ఇప్పటికే పామూరు, పీసీపల్లి మండలాల్లోని పలు అంగన్ వాడీ కార్యకర్తలు అప్పులపాలయ్యారు.

విడుదల కాని నిధులు

అమృతహస్తం, ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, కార్యకర్తల వేతనాలకు సంబంధించిన నిధులు ఉన్నా, పూర్తిస్థాయి సీడీపీవో లేకపోవడంతో అవి విడుదల కావడం లేదు. మూడునెలల కిందట ఇక్కడ సీడీపీవో షంషాద్‌బేగం నెల్లూరు జిల్లాకు బదిలీకాగా, కొత్తగా ఎవర్నీ నియమించలేదు. సూపర్‌వైజర్ ఇంచార్జి బాధ్యతలు నిర్వహిస్తున్నా, నగదు డ్రా చేసే అధికారం లేకపోవడంతో కార్యకర్తలు అప్పులు చేయాల్సి ఉంది. జిల్లాలో కనిగిరితో సహా 8 ఐసీడీఎస్ ప్రాజెక్టులకు సీడీపీవో పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

పూర్తిస్థాయి సీడీపీవో లేరు

- రాజేశ్వరి, ఇంచార్జి సీడీపీవో, కనిగిరి

అంగన్‌వాడీ కేంద్రాల్లో బకాయిలు చెల్లించాల్సి ఉంది. కనిగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టుకు పూర్తిస్థాయి సీడీపీవో లేకపోవడంతో బిల్లులు మంజూరు చేయడానికి వీలు కావడం లేదు. సీడీపీవో వచ్చిన వెంటనే బకాయిలు కార్యకర్తలకు చెల్లిస్తాము.



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

బాలికలకు సైకిళ్ల పంపిణీ

పామూరు : బాలికా విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యమని వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జెడ్పీటీసీ సభ్యుడు ఎం. గురవయ్య పేర్కొన్నారు. నర్రమారెళ్లలోని ప్రాథమికోన్నత పాఠశాలలో ఏడుగురు బాలికలకు గుంటుపల్లి రఘురామ్ ఆర్థిక సాయంతో శుక్రవారం సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలికలు మధ్యలోనే బడిని మానివేయకుండా ఉండడానికి ప్రభుత్వం సైకిళ్లను అందజేస్తోందని చెప్పారు. అనంతరం పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం విద్యను ప్రారంభించారు. కార్యక్రమంలో మోపాడు ప్రాజెక్టు సూపర్ చైర్మన్ ఆడుసుమల్లి ప్రభాకరచౌదరి, ఉపసర్పంచ్ గుంటుపల్లి శ్రీనివాసులు, ఎంపీడీవో నాగభూషణరావు, ఎంఈవో నరసింహరావు, హెచ్‌ఎం ఎం.ముసలయ్య పాల్గొన్నారు.

బోనులో జగన్ పడడం ఖాయం

• టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సుబ్రహ్మణ్యం

కనిగిరి టౌన్ : స్థాయిని మరిచి ప్రవర్తిస్తున్న జగన్‌కు బోనులో పడే రోజులు దగ్గరలో పడ్డాయని టీడీపీ రాష్ట్రపరిశీలకులు వినుకొండ సుబ్రహ్మణం అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కదిరి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నంద్యాలలో జరిగే ఉప ఎన్నికల్లో టీడీపీ పూర్తిస్థాయి మోజార్టీ సాధిస్తుందన్నారు. వైసీపీకి డిపాజిట్లు కూడా రావన్నారు. సీఎం చంద్రబాబు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని చెప్పారు. కాపు కార్పొరేషన్ ద్వారా రూ. వెయ్యికోట్ల సబ్సిడీ రుణాలను అందజేశామన్నారు.కాపులు టీడీపీ పక్షాన ఉన్నారని చెప్పారు. అయితే స్వార్థరాజకీయాల కోసం జగన్ కాపు నాయకులను పావులుగా వాడుకుంటున్నారని ఆక్షేపించారు. ముద్రగడ పద్మనాభం పాదయాత్ర కోసం ఎటువంటి దరఖాస్తు చేసుకోలేదని చెప్పారు. కాపులను బీసీల్లో చేర్చే ప్రక్రియ పూర్తికావచ్చిందన్నారు. బీసీలకు ఎటువంటి అన్యాయం జరగకుండా కాపులను బీసీల జాబితాలో చేర్చేందుకు సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని చెప్పారు. కనిగిరిలో ఎమ్మెల్యే కదిరి బాబూరావుకు మంచిపేరు ఉందన్నారు.



మాట్లాడుతున్న టీడీపీ రాష్ట్ర పరిశీలకులు సుబ్రహ్మణ్యం

పార్టీలో చేరిన కొత్తవారికి ఎన్నికల్లో సముచిత స్థానం కల్పిస్తామన్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ అన్ని స్థానాల్లోనూ విజయం సాధిస్తుందన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ షేక్ చినమస్తాన్, కో అప్షన్ సభ్యుడు బుజ్జా, కౌన్సిలర్లు ఫయాజ్, జిలాని, మస్తాన్‌వలి, ఎల్‌వీఆర్ పాల్గొన్నారు.



లబ్ధిదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న అధికారులు

పొజిషన్ పత్రాలు జారీ చేయాలి

హనుమంతునిపాడు : పేదల ఇళ్ల కోసం పొజిషన్ సర్టిఫికెట్ల తయారీని వేగవంతం చేయాలని రెవెన్యూ సిబ్బందికి డిప్యూటీ తహసీల్దార్ జగదీష్ సూచించారు. కొండారెడ్డిపల్లి, కోటతిప్పల, రషీద్‌పురం, నీలకంఠాపురంలో జరిగిన గ్రామసభల్లో ఆయన మాట్లాడారు. ఎన్టీఆర్ గృహాలకు ఎంపికైన 23 మంది లబ్ధిదారులకు త్వరలోనే పొజిషన్ పత్రాలు అందజేస్తామన్నారు. పంచాయతీ పరిధిలో గృహాలు లేని పేదలను గుర్తించామన్నారు. అర్హులందరికీ పక్కా గృహాలుమంజూరవుతాయన్నారు. గ్రామంలో మంజూరైన లబ్ధిదారులకు పొజిషన్ సర్టిఫికెట్ల తయారీకి కొలతలు తీశారు. సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, కార్యదర్శి శ్రీనివాసులు, సర్వేయర్ రాజేంద్ర, వీఆర్వోలు ఎస్. మాలకొండేశ్వరరావు, ఎస్పీ కాశయ్య, ఎం. మధు, పీ. తిరుపతయ్య, జన్మభూమి కమిటీ సభ్యుడు గుమ్మా కొండయ్య పాల్గొన్నారు.

పూర్తి వివరాలతో విద్యార్థి గణన

కనిగిరి : విద్యార్థి గణన కోసం కచ్చితమైన వివరాలను మాత్రమే నమోదు చేయాలని సర్వశిక్షాభియాన్ జిల్లా కమ్యూనిటీ మొబలైజేషన్ అధికారి రాజాల కొండారెడ్డి సూచించారు. కంచర్లవారిపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించిన ఆయన ఎన్యుమరేటరేటర్లతో భేటీ అయ్యారు. ఏపీజీఈఆర్ యాప్‌లో పేర్కొన్న ప్రతి విద్యార్థి వివరాలు సేకరించాలన్నారు. 14 ఏళ్ల లోపు పిల్లలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళివుంటే ఆ వివరాలను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారి, పంచాయతీ కార్యదర్శిచే ఆమోదింపచేయాల్సి ఉంటుందన్నారు. విద్యార్థి గణనలో వెనుకబడిన ఎన్యుమరేటర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో హెచ్‌ఎం ఎం. వెంకటరెడ్డి పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలతో వ్యాధుల మాయం




వ్యాక్సిన్ వేస్తున్న డిప్యూటీ డీఈవో సుబ్బరత్నమ్మ

కనిగిరి : ఎంఆర్ వ్యాక్సిన్ వేసుకుంటే ప్రాణాంతకమైన వ్యాధులను అదుపు చేయవచ్చునని డిప్యూటీ డీఈవో జీ. సుబ్బరత్నమ్మ సూచించారు. స్థానిక జీఎంసీ స్కూల్ విద్యార్థులకు శుక్ర వారం వ్యాక్సిన్‌వేశారు. ప్రభుత్వం ఉచితంగా అందించే ఈ టీకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పీసీపల్లిలో ఊసరవెల్లి

పీసీపల్లి : పీసీపల్లిలో గురువారం ఊసరవెల్లి ప్రత్యక్షమైంది. రెప్ప పాటులో రంగులు మార్చుతున్న దానిని చూడడానికి జనం పెద్దఎత్తున తరలి వచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో మాట తప్పే వారిని ఊసరవల్లితో పోలిస్తారు. నిన్నటివరకూ ఊసరివెల్లి గురించి విన్న గ్రామీణులకు గురువారం కళ్లారా చూసి నివ్వెరపోయారు.



ఆకుపచ్చ రంగులో ఊసరివెల్లి

ఆటో బోల్తా కూలీలకు స్వల్ప గాయాలు

మార్టూరు : మండలంలోని రాజుగారిపాలెం, బొబ్బేపల్లి గ్రామాల మధ్య కల్వర్టు వద్ద ఆటో అదుపు తప్పి పడిపోవడంతో కూలీలు స్వల్ప గాయాలతో బయటపడిన సంఘటన శుక్రవారం రాత్రి జరిగింది. మండలంలోని చిమ్మిరిబండ గ్రామానికి చెందిన కూలీలు బొబ్బేపల్లి, ద్రోణాదుల పొలాల్లో కూలీ పనులకు వెళ్లి వస్తుండగా ఆటో బోల్తా పడింది. ఆటోలో 10 మంది కూలీలు ఉన్నారు. అయితే కూలీలందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారు.

పర్యావరణ పరిరక్షణలో యువత భాగస్వాములు కావాలి

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు



పర్చూరులో మొక్క నాటి నీరు పోస్తున్న ఎమ్మెల్యే ఏలూరి



యద్దనపూడిలో శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

పర్చూరు : పర్యావరణ పరిక్షణలో యువత భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. వనం-మనం కార్యక్రమంలో భాగంగా ఆర్‌అండ్‌బీ ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యేతోపాటు, ఉత్తర అమెరికన్, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ అధికార ప్రతినిధి కోమటి జయరామ్ పాల్గొన్నారు. స్థానిక ఎంఆర్ఆర్ పాఠశాల విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే ఏలూరి మొక్కలు నాటారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత దెబ్బతినటం వల్లే సకాలంలో వర్షాలు పడటం లేదన్నారు. దీన్ని అధిగమించటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా వనం-మనం కార్యక్రమంలో భాగంగా లక్షల మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఈఈ కె.రాజశేఖరం, జేఈ సంజీవ్ కుమార్ జెడ్పీటీసీ సభ్యుడు దాసరి ఉషారాణి, జిల్లా టీడీపీ నాయకులు చిట్టినేని రామకృష్ణ, రావి రమణయ్యచౌదరి, టీడీపీ మండల అధ్యక్షుడు షేక్ జమాలుద్దీన్ ఎంపీటీసీ సభ్యుడు అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, గోరంట్ల వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాసరావు, కోటా భాస్కర్, పోట్రు శోభన్ మానం హరిబాబు, దాసరి రామకృష్ణ, మోహన్‌రావు, రేగులగడ్డ పున్నయ్య, పోపూరి శ్రీనివాసరావు, కొల్లా శ్రీనివాసరావు, పఠాన్ సమీర్, నూతలపాటి ఇజ్రాయేల్ పాల్గొన్నారు.

ఎన్ఆర్ఐల సహకారం మరువ లేనివి

పర్చూరు(కొల్లావారిపాలెం): గ్రామాభివృద్ధిలో ప్రభుత్వంతోపాటు ప్రవాస భారతీయులు అందజేస్తున్న సహకారం మరువ లేనిదని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. మండలంలోని కొల్లావారిపాలెంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలతోపాటు ఎన్ఆర్ఈజీఎస్, ఎన్ఆర్ఐ నిధులతో రూ.33 లక్షలతో నూతనంగా ఏర్పాటు చేసిన హిందూ, క్రిష్టియన్ శ్మశాన వాటికలను ప్రారంభించారు. ఉత్తర అమెరికన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అధికార ప్రతినిధి కోమటి జయరామ్ పాల్గొన్నారు. తొలుత రూ.15లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో డిజిటల్ క్లాస్‌లను ఏర్పాటు చేయటానికి కృషిచేస్తున్న తానా ప్రతినిధి కోమటి జయరామ్‌ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ ఈజీఎస్ పీడీ ఎన్.పోలప్ప, పీఆర్ డీఈఈ జి.అశోక్, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి, తహసీల్దార్ బిట్రా శ్రీనివాసరావు, ఎంపీడీవో బి.ప్రమీలాదేవి, కొల్లా చంద్రం పాల్గొన్నారు.

యద్దనపూడిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

యద్దనపూడి : నియోజకవర్గంలో యద్దనపూడి మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చెప్పారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన పలు ప్రారంభోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ కనపర్తి జగదీశ్వరి అధ్యక్షత వహించారు. యద్దనపూడి నుంచి జాగర్లమూడి వరకు రోడ్డు నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో కనపర్తి నాగేశ్వరరావు, రంగయ్యచౌదరి, సీతయ్య, మురళి, వాసు, సుబ్బరామయ్య, వేణుబాబు, పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలూరి

మార్టూరు : నాగరాజుపల్లి సెంటర్ సమీపంలో ఎంఎస్ఎన్ కాలనీలో హైవే నుంచి బాలాజీ అపార్టుమెంట్ మీదగా సీసీ రోడ్డుకు శుక్రవారం ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు శంకుస్థాపన చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు, ఎన్ఆర్ఈజీఎస్‌పై రూ.21 లక్షల నిధులతో సీసీ రోడ్డుకు ఏలూరి శంకుస్థాపన చేశారు. సమీపంలో ఎలిమెంటరీ పాఠశాలలో రూ.6 లక్షలతో నిర్మించిన అదనపు తరగతిని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తొండెపు ఆదినారాయణ, కామినేని జనార్దన్, పోపూరి శ్రీనివాసరావు, షేక్ రజాక్, కామేపల్లి హరిబాబు, షేక్ ఫారూక్, జంపాని సాంబశివరావు, కమ్మ శివ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

శ్రావణ శుక్రవార పూజలు

యద్దనపూడి : శ్రావణశుక్రవారం సందర్భంగా మండలంలోని అమ్మవారి దేవాలయంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లిపాడులో అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిపారు. యద్దనపూడి, పూనూరు, జాగర్లమూడి, యనమదల, అనంతవరం తదితర గ్రామాల్లో మహిళలు అమ్మవారి దేవాలయాల్లో పూజలు నిర్వహించారు.

బహిరంగ మలవిసర్జనపై అవగాహన ర్యాలీ

పర్చూరు : బహిరంగ మలవిసర్జన వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఎంపీపీ తెలగతోటి కుమారి నేతృత్వంలో ఆయా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రజా చైతన్య ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి అధికారులు, పాఠశాల విద్యార్థులతో కలసి ప్లకార్డులతో గ్రామ ప్రధాన వీదుల్లో ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. అనంతరం బొమ్మల సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి, బహిరంగ మల విసర్జన చేయటం వల్లే రోగాలు సంబవిస్తున్నాయంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో బి.ప్రమీలాదేవి, ఈవోఆర్డీ శ్రీలక్ష్మి, పర్చూరు, నాగులపాలెం, రమణాయపాలెం పంచాయతీ కార్యదర్శులు కొసనా సత్యనారాయణ, వెంకటప్పయ్య, హరిప్రసాద్, ఏపీవో రేణుక, ఎంపీటీసీ సభ్యులు అడ్డగడ్డ వెంకటేశ్వర్లు, షంషుద్దీన్ పాల్గొన్నారు.

బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు

ఇంకొల్లు : గ్రామాలలో బెల్ట్‌షాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని ఎక్సైజ్ ఇన్‌చార్జి సీఐ శ్రీనివాసులు హెచ్చరించారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం జరిగిన అవగాహన సదస్సులో ఎంపీపీ, ఎమ్మార్వో, ఎంపీడీవో, మండల సమైఖ్య అధ్యక్ష, కార్యదర్శులతో నూతన కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో ఎవరికి ఫిర్యాదు చేసినా వెంటనే స్పందిస్తామన్నారు.

అభయాంజనేయస్వామి విగ్రహానికి భూమిపూజ

ఇంకొల్లు : గంగవరం గ్రామంలో ప్రభుత్వప్రాథమిక పాఠశాల వద్ద శుక్రవారం ఉదయం నూతనంగా నిర్మించనున్న అభయాంజనేయస్వామి విగ్రహ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఉప్పుటూరుకు చెందిన వేదపండితులు పిచ్చయ్యశాస్త్రి బృందం వేదమంత్రాలతో ఘనంగా భూమిపూజ జరిపించారు. సుమారు రూ.20లక్షల వ్యయంతో గ్రామస్థుల సహకారంతో 31అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్థులు, మహిళలు పాల్గొన్నారు.

203 మంది విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్

ఇంకొల్లు : స్థానిక ఎన్ఆర్ అండ్ బీఎస్ఆర్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం 203మంది విద్యార్థులకు ఎం.ఆర్ వ్యాక్సిన్ వేయించినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సీహెచ్ ఉమామహేశ్వరి తెలిపారు.

సమన్వయంతో పని చేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి

ఎంపీపీ తెలగతోటి కుమారి

పర్చూరు : సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వ అధికారులు కృషిచేయాలని ఎంపీపీ తెలగతోటి కుమారి చెప్పారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ తెలగతోటి కుమారి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఎంపీపీ మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలు సమర్థంగా అమలు చేయటానికి అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. అనంతరం శాఖల వారిగా మండలంలో చేపడుతున్న పలు అభివృద్ధికార్యక్రమాల్ని సమీక్షించారు. వైద్యశాఖ అధికారిణి ఎన్.సుకన్య, ఆర్అండ్‌బీ జేఈ సంజీవ్‌కుమార్, జేఈ శివయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి ఉషారాణి, ఎంపీడీవో బి.ప్రమీలాదేవి, ఈవోఆర్డీ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

నేడు దుద్దుకూరులో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం

ఇంకొల్లు : మండలంలోని దుద్దుకూరు గ్రామంలో శనివారం ఉదయం 9.30గంటలకు నూతనంగా నిర్మించిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహం, ధ్వజస్తంభ ప్రతిష్ఠామహోత్సవం జరగనున్నట్లు దేవస్థానకమిటీ సభ్యులు తెలిపారు.

చంద్రన్న బీమా మంజూరు పత్రాల అందజేత

ఇంకొల్లు : మండలంలో మృతి చెందిన కుటుంబాలకు చంద్రన్న బీమా మంజూరు పత్రాలను శుక్రవారం ఇంటింటా తిరిగి అందజేశారు. పావులూరులో నాలుగు, ఇంకొల్లు-3, ఇడుపులపాడు-2, నాగండ్ల-1, కొణికి-2, దుద్దుకూరు-2, గంగవరం-1 మొత్తం 13లక్షల 15వేల రూపాయల మంజూరు పత్రాలను 15మంది మృతుల కుటుంబాలకు నేరుగా పంపిణీ చేశారు. దీనికి సంబంధించిన నగదు వారి బ్యాంకు ఖాతాలలో వెంటనే జమ అవుతుందని టీడీపీ నాయకులు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు గుంజి వెంకట్రావు, మండల టీడీపీ అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు, బోడావుల శ్యాంసుందర్, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వీరగంధం ఆంజనేయులు, కె.క్రాంతికుమార్, కరి శ్రీను, వడ్లమూడి సాంబయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్థాయి నాయకులు, వెలుగు ఏపీఎం శ్రీనివాసరావు, భీమామిత్ర జ్యోతి పాల్గొన్నారు.

ఘనంగా పోలేరమ్మ ఆలయానికి శంకుస్థాపన

చినగంజాం : రాజుబంగారుపాలెం పంచాయతీ పరిధిలోని అమీన్‌నగర్ పోలేరమ్మదేవాలయ శంఖుస్థాపన కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. వేదపండితులు బీవీ అనిల్‌కృష్ణకుమార్ ఆధ్వర్యంలో గ్రామపెద్దలచే పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా శంఖుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామకాపులు వాటుపల్లి పెద్దస్వాములు, ఎర్ర వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, మునిస్వామి, అమీన్‌బాబు, కొక్కిలిగడ్డ బాబులు, వాటుపల్లి విజయరాంప్రసాద్, కారాని నరసింహారావు, తామిదత్తు పాల్గొన్నారు.



పోలేరమ్మ ఆలయానికి శంకుస్థాపన చేస్తున్న గ్రామపెద్దలు

తాగునీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలి

చినగంజాం : రక్షిత మంచినీటి పథకాల నుంచి సరఫరా చేసే తాగునీటిని తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ బేగ్‌అబ్దుల్లా గ్రామ పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రజలందరూ ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలు దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

విధుల్లో చేరిన ఉపాధ్యాయులు

చినగంజాం : మండలంలో బదిలీ అయిన ఉపాధ్యాయులు వారు పనిచేస్తున్న పాఠశాల నుంచి గురువారం రిలీవ్ అయ్యి శుక్రవారం బదిలీ అయిన పాఠశాలలో నూతనంగా బాధ్యతలు చేపట్టారు. వరుసగా శని, ఆది, సోమవారాలు సెలవులు కావటంతో ఉపాధ్యాయులంతా శుక్రవారమే బాధ్యతలు స్వీకరించారు. మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు ఇతర మండలాల నుంచి 29మంది ఉపాధ్యాయులు బదిలీపై రాగా ఇదే మండలంలో బదిలీ అయిన 24మంది ఉపాధ్యాయులు వారికి బదిలీ అయిన పాఠశాలలో విధులలో చేరారని ఎంఈవో కె.వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు.

రెవెన్యూ సిబ్బందికి సెలవులు రద్దు

చీమకుర్తి : జిల్లాకు భారీ వర్ష సూచన నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బందికి సెలవులు రద్దు చేసినట్లు తహసీల్దార్ అశోక్‌వర్ధన్ తెలిపారు. వీఆర్వోలు విధిగా తమ కార్యస్థానాల్లో ఉండి ఎప్పటికప్పుడు తాజా సమాచారం తెలియజేయాలని ఆదే శించారు. తదుపరి ఉన్నతాధికారుల నుంచి సమాచారం వచ్చే వరకూ సిబ్బంది యధా విధిగా విధులకు హాజరు కావాలని ఆయన సూచించారు.

అంగన్‌వాడీల నిర్వహణలో అలసత్వం వద్దు


అంగన్‌వాడీ కేంద్రంలో హాజరు పట్టీని పరిశీలించి సంతకం చేస్తున్న ఎంపీపీ వీరయ్య చౌదరి

అమ్మనబ్రోలు (నాగులుప్పలపాడు) : అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహణలో కార్యకర్తలు అలసత్వం వహించవద్దని ఎంపీపీ వీరయ్య చౌదరి సూచించారు. శుక్రవారం ఆయన అమ్మనబ్రోలు ముస్లిం కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు పట్టీ, స్టాక్ వివరాల రికార్డులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లోని బాలలందరనీ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలన్నారు. సమయపాలన పాటిస్తూ ఆటపాటలతో కూడిన విద్యనందించాలన్నారు. అనంతరం కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజిని, ఇస్మాయిల్ బేగ్, జన్మభూమి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి బీజేపీ కృషి

చీమకుర్తి : కార్మికుల సంక్షేమానికి బీజేపీ కృషి చేస్తున్నదని బీజేఎం జిల్లా అధ్యక్షుడు ముదవర్తి బాబూరావు తెలిపారు. అందుకో సం ప్రధాని నరేంద్ర మోదీ ఇప్పటికే అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని చెప్పారు. శుక్రవారం పట్టణంలోని కరేటి వెంకటేశ్వర్లు నివాసంలో జరిగిన బీజేఎం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం రామతీర్థం వద్ద ఉన్న వీసీటీసీలో కార్మికుల స్థితిగతులు-పరిష్కారం అనే అంశంపై నిర్వహిస్తున్న సదస్సుకు కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ సదస్సులో కార్మికుల చట్టాలు, సమస్యలు, ఇతరత్రా అంశాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు చెప్పారు. సమావేశంలో బీజేఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుండ శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నెన్నపోగు సుబ్బారావు, కమల మోహనరావు, సురేంద్రబాబు, కరుణాకర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.


రామతీర్థం వద్ద చెరువును తలపిస్తున్న కర్నూల్ రోడ్డు


ఎల్లయ్యనగర్ వద్ద రోడ్డుపై నిల్వ ఉన్న వర్షపు నీరు

చినుకు పడితే పాట్లే!

చెరువును తలపిస్తున్న కర్నూల్ రోడ్డు
ప్రయాణానికి హడలిపోతున్న వాహనదారులు
పెరుగుతున్న ప్రమాదాలు
స్పందించని యంత్రాంగం

చీమకుర్తి : రాష్ట్రంలోనే అత్యంత రద్దీగా ఉండే వాటిలో ఒంగోలు - కర్నూల్ రహదారి ఒకటి. రాష్ట్ర రహదారి 53గా పిలవబడే ఈ మార్గంపై చీమకుర్తి సమీపంలో ప్రయాణం వాహనదారులకు నరకంగా మారింది. పట్టణ శివారు ప్రాంతం నుంచి మంచికలపాడు వరకు దాదాపు 10 కి.మీ మేర రోడ్డు అధ్వానంగా తయారైంది. ఈ రోడ్డుకు ఇరువైపులా గ్రానైట్ పరిశ్రమలు విస్తరించి ఉన్నాయి. క్వారీలకు సంబంధించి భారీ వాహనాలు నిత్యం తిరుగుతుండంతో రోడ్డు ఛిద్రమైంది. దానికి మరమ్మతులు చేయకపోవడంతో గోతులు ఏర్పడ్డాయి. చిన్నపాటి వర్షం పడినా నీరంతా గుంతల్లో నిలిచిపోతోంది. మండలంలో గురు, శుక్రవారాల్లో కురిసిన భారీ వర్షాలతో ఈ రోడ్డుపై నీరు నిల్వ ఉండి తటాకాన్ని తలపిస్తోంది. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ద్విచక్ర వాహనదారులు గోతుల్లో పడి గాయాలపాలవుతున్నారు. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నప్పటికీ సంబంధిత యంత్రాంగం పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉన్నతాధికారులైనా స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు జాబ్ మేళా

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : ఉప్పుగుండూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ఐటీసీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు సంస్థ మొబలైజర్ పి. కాలభైరవయ్య ఒక ప్రకటనలో తెలిపారు. హాస్పిటాలిటీ, ఆటోమోటివ్, ఎలక్ట్రీషియన్, నిర్మాణ రంగాలకు సంబంధించి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. 8నుంచి డిగ్రీ, ఆపై తరగతులు చదివిన వారు అర్హులన్నారు. ఎంపికైనా వారికి మూడు నెలలు శిక్షణ ఉంటుందన్నారు.

గనుల్లో కొనసాగుతున్న తనిఖీలు

చీమకుర్తి : గనుల భద్రతా వారోత్సవాలు కొనసాగుతున్నాయి. ఐదో రోజైన శుక్రవారం అధికారులు పల్లవ, రాసన్, సాహిద్, నీరజ్, ఆర్ఆర్, జెమ్, స్వాతి క్వారీలను తనిఖీ చేశారు. పిడుగు పడే సమయంలో క్వారీయింగ్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సేఫ్టీ మైన్స్ రామ్ కార్మికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గెలాక్సీ గ్రానైట్ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి అజీమ్, భద్రతా వారోత్సవాల కమిటీ కార్యదర్శి అనిల్‌కుమార్‌రెడ్డి, మైన్స్ మేనేజర్లు ఇతరుల పాల్గొన్నారు.


క్వారీల్లో భద్రతా చర్యలను పరిశీలిస్తున్న మైన్స్ అధికారులు

పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు వేయించాలి

ఉప్పుగుండూరు (నాగులుప్పలపాడు) : పిల్లలందరికీ ఎంఆర్ టీకాలు విధిగా వేయించాలని ఆరోగ్య కేంద్రం సూపర్‌వైజర్ కె.ఎల్. నాగేశ్వరరావు కోరారు. దీని వలన ప్రాణాంతకమైన తట్టు, పొంగు నుంచి దూరంగా ఉండవచ్చన్నారు. శుక్రవారం ఉప్పుగుండూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఎంఆర్ టీకాల ఆవశ్యకతను నాగేశ్వరరావు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

హరిత హారంతో భవిత బంగారం

సంతనూతలపాడు : హరితహారంతో భవిత బంగారంగా ఉంటుందని ఎంపీపీ మాదాల అనిత అన్నారు. అందుకోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మండలంలోని గుమ్మళంపాడు, తక్కెళ్లపాడుల్లో శుక్రవారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రెండు గ్రామాల్లో 400 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు పచ్చదనాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం తక్కెళ్లపాడులో ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తక్కెళ్లపాడు, గుమ్మళంపాడు సర్పంచ్‌లు బండారు లక్ష్మీనారాయణ, బత్తుల చంద్రయ్య, ఎంపీటీసీ సభ్యురాలు అంజమ్మ, ఏపీఎం రాజ్యలక్ష్మి, ఏపీవో కొండయ్య, హౌసింగ్ ఏఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న ఎంపీపీ మాదాల అనిత

మృతి చెందిన శ్రీకృష్ణ


రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

మద్దిపాడు : మండలంలోని వెంకట్రాజుపాలెం సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. విశాఖపట్నం జిల్లా యలమంచిలి మండలం పూనూరుకు చెందిన సొరకాయల శ్రీకృష్ణ (22) నెల్లూరు నుంచి సొరకాయల లోడుతో లారీలో బయల్దేరారు. వెంకట్రాజుపాలెం సమీపంలోకి రాగానే ముందుగా వెళ్తున్న లారీని ఢీకొట్టాడు. దీంతో శ్రీకృష్ణ అక్కడికక్కడే మృతి చెందగా, లారీలో ఉన్న సొరకాయల శ్రీనుకు గాయాలయ్యాయి. మద్దిపాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.


పంట చేలో నిలిచిన నీరు

భారీ వర్షం.. సాగుకు ఊతం

నాగులుప్పలపాడు : మండలంలోని శుక్రవారం మరోసారి భారీ వర్షం కురిసింది. సాగులో ఉన్న పంటలకు ప్రాణం పోసింది. ఖరీఫ్ పైర్ల సాగుపై రైతుల్లో నమ్మకాన్ని పెంచింది. ఒమ్మెవరం, ఉప్పుగుండూరు, అమ్మనబ్రోలు, మాచవరం గ్రామాల్లోని పొలాల్లోకి నీరు చేరింది. ఎగువన కురిసిన వానతో ఉప్పుగుండూరు ఊరచెరువుకు నీరు చేరుతోంది. నిన్నటి వరకు అడుగంటిన చెరువు జలకళ సంతరించుకుంది. మూడు రోజుల క్రితం జిల్లాలోనే అత్యధికంగా నాగులుప్పలపాడు మండలంలో 98.0 మి.మీ వర్షపాతం నమోదైంది. శుక్రవారం కూడా వర్షం కురవడంతో ఖరీఫ్ పైర్ల సాగు ఊపందుకోనుంది.

359 మందికి ఎంఆర్ టీకాలు

ఒంగోలు రూరల్: మండలంలో యరజర్ల, సర్వేరెడ్డిపాలెం,చింతాయిగారిపాలెం, పెద్దదేవరం పాడులలో 359 మందికి శుక్రవారం ఎంఆర్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో కరవది ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి ఎస్.వాణి, హెఈవో బి.నరసింహారావు, సూపర్‌వైజర్ కొండమ్మ, రాఘవన్, ఎఎన్ఎం పార్వతి, శివపార్వతి, జయకుమారి ,నాగమణి, రోహిణి, పురుష ఆరోగ్య కార్యకర్తలు పున్నారెడ్డి, యల్లమందారెడ్డిలు పాల్గొన్నారు.

నేడు ఆదిశంకరాచార్య విగ్రహ ప్రతిష్ఠ

గో సంరక్షణ సంఘ ఆధ్వర్యంలో కార్యక్రమం

ఒంగోలు కల్చరల్: నగరంలోని బాపూజీ గోసంరక్షణ సంఘంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి విగ్రహ ప్రతిష్ఠ శనివారం ఉదయం పది గంటలకు జరుగనున్నది. ఈ సందర్భంగా శంకరాచార్యుల వారి విగ్రహాన్ని శుక్రవారం ఉదయం లాయరుపేట త్యాగరాజ కుటీర్ నుంచి నగరోత్సవంతో బాపూజీ గోసంరక్షణ సంఘానికి తీసుకువచ్చారు. శనివారం ఉదయం విగ్రహ ప్రతిష్ఠ, చిన్మయ మిషన్‌కు చెందిన శేలానంద మాతాజీ, హృషీకేష్ చైతన్య తదితరుల ఉపన్యాసాలు ఉంటాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

కేంద్రీయ విద్యాలయంలో సంస్కృత భాషా దినోత్సవం

ఒంగోలు కార్పొరేషన్ : సంస్కృత బాషా దినోత్సవం పురస్కరించుకుని నగరంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల ఆధ్వర్యంలో శుక్రవారం సంస్కృత భాషా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ప్రిన్సిపాల్ బొంతా శేఖర్ అధ్యక్షత వహించగా డాక్టర్ దేదీప్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను నేర్చుకోవాలన్నారు. అప్పుడే ఉత్తమ పౌరులుగా రాణించగలుగుతారని తెలిపారు. అలాంటి విద్యను కేంద్రీయ విద్యాలయంలో అందించటం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం, క్విజ్, వక్తృత్వ పోటీలు, శ్లోకా పఠనం, నాటిక పోటీలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు పీఎం. చెట్టి, దిబ్బయ్య, పీఈటీ రమేష్, కొండయ్య పాల్గొన్నారు.

కాలువల పూడికతీత పనుల ప్రారంభం

ఒంగోలు కార్పొరేషన్ : ఇటీవల కురుస్తున్న వర్షాలు కారణంగా మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరిచేందుకు నగరపాలక సంస్థ చర్యలు చేపట్టింది. ఈ మేరకు పలు ప్రాంతాల్లో కాలువల్లో పూడికతీత పనులు చేపట్టారు. ప్రధానంగా భాగ్యనగర్, పలు లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కమిషనరు సంకురాత్రి వెంకటకృష్ణ పనులు పర్యవేక్షించారు. ప్రధానంగా భాగ్యనగర్ ప్రాంతంలో మురుగునీరు రహదారులపైకి పారుడుతుండగా నగర ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. ఇదిలా ఉండగా రహదారుల వెంట చెత్త పేరుకుపోవడంపై కమిషనరు అసంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాల కారణంగా చెత్త, చెదారం నిల్వ ఉండటంతో సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉండటంతో తక్షణమే పారిశుధ్యం మెరుగు పరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.



పూడికతీత పనులను పర్యవేక్షిస్తున్న కమిషనర్ వెంకటకృష్ణ

ఎంపీ వైవీకి సత్కారం

ఒంగోలు కలెక్టరేట్ : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని కేంద్ర హోంశాఖ మంత్రి రాజనాథ్‌సింగ్ దృష్టికి తీసుకెళ్లిన ఒంగోలు లోక్‌సభ సభ్యుడు వై.వి.సుబ్బారెడ్డిని ఆంధ్రప్రదేశ్ రజకాభివృద్ధి సంస్థ ప్రతినిధులు సత్కరించారు. లాయర్‌పేటలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో జిల్లా రజకాభివృద్ధి సంస్థ చైర్మన్ గుర్రం సుబ్బన్న ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని బహిరంగ హామీ ఇచ్చిన విషయాన్ని సంస్థ ప్రతినిధులు ఎంపీ దృష్టికి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా వైవీ మాట్లాడుతూ రజకులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ముందుండి పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం అధ్యక్షుడు కొండయ్య, పాదర్తి వెంకటేశ్వర్లు, చెన్నుపల్లి సింగయ్య, గుర్రం వీరయ్య, పాదర్తి ఆంజనేయులు, మార్బూరి హరికృష్ణ, మార్బూరి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీ వై.వి.సుబ్బారెడ్డిని సన్మానిస్తున్న రజక సంఘ నాయకులు

అలరించిన పౌరాణిక నాటికలు

ఒంగోలు కల్చరల్: కళాకృతి ఆర్ట్స్ అకాడమి 12వ వార్షికోత్సవం సందర్భంగా ఒంగోలు ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ప్రదర్శించిన పలు పౌరాణిక నాటికలు ప్రేక్షకులను విశేషంగా అలరించాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర ప్రజానాట్యమండలి గౌరవ అధ్యక్షుడు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం నాటకాలకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో ఒంగోలు కళాకారులు నాటకాల ప్రదర్శనలు ఏర్పాటు చేసి జీవం పోయటం హర్షించదగిన విషయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన కళాకృతి ఆర్ట్స్ అకాడమి అధ్యక్షురాలు గూడూరి సుధారాణి మాట్లాడుతూ గత పన్నెండు సంవత్సరాలుగా తమ సంస్థను ఆదరిస్తున్న ప్రేక్షకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలుకు చెందిన సీనియర్ రంగస్థల నటి రజనీబాయిని ఘనంగా సత్కరించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాల కళాకారులచే చింతామణి నాటకం నుంచి భవాని సీను, సత్యహరిశ్చంద్ర పూర్తి నాటకం ప్రదర్శనలు జరిగాయి.



సభలో మాట్లాడుతున్న కళాకృతి ఆర్ట్స్ అధ్యక్షురాలు సుధారాణి

రేపు ముకుందమాల ప్రవచనాలు

ఒంగోలు కల్చరల్: ఒంగోలు మంగమూరు రోడ్డులోని అచలానంద ఆశ్రమంలో ఆదివారం రాత్రి 7 గంటలకు ముకుందమాలపై ప్రవచనాలు ఏర్పాటు చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు స్వామి పరిపూర్ణానంద తెలిపారు. ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త రామచంద్రుని రమేష్ కృష్ణ శ్రీకృష్ణుని లీలలపై ఉపన్యసిస్తారని చెప్పారు.

మాల,మాదిగల పట్ల చిచ్చుపెట్టిన చంద్రబాబు

ఒంగోలు కలెక్టరేట్ : ఓటు బ్యాంకు కోసం మాల మాదిగల మధ్య ముఖ్యమంత్రి చంద్రబాబు చిచ్చుపెట్టారని దళిత హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆరోపించారు. మాలమహాసభ ఆధ్వర్యంలో ఎంసీపీ భవన్‌లో శుక్రవారం మాల మృతవీరుల 20వ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళితుల రాజకీయ శక్తిని విచ్ఛిన్నం చేయడానికి చంద్రబాబు ఎమ్మార్పీఎస్ ప్రయోజిత కార్యక్రమంగా ఎస్సీ వర్గీకరణను చేశాడని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు 1997 ఆగస్టు 11వ తేదీన సెక్రటేరియట్ ముట్టడి చేస్తే జీర్ణించుకోలేని చంద్రబాబు ప్రభుత్వం గుర్రాలతో తొక్కించి పలువురి మృతికి కారకులయ్యారని ఆరోపించారు. మాలమహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమూరి ప్రకాష్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేసిన వర్గీకరణను సుప్రీం కోర్టు కొట్టివేయగా, బీజేపీ ప్రభుత్వం మరో విధంగా ఎమ్మార్పీఎస్‌ను మోసం చేసేందుకు కుట్రపన్నిందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్ఎన్ఎల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ నాయకులు ఎరిచర్ల సుబ్రహ్మణ్యం, దాసరి ఆశీర్వాదం, మాలమహానాడు నాయకులు దారా అంజయ్య, ఏలూరి శ్రీనివాసులు, మేకల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎంపీ పర్యటన

ఒంగోలు కలెక్టరేట్ : ఎంపీ వై.వి.సుబ్బారెడ్డి శనివారం ఒంగోలుకు రానున్నారు. శనివారం ఉదయం విజయవాడలో బయలుదేరి రోడ్డు మార్గాన ఇక్కడకు చేరుకుంటారు. మధ్యాహ్నం సింగరాయకొండ మండలం పాకల గ్రామంలో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. సాయంత్రం కొత్తపట్నంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొననున్నారు.

మాల మృతవీరులకు నివాళి

ఒంగోలు కలెక్టరేట్ : మాలమహానాడు ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం మాల మృతవీరుల 20వ సంస్మరణ సభ జరిగింది. జిల్లా అధ్యక్షుడు పిల్లి మాల్యాద్రి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు కసుకుర్తి ప్రకాష్, సుబ్బారావు, శ్రీను, బీఎస్పీ నాయకులు పులిపాటి రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

థియేటర్ --- సినిమా

సత్యం --- ఫిదా

రత్నమహల్---లై

గోపి ---జయజానకి నాయక

సాయిసరోజ్ -- లై

తులసీరాం --- జయ జానకి నాయక

జయరాం ---దువ్వాడ జగన్నాథం

గోరంట్ల సినిమాస్ స్క్రీన్‌లలో----

నక్షత్రం, గౌతమ్‌నంద, లై, జయజానకి నాయక, టాయిలెట్

తెగిపడిన విద్యుత్ తీగ

- అప్రమత్తమైన ట్రాఫిక్ పోలీసులు
- తీగలను తొలగించిన ట్రాన్స్‌కో
- తప్పిన ప్రమాదం

ఒంగోలు కలెక్టరేట్ : స్థానిక మంగమ్మ కళాశాల ఎదురుగా శుక్రవారం సాయంత్రం వర్షానికి ఫ్లెక్సీ కరెంటు(విద్యుత్) తీగల మీద పడింది. ఆ బరువుకు విద్యుత్ తీగ తెగి కింద పడిపోయింది. ఈ విషయాన్ని అక్కడ ట్రాఫిక్ వద్ద ఉన్న పోలీసులు గుర్తించి హుటాహుటిన ప్రాంతానికి చేరుకుని వాహనాలను నిలిపివేశారు. తెగిపోయిన విద్యుత్ తీగలకు విద్యుత్ సరఫరా అవుతుండటంతో ఈ విషయాన్ని వెంటనే పోలీసులు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే అక్కడికి చేరుకున్న విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసి పడిపోయిన తీగను పక్కకు తప్పించి వాహనాల రాకపోకలకు పునరుద్ధరించారు. దీంతో ఆ ప్రాంతంలో సుమారు 15 నిమిషాల పాటు ట్రాఫిక్‌కు నిలిచిపోయింది. దీంతో జాతీయ రహదారిపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. అయితే ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజానీకం ఊపిరిపీల్చుకున్నారు.



విద్యుత్ తీగ తెగిపడటంతో నిలిచిన ట్రాఫిక్, సరిచేస్తున్న విద్యుత్ సిబ్బంది

నేడు మహాలక్ష్మి ఆలయ జీర్ణోద్ధరణ

ఒంగోలు కల్చరల్: కొత్తపట్నం రోడ్డులోని మహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన జీర్ణోద్ధరణ శంకుస్థాపన కార్యక్రమం శనివారం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి బోడపాటి శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ దంపతులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనరు వెండిదండి శ్రీనివాసరెడ్డి, గుంటూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు సి.హెచ్.శ్రీనివాసులు తదితరులు పాల్గొంటారని చెప్పారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.